RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam







# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 12 | సంచిక : 289 | ఆదిలాబాద్ | శనివారం, ఏప్రిల్ 12, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12

# కుటుంబ ప్రయోజనాలకే వారి ప్రాధాన్యం

- మా ప్రభుత్వ లక్ష్యం సమ్మిళిత అభివృద్ధి
- ప్రతిపక్షాలపై ప్రధాని మోడీ నిశిత విమర్శ
- వారణాసిలో రూ. 3880 కోట్లతో 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన



వారణాసి : ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ప్రతిపక్షాలను తీవ్ర స్థాయిలో తూర్పారపడుతూ అధికారం కోసం వెంపర్లాడే వారి దృష్టి తమ సొంత కుటుంబాలను ప్రోత్సహించుకోవడంపైనే ఉంటుందని, కానీ తన ప్రభుత్వం సమ్మిళిత అభివృద్ధి ధ్యేయంతో కృషి చేస్తుంటుందని చెప్పారు. వారణాసిలో రూ. 3880 కోట్లు విలువ చేసే 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం సభికులను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, 'దేశ సేవలో మాకు మార్గం చూపే మంత్రం ఎల్లప్పుడూ 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్'. ఇదే స్ఫూర్తితో మేము ప్రతి పౌరుని పరిస్థితి మెరుగుదల కోసం ముందుకు సాగుతూనే ఉంటాం' అని ఉద్ఘాటించారు. ఇందుకు విరుద్ధంగా అధికార లాలస ఉన్నవారు రేయింబవళ్లు రాజకీయ క్రీడలు ఆడుతుంటారని, జాతీయ ప్రయోజనాల దృష్టితో కాకుండా కుటుంబ ఆధారిత మద్దతు, కుటుంబం కేంద్రంగా అభివృద్ధిపైనే దృష్టి కేంద్రీకరించి వారు సాగుతుంటారని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోడీ తన పార్లమెంటరీ నియోజకవర్గంలో సభలో మాట్లాడుతూ, 'అధికారం కైవసం కోసం రాత్రింబవళ్లు ఆటలు ఆడుతుండేవారి సూత్రం 'పరివార్ కా సాథ్, పరివార్ కా వికాస్ (కుటుంబ మద్దతు, కుటుంబ వికాసం)' అని ఆరోపించారు. భోజ్‌పురిలో ప్రజలకు శుభాకాంక్షలతో తన ప్రసంగాన్ని ప్రారంభించిన మోడీ దళిత సంస్కర్త మహాత్మా జ్యోతిబా పులే జయంతి సందర్భంగా ఆయన నివాళి అర్పించారు. సాంఘిక సమానత్వానికి, మహిళా సాధికారతకు ఆయన చేసిన కృషిని మోడీ గుర్తు చేశారు. సర్వతోముఖాభివృద్ధిపై తన ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందని ప్రధాని పునరుద్ఘాటిస్తూ, 'కొత్త శక్తితో వారి సిద్ధాంతాలను మేము ముందుకు తీసుకువెళుతున్నాం' అని ఆయన చెప్పారు. తన నియోజకవర్గంలో కనిపించిన అభివృద్ధి గురించి మోడీ వివరిస్తూ, లోగడ పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాల లోటు ఉండేదని, కాని ఇప్పుడు కాశీ ఆరోగ్య రాజధానిగా మారుతోందని చెప్పారు. 'దాదాపు 10, 11 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో వైద్య చికిత్స పొందడంలో సమస్యలు ఉంటుండేవి. ఇప్పుడు మన కాశీ ఆరోగ్య రాజధానిగా కూడా రూపుదిద్దుకుంటోంది. ఢిల్లీ, ముంబయికి చెందిన పెద్ద ఆసుపత్రులు ఇప్పుడు ఈ ప్రాంతంలోని ప్రజలకు అందుబాటులోకి రావడమే కాకుండా రోగుల పట్ల మర్యాద కూడా పాటిస్తున్నాయి' అని మోడీ వారణాసిలో పలు ప్రముఖ ఆసుపత్రుల శాఖల ఏర్పాటు గురించి ప్రస్తావిస్తూ చెప్పారు. గత దశాబ్దంలో నగర పరివర్తన ప్రస్థానాన్ని మోడీ ప్రధానంగా ప్రస్తావిస్తూ, 'గడచిన పది సంవత్సరాల్లో బెనారస్ అభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది. కాశీ సదా తన వారసత్వాన్ని పరిరక్షించుకుని, సముజ్వల భవిష్యత్తు దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పుడు కాశీ కేవలం ప్రాచీనమైనది కాదు, కానీ నా కాశీ ప్రగతిశీలకమైనది' అని పేర్కొన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి కృషి గురించి ప్రధాని మోడీ మాట్లాడుతూ, 'ఈరోజు కాశీ పూర్వాంచల్ వికాస రథాన్ని నడుపుతోంది' అని చెప్పారు. 'ఇప్పుడు భారత్ అభివృద్ధి, వారసత్వ సంపద కలగలిపి ముందుకు సాగుతోంది, మన కాశీఇందుకు అత్యుత్తమ నమూనా' అని ఆయన పేర్కొన్నారు. 'భారత్ ఆత్మ ఈ విభిన్నతలోనే వసిస్తుంటుంది, కాశీ దీని అత్యంత రమణీయ దృశ్యం' అని ఆయన అన్నారు. జాతీయ సమైక్యతను పటిష్ఠం చేయడానికి దోహదం చేసే కాశీ తమిళ్ సంగమం వంటి పథకాల గురించి కూడా ఆయన మాట్లాడారు. ఆర్థిక రంగంలో ఉత్తర ప్రదేశ్ పరివర్తనను ప్రధాని మోడీ ప్రధానంగా ప్రస్తావించారు. 'ఉత్తర ప్రదేశ్ ఇక ఎంత మాత్రం అవకాశాల ప్రదేశం కాదు. అది ఇప్పుడు సత్తా ఉన్న, దృఢ సంకల్పం ఉన్న భూమి కూడా' అని ఆయన పేర్కొన్నారు. 'భారత్ తయారీ' ఉత్పత్తులు ప్రపంచ గుర్తింపు ఎలా పొందుతున్నాయో ఆయన వివరించారు. 'ఇప్పుడు యుపి సమస్త దేశానికి జియో ట్యాగింగ్‌లో నంబర్ వన్. అంటే మన సంస్కృతి, మన విషయాలు, మన నైపుణ్యాలు శీఘ్రంగా అంతర్జాతీయ గుర్తింపు పొందుతున్నాయని అర్థం' అని ఆయన తెలిపారు. వారణాసి, పరిసర జిల్లాలకు చెందిన డజన్ల కొద్దీ ఉత్పత్తులు జిఐ ట్యాగ్‌లు పొందాయని, వాటిలో నగరానికి చెందిన ప్రసిద్ధ తబలా, షెహనాయి, కుడ్య చిత్రాలు, ఎర్ర పేడా, బర్ఫీ వంటివి కూడా ఉన్నాయని మోడీ తెలియజేశారు. 2036 ఒలింపిక్స్‌ను భారత్‌లోనే నిర్వహించేలా చూసేందుకు తన ప్రభుత్వం పాటుపడుతోందని కూడా మోడీ తెలిపారు. భవిష్యత్తులోకి పురోగమిస్తూనే కాశీ పురాతన ఆత్మను పరిరక్షించాలన్న పిలుపుతో తన ప్రసంగాన్ని మోడీ ముగించారు. మోడీ శంకుస్థాపన చేసిన పథకాల్లో గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా చేసుకున్నవీ ఉన్నాయి. వాటిలో 130 మంచినీటి ప్రాజెక్టులు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పింద్రాలో ఒక పాలిటెక్నిక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని వారణాసి డివిజనల్ కమిషనర్ కౌశల్ రాజ్ శర్మ తెలియజేశారు. ప్రధాని రామ్‌నగర్‌లో పోలీస్ బ్యారక్స్, పోలీస్ లైన్స్‌లో ఒక ట్రాన్సిట్ హాస్టల్‌కు, నాలుగు గ్రామీణ రోడ్లకు కూడా ప్రారంభోత్సవం చేశారు. ఉత్తర ప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఈ కార్యక్రమానికి హాజరైనవారిలో ఉన్నారు.

# మూసీ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయండి

- ఆ మేరకు డీ.పీ.ఆర్.లను సిద్ధం చేయండి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు

హైదరాబాద్ : మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాపూఘాట్లో నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్తో పాటు మీర్ అలం ట్యాంక్ పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను సీఎం పరిశీలించారు. మీర్ అలం ట్యాంక్పై బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్లో టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈలోగా అందుకు అవసరమైన సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డీపీఆర్ను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మూసీ పునరుజ్జీవనంపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్తో పాటు మూసీ రివర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మీర్ అలం ట్యాంక్ పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సెల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రదర్శించారు. రెండున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించాలని, అదే సమయంలో సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యముండే డిజైన్లను ఎంచుకోవాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. ఈ బ్రిడ్జితో పాటు మీర్ ఆలం ట్యాంక్లో వివిధ చోట్ల ఐలాండ్లా ఉన్న మూడు ప్రాంతాలను పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు.
సింగపూర్ లోని గార్డెన్స్ బై ది బే ను తలపించేలా బర్డ్స్ పారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండేలా ఈ మూడు ఐలాండ్లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. వెడ్డింగ్ డెస్టినేషన్ కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతో పాటు అడ్వంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీ థియేటర్ను ఏర్పాటు చేసేందుకు వీలుగా డిజైన్లు ఉండాలన్నారు. బోటింగ్ తో పాటు పర్యాటకులు విడిది చేసేలా రిసార్ట్స్, హొటల్స్ అందుబాటులో ఉండాలని సూచించారు. ట్యాంక్ లో నీటిని శుద్ధి చేయటంతో పాటు ఐలాండ్ ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డీపీఆర్ సిద్ధం చేయాలని చెప్పారు. పీపీపీ మోడల్లో ఈ ఐలాండ్ జోన్ను అభివృద్ధి చేసేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు.
మీర్ అలం ట్యాంక్లో నీటి లభ్యతను, వరద వచ్చినప్పుడు ఉండే నీటి ప్రవాహ తీవ్రతను ముందుగానే అంచనా వేసుకొని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు చూపుతో డిజైన్లు చేసుకోవాలని సీఎం ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన హైడ్రాలజీ తో పాటు పర్యావరణానికి సంబంధించి నిపుణులు, లేదా ఆ రంగంలో పేరొందిన సంస్థలతో సర్వే చేయించాలని, ఆ నివేదికల ఆధారంగా అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మీర్ అలం బ్రిడ్జితో పాటు ఈ ఐలాండ్ జోన్ను పక్కనే ఉన్న జూ పార్కుకు అనుసంధానం చేయాలని సూచించారు. ఇక్కడి డెవెలప్మెంట్ ప్లాన్ను దృష్టిలో పెట్టుకొని జూ పార్కును అప్ గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జూ అధికారులతో సంప్రదింపులు జరిపి, నిబంధనల ప్రకారం అప్ గ్రేడ్ చేసేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పర్యాటకులను మరింత ఆకట్టుకునేలా అభివృద్ధి ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు.



# పద్మ అవార్డులకు నామినేషన్లు, సిఫార్సుల ప్రక్రియ మొదలు

## 2026 రిపబ్లిక్ దినోత్సవానికి ముందు అవార్డుల ప్రకటన
## నామినేషన్లు, సిఫార్సులకు చివరి రోజు జూలై 31



న్యూఢిల్లీ ఏప్రిల్ 11 : వచ్చే సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ప్రకటించనున్న 'పద్మ అవార్డులు 2026' కోసం నామినేషన్లు, సిఫార్సుల ప్రక్రియను కేంద్ర హోమ్ మంత్రిత్వశాఖ (ఎంహెచ్ఎ) ప్రారంభించింది. పద్మ పురస్కారాల కోసం నామినేషన్లు, సిఫార్సులకు ఆఖరి తేదీ జూలై 31 అని, వాటిని రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ (అవార్డ్.గవ్.ఇన్)పై ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారని శుక్రవారం విడుదలైన ఒక అధికార ప్రకటన తెలియజేసింది.
పద్మ అవార్డులు పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ దేశంలోని అత్యున్నత పౌర పురస్కారాలు. 1954లో ప్రవేశపెట్టిన ఈ అవార్డులను ఏటా రిపబ్లిక్ డే ముందు రోజు ప్రకటిస్తుంటారు. 'విశిష్ట కృషికి'చ అన్ని రంగాలు, కళలు, సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యం, సాంఘిక సేవ, సైన్స్, ఇంజనీరింగ్, పబ్లిక్ అఫైర్స్, సివిల్ సర్వీస్, వర్తక, పరిశ్రమ మొదలైన విభాగాలలో విశిష్ట, అసాధారణ విజయాలకు, సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ఇస్తుంటారు. కులం, జాతి, వృత్తి, హోదా లేదా లింగ వివక్ష లేకుండా ప్రజలు అందరూ ఈ అవార్డులకు అర్హులు. అయితే, డాక్టర్లు, సైంటిస్టులు మినహా పిఎస్‌యులలో పని చేస్తున్నవారితో సహా ప్రభుత్వ ఉద్యోగులు పద్మ అవార్డులకు అనర్హులు. పద్మ అవార్డులను 'ప్రజల అవార్డులు'గా మార్చేందుకు ప్రభుత్వం నిబద్ధమై ఉందని అధికార ప్రకటన తెలిపింది. అందువల్ల స్వీయ నామినేషన్ సహా నామినేషన్లు, సిఫార్సులు చేయవలసిందిగా పౌరులు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆ ప్రకటన పేర్కొన్నది. మహిళలు, సమాజంలోని బలహీన వర్గాలు. ఎస్‌సిలు, ఎస్‌టిలు, దివ్యాంగులు, సమాజానికి నిస్వార్థ సేవ చేస్తున్నవారిలో గుర్తింపునకు నిజంగా అర్హులైన, ఘనత సాధించిన ప్రతిభావంతులను గుర్తించేందుకు పటిష్ఠ కృషి జరుగుతుందని ప్రకటన సూచించింది.
వివిధ మార్గాల్లో సమాజానికి సేవ చేస్తున్న 'గుర్తింపు లభించని హీరోలు' అనేక మందిని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2014 నుంచి పద్మ అవార్డులతో సత్కరిస్తోందని అధికారులు తెలియజేశారు. నామినేషన్లు, సిఫార్సులను, (గరిష్ఠంగా 800 పదాలతో) వివరణాత్మక పత్రంతో సహా పైన పేర్కొన్న పోర్టల్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌లో సంబంధిత వివరాలు అన్నీ పొందుపరచవలసి ఉంటుంది. ఆయా రంగంలో లేదా విభాగంలో సిఫార్సు చేసిన వ్యక్తి విశిష్ట, అసాధారణ ఘనతలు/ సేవను స్పష్టంగా ఆ పత్రంలో పేర్కొనాలి.

# బిజెపి ప్రభుత్వంపై 40 శాతం కమిషన్ ఆరోపణపై సిట్ దర్యాప్తు

### కర్నాటక మంత్రివర్గ నిర్ణయం
### రెండు నెలల్లో దర్యాప్తు పూర్తి చేసి, ప్రభుత్వానికి నివేదిక

బెంగళూరు ఏప్రిల్ 11 : జస్టిస్ నాగమోహన్ దాస్ కమిషన్ దర్యాప్తు నివేదిక నేపథ్యంలో కర్నాటకలో పూర్వపు బిజెపి ప్రభుత్వంపై వచ్చిన 40 శాతం కమిషన్ ఆరోపణలపై దర్యాప్తు నిమిత్తం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం శుక్రవారం నిర్ణయించింది. సిట్ రెండు నెలల్లో దర్యాప్తు పూర్తి చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని కర్నాటక న్యాయ, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి హెచ్‌కె పాటిల్ విలేకరులతో చెప్పారు. ఆ తరువాత



దర్యాప్తు నివేదికను మంత్రివర్గ సమావేశంలో ప్రవేశపెడతారు. మూడు లక్షల పనుల్లో నమూనాగా 1729 పనులపై జస్టిస్ నాగమోహన్‌దాస్ కమిషన్ దర్యాప్తు నిర్వహించిందని మంత్రి వెల్లడించారు. 'ఆ నివేదిక రెండు సంపుటాల్లో ఉంది. అది అవకతవకల ఆరోపణలను ధ్రువీకరించింది' అని మంత్రి తెలియజేశారు.

విడుదల చేసిన డబ్బు మంజూరు చేసిన మొత్తం కంటె ఎక్కువ అని, నిరభ్యంతర పత్రాన్ని ముందుగానే జారీ చేశారని, టెండర్ ప్రక్రియలో జోక్యం ఉందని పాటిల్ ఆరోపించారు. 'సిట్‌లో క్షేత్రం నుంచి నిపుణులు ఉంటారు. సిట్ రెండు నెలల్లో తన నివేదిక సమర్పించవలసి ఉంది. జస్టిస్ నాగమోహన్ దాస్ చేపట్టిన 1729 శాంపిళ్లనే కాకుండా మొత్తం పనులపై దర్యాప్తు జరుపుతుంది' అని మంత్రి వివరించారు.

# ముమ్మరంగా సహాయక చర్యలు

## -ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం లోనీ ప్రమాద ప్రదేశంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు, ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి తెలిపారు.
శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ ఎల్ బి సి టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, సమీక్ష సమావేశం నిర్వహించారు
ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ .... ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలలో మట్టి తవ్వకాలు కన్వేయర్ బెల్ట్ ద్వారా టన్నెల్ లోపల భారీ మొత్తంలో ఉన్న మట్టిని బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు, టిబిఎం భాగాలను కత్తిరించే పనులు,స్టీలు ను బయటకు తరలించే పనులు, ఊట నీటిని బయటకు తరలించే పనులు వేగంగా జరుగుతున్నాయని ,సహాయక బృందాలు నిర్విరామంగా టన్నెల్ లోపల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు, ప్రభుత్వ విపత్తు నిర్వహణ విభాగం, రెస్క్యూ టీములు మరియు టన్నెల్ నిపుణుల సమన్వయంతో, అత్యాధునిక సాంకేతిక పద్ధతులను వినియోగిస్తూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు వివరించారు.
సమీక్ష సమావేశంలో ఆర్మీ,ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే, హైడ్రా అధికారులు సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య , ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి, జేపీ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేయబోతున్నాం

భద్రాద్రి మణుగురు ఏప్రిల్ 11 : భూ భారతి చట్టాన్ని ప్రజలకు అంకితం చేయబోతున్నామన్నారు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. భద్రాద్రి మణుగురు ప్రజా భవన్ లో పొంగులేటి మీడియాతో సమావేశం అయ్యారు. గత ప్రభుత్వంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుని రాజు చేస్తామని గత ప్రభుత్వం రైతులకు అన్యాయం చేసిందని మండిపడ్డారు. రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం.. ఇందిరమ్మ ప్రభుత్వమని పేర్కొన్నారు. పోడు పట్టాలు సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని పొంగులేటి స్పష్టం చేశారు. జ్యోతిరావు పూలే స్ఫూర్తితో విద్యనందించేలా ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు.

## సంపాదకీయం

### లబ్ధిపొందే ట్రంప్ ఎత్తుగడ!

డోనాల్డ్ ట్రంప్‌కు తత్వం తలకెక్కుతోందా! ప్రపంచ దేశాలతో రాజీకి వస్తున్నాడా!! మూడు నెలల పాటు తాను ప్రకటించిన పన్నుల యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లు చేసిన ప్రకటన దేనికి సూచిక గతంలో మాదిరి ఈసారి కూడా చైనా మీద ఏదో ఒక సాకుతో వాయిదా లేదా సుంకాల తగ్గింపు చర్యలకు పాల్పడే అవకాశాలు లేకపోలేదు. ప్రపంచ మార్కెట్ల మీద చైనా ఎలాంటి గౌరవం ప్రదర్శించని కారణంగా 125 శాతం విధిస్తున్నట్లు, దాని మీద ఎలాంటి సంప్రదింపులు ఉండవని ట్రంప్ చెప్పటం మేకపోతు గాంభీర్యం తప్ప మరొకటి కాదు. యావత్ ప్రపంచం మీద పన్ను పోరు ప్రకటించిన అతగాడి నిర్వాకం కారణంగా స్టాక్‌మార్కెట్లు పతనమయ్యాయన్నది తెలిసిందే. మూడు నెలల వాయిదా గురించి కొద్ది రోజుల క్రితమే సామాజిక మాధ్యమంలో వచ్చిన వార్తలను ట్రంప్ యంత్రాంగం తోసి పుచ్చింది. మూడు నెలల వాయిదా ప్రకటనతో ప్రపంచ వ్యాపితంగా స్టాక్‌మార్కెట్లు కోలుకున్నాయి. చిత్రం ఏమిటంటే చైనా మీద విధించిన 125 శాతంపై వెనక్కు తగ్గేది లేదన్న తరువాత కూడా చైనా స్టాక్ మార్కెట్లు మిగతా వాటితో పాటు గురువారం నాడు పెరిగాయి. ఈ పూర్వరంగంలో చైనా మీద ప్రతి సుంకాలు ఎందుకు ప్రభావం చూపలేదు? పర్యవసానాలు ఏమిటి? అసలు ట్రంప్ ఎందుకు వెనక్కు తగ్గాడనే చర్చ, విశ్లేషణలు ప్రారంభమయ్యాయి. మూడు నెలల వాయిదాకు దోహదం చేసిన అంశాలేమిటి? తమ మంత్రిత్వశాఖలు, వాణిజ్య ప్రతినిధితో 75 దేశాలు సంప్రదింపులు జరిపినట్లు ట్రంప్ చెప్పుకున్నాడు. రిపబ్లికన్ పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ మనకు ఫోన్లు చేస్తున్న దేశాల వారు ప్లీజ్ ప్లీజ్ సర్ ఒప్పందం చేసుకోండి, నేను ఏదైనా చేస్తాను అని చెబుతున్నారన్నాడు. అబద్ధాలు, గొప్పలు చెప్పటంలో ఆరితేరిన ట్రంప్ గురించి తెలిసినప్పటికీ... చైనా మాత్రం తగ్గేదేలే అని చెప్పింది. మిత్ర పక్షంగా ఉన్న ఐరోపా సమాఖ్య 23 బిలియన్ డాలర్ల మేరకు అమెరికా వస్తువుల మీద పన్ను విధించనున్నట్లు ప్రకటించింది, కెనడా కూడా అదే బాటలో ఉంది. మనం అటూ ఇటూ ఏదీ చెప్పకుండా గోడమీద పిల్లి వాటాన్ని ప్రదర్శిస్తున్నాం. ఎక్కువ పన్నులు విధించిన దేశాల నుంచి సరకులను మనదేశానికి దిగుమతి చేసుకొని వాటిని తిరిగి ఎగుమతి చేయవద్దని మన వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ మన ఎగుమతిదార్లను హెచ్చరించారు. పిటిఐ వార్త మేరకు చైనా, ఇతర ఆసియన్ దేశాల సరకులను మన దేశం నుంచి ఎగుమతి చేయవద్దని చెప్పారట. అలా జరుగుతోందని గతంలో ఎన్నడూ మన ప్రభుత్వం చెప్పలేదు. ఇప్పుడు అలా మాట్లాడారంటే ఎవరి మెప్పు పొందేందుకో అర్ధం చేసుకోవచ్చు. ఇక్కడ మరో సందేహం కూడా తలెత్తుతోంది. గతంలో అలా చేసి ఉంటే అసలు నిజంగా మన ఎగుమతులు పెంచామని బిజెపి పాలకులు కొట్టుకుంటున్న డబ్బా మీదనే అనుమానం వస్తోంది. అసలు పన్నుల వాయిదా నిర్ణయానికి దారితీసిందేమిటి? మొదటి కారణంగా చెప్పుకోవాలంటే ఏప్రిల్ ఐదున 150 సంస్థల పిలుపు మేరకు 20 లక్షల మంది జనం నిరసన ప్రదర్శనలు చేశారు. వెనక్కు తగ్గకపోతే మరింత పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. తొలుత మద్దతు ప్రకటించిన ద్రవ్య పెట్టుబడిదారులు, ఇతరులు కూడా పర్యవసానాలను చూసి వైఖరి మార్చు కుంటున్నారు. ఒక్కరంటే ఒక్క ఆర్థికవేత్త కూడా సానుకూలంగా మాట్లాడిన ఉదంతం లేదు. ట్రంప్ అధికారానికి వచ్చిన తరువాత భారీగా పెరుగుతుందని ఆశించిన ఎలన్ మస్క్ సంపద ఇప్పటి వరకు 135 బిలియన్ డాలర్లు హరించుకుపోయింది. చైనా సహా ఎవరి మీదా పన్నులు వేయవద్దని, పునరాలోచించాలని ట్రంప్‌ను మస్క్ గట్టిగా కోరినట్లు వాషింగ్టన్ పోస్టు పత్రిక రాసింది. చైనా వెనక్కు తగ్గకపోగా ఐరోపా సమాఖ్య కూడా ప్రతిఘటనకు పిలుపు ఇచ్చింది. పన్నుల విధింపులో కీలక పాత్ర పోషించిన సలహాదారు పీటర్ నవారో, మరో కీలక సలహాదారు ఎలాన్ మస్క్ వీధులకెక్కి విమర్శించుకుంటున్నారు. ఈ పరిణామాలతో గోడ మీద పిల్లులు కూడా వ్యతిరేక శిబిరంలో చేరే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. స్వదేశంలో పెట్టుబడులు పెట్టి వస్తూత్పత్తి చేయాలన్న పిలుపుకు పెద్ద స్పందన కనిపించటం లేదు. మూడు నెలల కాలంలో లొంగుబాటును ప్రదర్శించే దేశాల మీద కొన్ని ఒప్పందాలను రుద్ది లబ్ధి పొందే ఎత్తుగడ కూడా దీని వెనుక ఉండవచ్చు.

ఈ వ్యవహారం కూడా త్వరలోనే బట్టబయలు కానుంది, ఎవరు ఎలా స్పందిస్తారో తెలియదు. ఒకడుగు వెనక్కు వేసిన ట్రంప్‌ను దారికి తేవాలంటే అమెరికన్లు మరింతగా వీధుల్లోకి రావాలి. బాధిత దేశాలన్నీ సమైక్యం కావాల్సిన అవసరం ఉంది. పోరాడే వారే కాదు, జయచంద్రులు కూడా ఉన్నారు. ద్రోహానికి పాల్పడిన జయచంద్రను ఉపయోగించుకున్న వారే చివరికి హతమార్చారన్న కథ పునరావృతం అవుతుందా? చూద్దాం!

# ప్రత్యేకతల సమాహారం ఒంటిమిట్ట

దుష్టశిక్షణ కోసం, శిష్ట రక్షణ కొరకు శ్రీమహా విష్ణువు యుగయుగాలలో అవతరిస్తూ ఉంటాడు. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడుగా అవతరించి దండ కారణ్యంలో సీతాలక్ష్మణ సమేతుడై సంచరించాడు. సీతాదేవి దప్పిక తీర్చడానికి భూమిలోనికి బాణం వేయగా నీటి బుగ్గ పుట్టింది. అదే ఒంటిమిట్టలోని రామతీర్థం అయింది. సీతాన్వేషణ కోసం, రావణసంహారం కోసం శ్రీరామచంద్రునికి సహకరించిన హనుమత్, సుగ్రీవాదులతో పాటు జాంబవంతు డున్నాడు. ఆయన ద్వాపరయుగం లోనూ ఉండి శ్రీ కృష్ణ భగవానునికి తన కూతురునిచ్చి పెండ్లి చేశాడు. ఆ జాంబవంతుడు సేవించిన సీతాలక్ష్మణ సమేత శ్రీ రామచంద్రుడే నేడు ఒంటిమిట్ట గుడిలో కొలువై ఉన్నాడు. ఒకే రాతిపై సీతారామ లక్ష్మణ దేవతా మూర్తులుండడం వల్ల ఒంటిమిట్టను ఏకశిలా నగరం అని కూడా అంటారు. కోదండ రామాలయం భారతదేశంలోని ఆంధ్ర రాష్ట్రంలోని కడప జిల్లా వొంటిమిట్ట మండలంలో వొంటిమిట్ట పట్టణంలో ఉన్న రామ దేవునికి సంబందించిన హిందూ దేవాలయం.. క్రీ.శ.1356లో బుక్కరాయలు ఆలయాన్ని ప్రారంభించాడు. ఆ తరువాత కాలంలో విజయ నగర రాజులు, చాళుక్య రాజులు క్రమంగా గుడికి అంతరాలం, రంగమంటపం, మహాప్రాంగణం, గోపురాలు, రథం నిర్మించారు. ఒంటిమిట్ట చుట్టుప్రక్క గ్రామాల రాబడి ఆలయ కైంకర్యాలకు వినియో గించారు. ఈ దేవాలయం మూడు దఫాలుగా నిర్మించారు. 14 శతాబ్దంలో ప్రారంభమై 17 శతాబ్దానికి పూర్తి అయినట్లు ఇక్కడ ఉన్న శాసనాలు తెలుపుతున్నాయి విజయ నగర నిర్మాణ శైలిని పోలి ఉన్న ఆలయం ఇది. ఒంటడు, మిట్టడు అనే ఇద్దరు దొంగలు ఇక్కడ రాముణ్ణి కొలిచి తమ వృత్తిని మానుకుని నిజాయితీగా బ్రతికారని, వారి పేరు మీదుగానే ఒంటిమిట్ట అని పేరు వచ్చిందని ఇంకొక కథనం కూడా ఉంది. మిట్టను సంస్కృతంలో శైలమంటారు. ఈ ఆలయంలో సీతా రామ లక్ష్మణులు ఒకే రాతిలో చిత్రించబడ్డారు. కాబట్టి ఏకశిలా నగరమనీ పేరు వచ్చింది. హనుమంతుడు లేని రామాలయం భారత దేశంలో ఇదొక్కటే. ఈ గ్రామాన్ని గురించి తొలి తెలుగు యాత్రాచరిత్రయైన



కాశీయాత్ర చరిత్రలో ప్రస్తావనలున్నాయి. ఆ గ్రంథకర్త ఏనుగుల వీరాస్వామయ్య కాశీ యాత్రలో భాగంగా మజిలీలైన అత్తిరాల నుంచి భాకరాపేట వెళ్ళే మార్గ మధ్యలో ఒంటిమిట్టను దాటి వెళ్ళారు. దీనివల్ల 1830 నాడు గ్రామ స్థితిగతులు తెలియవస్తున్నవి. అప్పటికి గ్రామంలో నాల్గుపక్కల కొండలే కలిగిన భారీ చెరువున్నది. చెరువు కట్టమీద ఉన్న బాటపైనే వారి ప్రయాణం సాగింది. ఆ ఒంటిమిట్టలో చూడ చక్కనైన గుళ్ళు ఉన్నాయన్నారు. గ్రామంలో ఓ ముసాఫరుఖానా యాత్రికుల నిలయం ఉండేదని, అప్పటికే అది బస్తీ గ్రామమని పేర్కొన్నారు. రామ లక్ష్మణులు చిన్నపిల్లలుగా ఉన్నప్పుడు, విశ్వామిత్రుడు వారిని తమ యాగరక్షణకు తీసుకు వెళ్ళాడు. సీతారామ కల్యాణం జరిగాక కూడా, అలాంటి సందర్భమే ఒకటి ఏర్పడింది. అప్పుడు మృకండు మహర్షి, శృంగి మహర్షి రాముని ప్రార్థించడంతో దుష్టశిక్షణ కోసం, ఆ స్వామి సీతా లక్ష్మణ సమేతుడై అంబుల పొది, పిడిబాకు, కోదండం, పట్టుకుని ఈ ప్రాంతానికి వచ్చి యాగ రక్షణ చేశాడని పురాణం చెబుతుంది. అందుకు ప్రతిగా ఆ మహర్షులు సీతారామ లక్ష్మణుల విగ్రహాలను ఏకశిలగా చెక్కించారనీ, తరువాత జాంబవంతుడు ఈ విగ్రహాలను ప్రాణప్రతిష్ఠ చేశారనీ ఈ ప్రాంత ప్రజల విశ్వాసం. ఆలయ మండపంలో 32 స్తంభాలు ఉన్నాయి, ఈ ఆలయ ప్రధాన విగ్రహం రాముడు కోదండ రామ స్వామిగా పూజించబడ్డాడు. కుడి చేతిపై విల్లు, ఎడమ చేతిలో బాణం, ఒకే రాతితో చేసిన సీత మరియు లక్ష్మణుడితో పాటు నిలబడి ఉన్న భంగిమలో ఉన్నాడు. ఇక్కడ పరమేశ్వరుని లింగం, వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వామి, భ్రమరాంబ, నందీశ్వరుడు, భృంగీశ్వరుడు, కాల భైరవుల విగ్రహాలు కొలువై ఉన్నాయి. ఎందరో మహాకవులు శ్రీరామచంద్రుని కరుణకు పాత్రులైనారు. పోతన ఇక్కడే భాగవతాన్ని తెనిగించి నట్లు చెపుతారు. అయ్యలరాజు తిప్పయ్య ఒంటిమిట్ట శ్రీ కోదండ రామునిపై రఘువీర శతకం రచించి, అంకిత మిచ్చారు. రామభద్ర కవి రామాభ్యుదయమును రచించారు. నల్లకాల్వ అయ్యప్ప ఒంటిమిట్ట రాముని వరం పొంది వరకవి అయ్యారు. ఉప్పుగుండూరు వేంకటకవి ఒంటిమిట్ట దశరథరామ శతకం రచించారు. ఆంధ్రవాల్మీకిగా ప్రసిద్ధి పొందిన వావిలికొలను సుబ్బారావు గారు ఆంధ్రవాల్మీకి రామాయణం మందర వ్యాఖ్యతో రచించారు. తాళ్ళపాక అన్నమయ్య రామునిమీద సంకీర్తన చెప్పారు. శ్రీ కోదండ రామస్వామి వారి దేవాలయాన్ని దేవదాయ ధర్మాదాయశాఖ నుంచి 9-9-2015వ తేదీన తిరుమల తిరుపతి దేవస్థానం విలీనం చేసుకున్నది. ఈ సంవత్సరం స్వామి వారి క్షేత్రంలో ఏటా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరుగుతాయి. ఒంటిమిట్టలో ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ నవమి నుండి బహుళ విదియ దాకా బ్రహ్మోత్సవాలు జరుగు తాయి. చతుర్దశి నాడు కళ్యాణం, పౌర్ణమి నాడు రథోత్సవం ఉంటాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 12న రథోత్సవం, ఏప్రిల్ 14న చక్రస్నానం, ఏప్రిల్ 15న పుష్పయాగము నిర్వహించనున్నారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# ఇంజనీర్లకు స్ఫూర్తి ప్రదాత

నేడు మన దేశం సుభిక్షంగా పంట, పొలాలతో... వరద ముంపులేని ప్రాంతాలతో తులతూగడానికి కారణం ఓ మహామనిషి కృషి. ఊళ్లకు ఊళ్లనే తన గర్భంలో కలిపేసుకునే ఉగ్ర గంగను ఆపిన మహా శక్తివంతు డాయన. ఏడుకొండల వాడా.... ఎక్కడున్నావయ్యా.. అంటూ అలసిసొలసిన భక్తునికి వేంకటేశుని పాదాల చెంతకు వెళ్లే అతి తేలికైన దారిని చూపించిన మహామేధావి. ఆయనే సుప్రసిద్ధ ఇంజనీర్, పండితుడు, ప్రముఖ అధికారి, మోక్షగుండం విశ్వేశ్వరయ్య. మూడు దశాబ్దాల క్రితం మోక్షగుండం నుంచి ఆయన కుటుంబీకులు మైసూరుకు వలస పోయినా, వారి జన్మస్థలి నామధేయ మైన మోక్షగుండం మాత్రం వారి వెన్నంటే వెళ్లి, మోక్షగుండం వారి ఇంటిపేరు అయింది. మోక్షగుండం గౌరవార్థం, ఆయన పుట్టిన రోజుని ఇంజనీర్ల దినోత్సవముగా జరుపుతారు. మోక్ష గుండం విశ్వేశ్వరయ్య (సెప్టెంబర్ 15, 1861 ు ఏప్రిల్ 12, 1962), గొప్ప ఇంజనీరు, పండితుడు, రాజనీతిజ్ఞుడు. 1912 నుండి 1919 వరకు మైసూర్ దివాన్ గా పనిచేశారు. 1955లో ఆయనకు భారతదేశపు అత్యున్నత పురస్కారమైన "భారతరత్న" లభించింది. ప్రజలకు చేసిన సేవలకు గాను బ్రిటిష్ ప్రభుత్వం తరపున "ఐదవ కింగ్ జార్జి నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్" బిరుదునిచ్చి సత్కరించాడు. విశ్వేశ్వరయ్య 1861, సెప్టెంబరు 15న బెంగుళూరు నగరానికి 60 మైళ్ళ దూరంలోగల చిక్క బళ్ళాపూర్ తాలూకా, ముద్దెనహళ్ళి అనే గ్రామంలో జన్మించాడు. అతను తల్లిదండ్రులు మోక్షగుండం శ్రీనివాస శాస్త్రి, వెంకట లక్ష్మమ్మ. వీరి పూర్వీకులు ఆంధ్ర ప్రదేశ్, ప్రకాశం జిల్లా లోని మోక్షగుండం గ్రామానికి చెందిన వారు. మూడు శతాబ్దాల కిందట వారు మైసూరు రాష్ట్రానికి వలస వెళ్ళినా తెలుగు మాట్లాడ గలిగే వారు. ఆయన తండ్రి సంస్కృత పండితుడు, హిందూ ధర్మశాస్త్ర పారంగతుడే కాక ఆయుర్వేద వైద్యుడు కూడా. 12 ఏళ్ల ప్రాయంలో తండ్రిని పోగొట్టుకుని, విశ్వేశ్వరయ్య, తన ప్రాథమిక విద్యను బెంగళూరులోని చిక్బల్లాపూర్‌లో పూర్తి చేశారు. 1881 సంవత్సరంలో మద్రాసు యూనివర్శిటీ నుంచి బీఏ పట్టా పొందారు. పూనేలోని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. తరువాత తన 23వ యేట బొంబాయి ప్రజా పనుల శాఖలో అసిస్టెంట్ ఇంజనీరుగా చేరగా, అనంతరం భారత నీటి పారుదల కమిషను చేర వలసినదిగా ఆహ్వానం వచ్చింది. 1906-1907 మధ్య కాలంలో ఆయనను భారత ప్రభుత్వం యెమెన్ లోని ఆడెన్ కి పంపించి అక్కడి నీటి పారుదల వ్యవస్థనూ, మురికి కాలువల వ్యవస్థను రూపకల్పన చేయమని కోరగా, నిర్దేశించిన పథకం ప్రకారం అక్కడ మంచి ప్రాజెక్టు విజయ వంతంగా పూర్తి చేశారాయన. మైసూర్ చాంబర్ ఆఫ్ కామర్స్, 1917లో బెంగుళూరులో ప్రభుత్వ ఇంజనీరింగు కాలేజి, మైసూరు విశ్వవిద్యాలయం నెలకొల్పటంలో, తిరుమల తిరుపతి ఘాట్ రోడ్డు ఏర్పాటులో, హైదరాబాదులోని పత్తర్‌గట్టి నిర్మాణానికి డిజైన్లో ప్రధాన పాత్ర ఉంది. దేశంలోనే తొలిసారిగా 1903లో ఆటోమేటిక్ ఫ్లడ్ గేట్ల పద్ధతిని కనుగొన్నారు. ఈ సూత్రం విజయవంతం కావడంతో దేశంలో పలుచోట్ల ఇదే తరహా పద్ధతిని ప్రవేశ పెట్టారు. రిజర్వాయిర్‌లో భారీగా చేరే నీటిని నిలువ వుంచగలిగే సదుపాయంతో పాటు డ్యామ్‌కు ఎటువంటి హాని తల పెట్టకుండా చూడటంలో ఈ ఫ్లడ్ గేట్లు ఎంతగానో ఉపయోగ పడ్డాయి. 1908లో మూసి నదికి వరద రావడంతో హైదరాబాద్ నగరం ప్రమాదంలో చిక్కు కోగా హైదరాబాద్ ను వరద ముప్పు నుంచి రక్షించేందుకు అప్పటి నిజాం నవాబు, విశ్వేశ్వర్యను ఆహ్వానించి పరిష్కారం వెతకాలని కోరటంతో పటిష్టమైన నగర మురుగునీటి పారుదల పథకాన్ని రూపొందించారు. ఆ మూసీపై రిజర్వాయ ర్ నిర్మాణంలో హైదరాబాద్ నగరానికి వరద ప్రమాదం తప్పింది. విశాఖ పట్నం రేవును సముద్రపు కోత నుండి రక్షించే వ్యవస్థను రూపొందించడం లోనూ విశ్వేశ్వరయ్య పాత్ర ఉంది. ఆయన సలహా మేరకే గండిపేట్, హిమాయత్ సాగర్ జంట జలాశయాలను నిర్మించారు. మూసీ నుంచి తరలివచ్చే వరదకు అక్కడే అడ్డుకట్ట పడింది. ఈ జలాశయాల్లో నిల్వచేసిన నీళ్లే హైదరాబాదీల దాహార్తిని తీరుస్తున్నాయి. 1911లో కంపేనియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్గా నియమితుడయ్యాడు. 1927-1955 వరకు టాటా స్టీల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా సేవలందించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 1955లో భారత దేశపు అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రధానం చేశారు. లండన్ లోని ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజనీర్ గా బెంగుళూరు లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అతనుకు గౌరవ సభ్యత్వం, భారతదేశం లోని ఎనిమిది విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. నిండు నూరేళ్లు జీవించిన విశ్వేశ్వరయ్య... 1962 ఏప్రిల్ 14న ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన పేరు మీద భారతదేశ మంతా ఎన్నో విద్యా సంస్థలున్నాయి. విశ్వేశ్వరయ్యకు విద్యారంగం, ఇంజనీరింగ్ తదితర రంగాలలో విశేషమైన గుర్తింపు లభించింది. ఆయన జన్మశతి సంవత్సరంలో బెంగుళూరులో విశ్వేశ్వరయ్య పారిశ్రామిక, సాంకేతిక ప్రదర్శనశాల నెలకొల్ప బడింది. భారత దేశంలోనే అతిపెద్దదైన కృష్ణా నదిపై నిర్మించిన "కృష్ణరాజ సాగర్" నిర్మాణ సమయంలో ఛీఫ్ ఇంజనీర్‌గా పనిచేశారు. దేశంలో చాలా డ్యామ్‌లు నిర్మించారు. ఆయన స్వస్థలంలో విశ్వేశ్వరయ్య మెమోరియల్ ట్రస్టు వారు ఒక స్మారక చిహ్నాన్ని నిర్మించారు. ఇందులో అతను సాధించిన పతకాలు, బిరుదులు, అతను వాడిన కళ్ళద్దాలు, కప్పులు, వెబ్ స్టర్ డిక్షనరీ, అతను విజిటింగు కార్డును ముద్రించే పరికరం లాంటి వస్తువులు ప్రదర్శనకు ఉంచారు. తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి జాతి గర్వించే ఎన్నో సాంకేతిక కట్టడాలు అందించిన సర్ విశ్వేశ్వరయ్య ప్రతి ఇంజనీర్‌కు స్ఫూర్తిదాత. ఆ స్ఫూర్తి తోనే శాస్త్ర సాంకేతిక, నిర్మాణ, రవాణా రంగాల్లో పురోభివృద్ధి సాధిస్తోంది. ఏడాదికి లక్షల మంది ఇంజనీర్లు తయారవు తున్నారు. ఆయా విభాగాల్లో శిక్షణ ఇవ్వడానికి పలు యూనివర్సిటీలు సేవలు అందిస్తున్నాయి. తల్లి దండ్రులు తమ పిల్లలు వైద్యుడు, ఇంజనీరు కావాలని ఆకాంక్షిస్తున్నారు. ఇంతటి ప్రాచుర్యం కలిగిన ఈ విద్య కోసం పోటీ పడి చదువు తున్నారు. ఇంజనీరింగ్ సీట్ల కోసం విద్యార్థులు అహూ రాత్రులు కష్టపడు తున్నారు. ఇంజనీరింగ్ విద్య పూర్తికాక ముందే నేడు స్వ, విదేశీ కంపెనీల క్యాంపస్ ఎంపికల పేరుతో ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నారు. వేల నుంచి లక్షల వరకు వేతనాల చెల్లిస్తున్నారు. గతంలో ఎంతో ఆదరణ చూరగొన్న సివిల్ ఇంజనీరింగ్ ప్రభుత్వ రంగంలో అవినీతిలో కూరుకు పోయిందనే ఆరోపణలున్నాయి. ఇదే ప్రయివేటు సెక్టార్‌లో ప్రతిభలో కూడిన కాసుల గల గలల కొలమానంగా మారింది.

ప్రభుత్వ ఆధీనంలో అభివృద్ధిలో భాగంగా వేసిన రోడ్లు, కట్టిన భవనాలు, నిర్మించిన చెరువులు, ప్రాజెక్టులు, వేసిన పైపులైన్లు కూలిపోవడం, తెగిపోవడం, పగిలిపోవడం గమనిస్తూనే ఉన్నాం. కారణాలు ఏమైనప్పటికీ నాణ్యతకు ప్రతిభ తోడు కాకపోవడమే అని నిపుణులు అంటున్నారు. నాణ్యతకు రాజకీయం,

అవినీతి అడ్డుగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇంజనీరింగ్ రంగ పితామహులు మోక్షగుండం విశ్వేశ్వరయ్య, సర్ ఆర్థర్ కాటన్‌ల వలే ప్రజల మదిలో చిరకాలం నిలిచి పోయేందుకు ప్రతీ ఇంజనీర్ కృషి చేయాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# వైభవం కొల్హాపూర్ రథోత్సవం



ప్రతి సంవత్సరం చైత్ర మాసంలో చైత్ర పౌర్ణమి రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. ఈ ఏడు ఏప్రిల్ 23వ తేదీన మంగళవారం లక్ష్మీ దేవి మూర్తిని కలిగి ఉన్న రథాన్ని రాత్రి 7:30 నుండి ఊరేగింపుగా తీసుకు వెళతారు. ఈ సందర్భంగా వెండిరథాన్ని ప్రత్యేక దీపాలు, పూలతో అలంకరించారు. హిందూ సాంప్రదాయంలో లక్ష్మీదేవిని పూజించడం సర్వత్రా కనిపించే దయినా, అనునిత్యం పూజలందుకునే శ్రీమహలక్ష్మికి మన దేశంలో విడిగా వున్న ఆలయాలు తక్కువే. లక్ష్మీదేవికి ప్రత్యేకించి వున్న ఆలయాలలో కొల్హాపూర్ ఆలయం ముఖ్యమయినది. ఈ ఆలయం మహారాష్ట్రలోని కొల్హాపూర్ లో పంచగంగ నది ఒడ్డున బెంగళూరు మరియు పూణే మధ్య జాతీయ రహదారిపై ఉంది. ఇది అమ్మవారి అష్టాదశ శక్తి పీఠాలలో ఏడవది. స్కాంద పురాణం, దేవీ భాగవతాలలోఈ క్షేత్రాన్ని కరవీర నగరమని, దేవిని కరవీర మహలక్ష్మి అని ప్రస్తుతించారు. పరమశివుడికి కాశీ ఎలా అవిముక్త క్షేత్రమో, శ్రీ మహావిష్ణువుకి, లక్ష్మీదేవికి ఇది అవిముక్త క్షేత్రం. వారీ క్షేత్రాన్ని ఎప్పుడూ విడవకుండా వుంటారు. అగస్త్య మహాముని అచంచల శివభక్తుడు. ఏటా కాశీ వెళ్లి విశ్వనాథుణ్ణి దర్శించుకునేవాడు. వృద్ధాప్యంలో అగస్త్యుడికి సుదూరంలో ఉన్న కాశీనగరాన్ని దర్శించుకోవడం కష్టమనిపించి, శివుడి గురించి తపస్సు చేయగా, శివుడు ప్రత్యక్షమై, వరం కోరుకోమన్నాడు. అగస్త్యుడు తాను వయోభారంతో ఏటా కాశీలో ఉన్న విశ్వనాథుణ్ణి దర్శించుకోలేకపోతున్నానని, కాశీకి ప్రత్యామ్నాయంగా తనకో క్షేత్రాన్ని చూపిస్తే, అక్కడే తాను శివుణ్ణి దర్శిస్తానని కోరాడు. కాశీతో సమానమైన ప్రాశస్త్యం గల నగరం కొల్హాపురమని, అక్కడ శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువై ఉన్న క్షేత్ర సందర్శనం తనను కాశీలో దర్శించుకున్నంత పుణ్యఫలాలనిస్తుందని చెప్పాడట. శివుని ఆనతిమేరకు అగస్త్యుడు కొల్హాపూర్‌లో మహాలక్ష్మిని, అతిబలేశ్వరస్వామిని దర్శించి పునీతుడయ్యాడని ఇక్కడి స్థలపురాణాల ద్వారా స్పష్టం అవుతున్నది. ప్రళయకాలంలో శివుడు తన త్రిశూలంతో కాశీ పట్టణాన్ని ఎత్తి రక్షించినట్లు, మహాలక్ష్మి ఈ క్షేత్రాన్ని తన కరములతో ఎత్తి రక్షించింది. అందుకే ఆమె కరవీర మహాలక్ష్మి అయింది అంటారు. భృగు మహర్షి చేసిన అవమానాన్ని తట్టుకోలేని మహాలక్ష్మి వైకుంఠాన్ని విడిచి సహ్యాద్రి పర్వత ప్రాంతంలోని కొల్హాపూర్‌లో వెలిశారని ఒక కథ. శంకరాచార్యులవారు ఈ ఆలయాన్ని దర్శించి ఇక్కడ శ్రీ చక్రాన్ని స్థాపించారు. తర్వాత విద్యాశంకర భారతి ఈ క్షేత్ర వైశిష్ట్యాన్ని గుర్తించి ఇక్కడ ఒక మఠం నిర్మించారు. దత్తాత్రేయుడు ప్రతి రోజూ మధ్యాహ్నం ఇక్కడ భిక్ష చేస్తారని ప్రతీతి. దానికి చిహ్నంగా ఇక్కడ ఆయనకి ఉపాలయం వున్నది. షుమారు 6 వేల సంవత్సరాల క్రితం ఆలయంగా భావిస్తారు. తర్వాత అనేక రాజుల సమయాలలో అభివృద్ధి చెందిన ఈ మందిరం విశాల ప్రాంగణంలో హేమాడ్ పంత్ శైలిలో, శిల్పకళా నైపుణ్యంతో నిర్మింపబడింది. 7 వ శతాబ్దం లోని ఈ దేవాలయాన్ని చాళుక్య వంశ రాజైన కరన్దేవ్ తిరిగి చాలాకాలం తరువాత దీని నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పవిత్ర స్థల నిర్మాణ శైలి హేమండ్ పతి ప్రేరణతో చేయబడింది. ఈ ఆలయాన్ని యాదవ వంశీయులు 8 వ శతాబ్దంలో మరింత అందంగా తీర్చిదిద్దారని చెపుతారు. ఈ నగరాన్ని కోల్‌పూర్ అని కోల్‌గిరి అని, కొలదిగిరి పట్టణ్ అని పిలిచేవారు. 'కొల్లా' అంటే 'లోయ'అని, 'పూర్' అంటే పట్టణమనే అర్థంలో ఈ క్షేత్రం విలసిల్లిందని చెబుతారు. కొల్హాపూర్ క్షేత్రాన్ని 1359వ సంవత్సరం వరకు శివాజీ మహారాజు పూర్వీకులు పాలించగా, 17వ శతాబ్దంలో ఛత్రపతి శివాజీ ఏలుబడిలో దినదిన ప్రవర్ధమానమైందని తెలుస్తోంది. నాలుగు దిక్కులా ముఖద్వారాలు కలిగి ఆలయం 5 గోపురాలకింద వుంటుంది. మధ్యలో ఒక గోపురం, నాలుగు దిక్కులా నాలుగు గోపురాలు. తూర్పు గోపురం కింద మహలక్ష్మి, మధ్య కుమార మండపం, పడమర గణపతి, ఉత్తర దక్షిణ గోపురాల కింద మహాకాళి, మహా సరస్వతి కొలువుతీరి వున్నారు. ఉపాలయాలలో వెంకటేశ్వరస్వామి, నవగ్రహాలు, రాధాకృష్ణ, కాలభైరవ, వినాయకుడు, సింహవాహిని, తుల్జాభవాని వగైరా అనేక దేవీ దేవతలున్నారు. గర్భగుడిలో అమ్మవారి విగ్రహం సుమారు ఆరడుగుల చదరంగా ఉన్న ఎత్తైన వేదిక మీద రెండడుగుల పీఠం, దానిమీద మహాలక్ష్మి కూర్చొని ఉన్న భంగిమలో ఉంటుంది. చతుర్భుజి. నాలుగు చేతులలో పండు, గద, డాలు, పానపాత్ర ధరించి వుంటుంది మూడడుగుల ఎత్తున్న మూర్తి, అనేక ఆభరణాలతో సుసజ్జిత. చాలా అందంగా ఆకర్షణీయంగా ఉంటుంది. వెనుక సింహ వాహనము కనబడుతుంది. మూలవిరాట్ పడమటి ముఖంగా వుంటుంది. ఇక్కడ సూర్యకిరణాలు ప్రతిరోజూ దేవతా విగ్రహానికి బంగారు సొగసులు అందిస్తూ తాకే విధంగా ఈ ఆలయం నిర్మించబడింది. సంవత్సరానికి 2, 3 సార్లు...సూర్యాస్తమయం అయినపుడు సూర్యుని కిరణాలు ఈ కిటికీ గుండా ప్రతి సంవత్సరం 21 మార్చి, 21 సెప్టెంబరు లలో మూడు రోజులపాటు విగ్రహంపై పడతాయి. పడమటి దిక్కులోగల చిన్న కిటికీగుండా అమ్మవారి ముఖాన్ని తాకుతాయి. ఈ ప్రత్యేక దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు. గర్భగుడి గోడపై శ్రీచక్రం వుండటం ఇక్కడ ప్రత్యేకం... మొదట ఒక్క మహాలక్ష్మినే ప్రతిష్ఠించారు. తర్వాత 11వ శతాబ్దంలో గండరాదిత్య హయాంలో మరమ్మత్తులు, ప్రదక్షిణబాట, మహాకాళీ, మహాసరస్వతి ప్రతిష్ఠ జరిగాయి. మూలవిరాట్ కి మహాకాళికి మధ్య మహలక్ష్మి యంత్రం స్థాపించ బడింది. దీనిపైన గాజుపలక వుండటంతో భక్తులు దర్శించుకోవటానికి వీలుగా వుంటుంది. మహారాష్ట్రీయులకు కొల్హాపూర్ మహాలక్ష్మి అత్యంత పవిత్ర యాత్రాస్థలం. వీరు అమ్మవారిని 'అంబాబాయి' అని పిలుస్తారు. అమ్మవారికి రోజూ అయిదు సార్లు అర్చన జరుగుతుంది. ఉదయం అయిదు గంటలకు శ్రీ మహా లక్ష్మీ దేవికి సుప్రభాత సేవ చేస్తారు. కాకడ హారతి ఇస్తారు. ఉదయం ఎనిమిది గంటలకు షోడశోపచార పూజ నిర్వహిస్తారు. మధ్యాహ్నం, సాయంత్రాలలో పూజ, శేజ్ హారతి జరుపుతారు. అమ్మవారికి ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

చైత్రమాసంలో వచ్చే పౌర్ణమితో పాటుగా నవరాత్రులపుడు అమ్మవారికి వేడుకలు జరుపుతారు. ప్రతి శుక్రవారం సాయంత్రాలలో, పౌర్ణమి నాడు, అమ్మవారిని ఆలయం వెలుపల ఊరేగిస్తారు.

# పేదవాడి ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి)పేదవాడి ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాబు అన్నారు శుక్రవారం కాళేశ్వరం గ్రామంలో రేషన్ షాప్ లో సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు ఈ సందర్బంగా రాజబాబు మాట్లాడుతూ ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,శ్రీపాద ట్రస్ట్ చేర్మెన్ శ్రీను బాబు ఆదేశాల మేరకు కాళేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలో సన్నబియ్యం పంపిణి కార్యక్రమాని ప్రార%శీ%బోచ్చావం చేయడం జరిగిందని అన్నారు పేదవాడి ఆకలి తీర్చడానికి సన్నబియ్యం కార్యక్రమాని ప్రజాపాలన ప్రభుత్వం స్వీకారం చుట్టింది, పేదవాడు కడుపు నింపాలని గొప్ప సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిపెస్టోలో పెట్టడం జరిగిందని అన్నారు ప్రభుత్వం ఏర్పాటు జరిగిన కొన్ని నెలల్లోనే హామీ అమలు చేసి చూపెట్టిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు ఈ కార్యక్రమలో ప్రచారా కమిటీ అధ్యక్షులు షేకిల్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు నిట్టూరి నగేష్,గ్రామశాఖ ఉపాధ్యక్షులు షేక్ తజోద్దీన్ బాబా,యూత్ కాంగ్రెస్ నాయకులు మాచర్ల అరుణ్ కుమార్,అమృతం సారయ్య, లేతకారి రవి,సురేష్, సీనియర్ నాయకులు కొండ్ర రాజబాబు గౌడ్ పాల్గొన్నారు.

# లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్రను విజయవంతం చేయండి.

**లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర కరపత్ర ఆవిష్కరణ.**
**గణపురం మండల కన్వీనర్ కుర్రి స్వామినాథన్.**



భూపాలపల్లి ఏప్రిల్11(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ మండల కన్వీనర్ కుర్రి స్వామినాథన్ లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్ర. గోడపత్రికలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మరియు ధర్మసమాజ్ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్రను ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజున ఆదిలాబాద్ లో జరగబోయే సభకు భూపాలపల్లి జిల్లా మరియు ఘన్పూర్ మండలం నుండి బీసీ ఎస్సీ ఎస్టీ అగ్రకుల ప్రజాస్వామిక ప్రజలు వివిధ కుల సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు, విద్యావంతులు, మేధావులు పెద్ద ఎత్తున తరలిరావాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఘన్పూర్ మండల కన్వీనర్ కుర్రి స్వామినాథన్, గాంధీనగర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇంజిపెల్లి విక్రం, సాగర్, పవన్, సాంబయ్య గార్లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసిన ఎమ్మెల్యే

నకిరేకల్, ఏప్రిల్10(వుదయం ప్రతినిధి): నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోషక ఆహారం తీసుకోవాలి

దేవరకొండ, ఏప్రిల్10(వుదయం ప్రతినిధి): జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో పోషణ పక్షోత్సవాలలో భాగంగా పోషణ జాతర అమ్మ పోషణ– బిడ్డ లాలన అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బాలు నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరై మాట్లాడుతూ పోషక విలువలు గల ఆహారం తీసుకున్నప్పుడే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని, నువ్వులు, బెల్లం, పల్లి, మిల్లెట్స్, ఆకుకూరలు, పాలు, కోడిగుడ్లు తీసుకోవాలన్నారు.

# కొనసాగుతున్న మట్టి తవ్వకాలు, ముమ్మరంగా సహాయక చర్యలు,

**ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి,**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి)శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం లోనీ ప్రమాద ప్రదేశంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు, ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి తెలిపారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ ఎల్ బి సి టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ .... ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలలో మట్టి తవ్వకాలు కన్వేయర్ బెల్ట్ ద్వారా టన్నెల్ లోపల భారీ మొత్తంలో ఉన్న మట్టిని బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు, టిబిఎం భాగాలను కత్తిరించే పనులు,స్టీలు ను బయటకు తరలించే పనులు, ఊట నీటిని బయటకు తరలించే పనులు వేగంగా జరుగుతున్నాయని ,సహాయక బృందాలు నిర్విరామంగా టన్నెల్ లోపల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు, ప్రభుత్వ విపత్తు నిర్వహణ విభాగం, రెస్క్యూ టీములు మరియు టన్నెల్ నిపుణుల సమన్వయంతో, అత్యాధునిక సాంకేతిక పద్ధతులను వినియోగిస్తూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు వివరించారు.
సమీక్ష సమావేశంలో ఆర్మీ,ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే, హైడ్రా అధికారులు సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య , ర్యాట్ హోల్ మైనర్స్ ప్రతినిధి, జేపీ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే సేవలు సమాజానికి మార్గదర్శకం,

- జ్యోతిబాపూలే జీవితం అందరికీ ఆదర్శం,
- అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు,
- జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన,
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, శాసనమండలి సభ్యులు,కూచకుళ్ల దామోదర్ రెడ్డి,



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మహాత్మా జ్యోతిబాపూలే 199 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, తో కలిసి ఎమ్మెల్సీ, కూచకుళ్ల దామోదర్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన శాసనమండలి సభ్యులు కూచకుళ్ల దామోదర్ రెడ్డి, మాట్లాడుతూ %౹%% దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబాపూలే అని కొనియాడారు కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడడమే కాకుండా, సంఘసంస్కర్తగా సేవలందించారని తెలిపారు. సత్యమేవ జయతే నినాదంతో సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహనీయుడు మహాత్మ జ్యోతి రావ్ పూలే అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే సమాజంలో నేడు అనేక మార్పులు వచ్చాయని , మహాత్మ జ్యోతిబాపూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.
జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ%౹%% జ్యోతి బాపూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని, ఆడపిల్లలు చదువుకోవాలని, చదువు వల్లనే ఈ సమాజం లో ఆడపిల్లలకు భరోసా ఉంటుందని భావించి ఆ రోజుల్లోనే స్త్రీ విద్య కొరకు విశేష సేవలు అందించారన్నారు. జ్యోతి బాపూలే తన భార్యను మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తయారుచేసి మహిళా విద్యకు పాటుపడారని అన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ఆయన చేపట్టిన సంస్కరణలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. కుల వివక్ష, లింగ వివక్ష లేకుండా ప్రస్తుతం అందరి జీవనం కొనసాగుతోందని వారు చూపిన దారిలో నడుచుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వ్యక్తిగత జీవితాలను సమాజం కోసం త్యాగం చేసి నలుగురికి ఉపయోగపడే విధంగా మంచి పనులు చేసిన ప్రతి ఒక్కరు మహనీయులుగా కీర్తించబడుతున్నారని జిల్లా కలెక్టర్ అన్నారు. సుమారు 200 వందల సంవత్సరాలకు పూర్వం సమాజంలో అంటరానితనం, అవిద్య వంటి ఎన్నో సాంఘిక దురాచారాలను అప్పట్లోనే ఎదుర్కొని విద్య కోసం, ప్రత్యేకించి మహిళా విద్య, అంటరానితనాన్ని రూపుమాపేందుకు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఉందని ,మహాత్ముల జీవిత చరిత్రలను తెలుసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ అమరేందర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి కాజా నజీం ఆలీ అఫ్సర్, డి.ఎస్.పి శ్రీనివాసులు, బీసీ సంఘాల నాయకులు, జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది, ఇతర అధికారులు, వివిధ సంఘాల నాయకులు కార్యక్రమానికి హాజరై మహాత్మ జ్యోతిబాపూలేకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.


# ప్రతి గర్భవతి సురక్షిత మాతృత్వం పొందాలనే లక్ష్యంతో వైద్య సిబ్బంది పనిచేయాలి

**ప్రత్యేక టీకాకరణ కార్యక్రమ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయండి**
**వలస కుటుంబాల చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**
**ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేయాలి**
**జిల్లా వైద్య ,ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి)ప్రతి గర్భవతి సురక్షిత మాతృత్వం పొందాలనే లక్ష్యంతో వైద్య సిబ్బంది పనిచేయాలనిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కెవి స్వరాజ్యలక్ష్మి అన్నారు శుక్రవారం నాడు జాతీయ సురక్ష మాతృత్వ దినోత్సవము సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె వి స్వరాజ్యలక్ష్మి కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఆశ నోడల్ పర్సన్స్ మరియు ఆశా ఫెసిలిటేటర్స్ కు సమీక్షా సమావేశం నిర్వహించారు. డి. ఎం. హెచ్.ఒ. మాట్లాడుతూ ప్రతి గర్భవతి సురక్షిత మాతృత్వం పొందాలనే లక్ష్యంతో వైద్య సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఏప్రిల్ ,మే, జూన్ నెలలలో నిర్వహించే ప్రత్యేక టీకా కరుణ కార్యక్రమానికి అధిక ప్రాముఖ్యత ఇవ్వాలని తెలియజేశారు. ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి టీకా కరుణ చేయించుకుని, మిస్సయిన చిన్నారుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా కన్స్ట్రక్షన్ సైట్స్, ఇటుక మరియు బొగ్గు బట్టీల దగ్గర, వలస కుటుంబాల చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 21-26 ఏప్రిల్ ( 7రోజులు), 21-28 మే(7 రోజులు),23బి30 జూన్ (7 రోజులు) తేదీలలో ప్రతిరోజు టీకాకరణ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి అర్హులైన దంపతుల, గర్భవతుల మరియు చిన్నారుల జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. వడదెబ్బ నివారణ చర్యల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని తెలియజేశారు. ఓఆర్ఎన్ ద్రావణాన్ని ఎలా తయారు చేసుకోవాలి, ఏ విధంగా వినియోగించుకోవాలో ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలని తెలియజేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ అజహర్ మాట్లాడుతూ ప్రత్యేక టీకా కరణ శిబిరానికి అన్ని రకాల వ్యాక్సిన్లను, టీకాలు ఇవ్వవలసిన చిన్నారుల, గర్భవతుల జాబితాను, తప్పనిసరిగా ఏఎన్ఎంలు తమ వెంట తీసుకపోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ రవి కుమార్, పర్యవేక్షణ సిబ్బంది కోట్ర నిరంజన్, రాజేష్, విజయ్ కుమార్, మంగమ్మ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశా నోడల్ పర్సన్స్ మరియు ఆశా ఫెసిలిటేటర్స్ తదితరులు పాల్గొన్నారు

# అపన్న హస్తం కోసం ఎదురుచూపులు



బెల్లంపల్లి, ఎప్రిల్ 11 (వుదయం ప్రతినిధి)తాండూరు మండల కేంద్రంలోని వాణినికేతాన్ స్కూలు లైను ఏరియాలో నివసిస్తున్న గురు కమలదేవి, (వయస్సు 65) భర్త గురుకరన్ బహదూర్ గోర్కా (లెట్) గత నెల రోజులు క్రితం కడుపులో గడ్డలు, మూత్రశయం వ్యాధి తో అనారోగ్య సమస్యలతో కరీంనగర్ ఓమెగా హాస్పిటల్ చికిత్స నిమిత్తం చేరగా బయాస్, ఇతర పరీక్షలు చేయగా రూ.70,000 వేలు ఖర్చు అయ్యాయని ప్రస్తుతం డబ్బులు లేకపోవడంతో ఆపరేషన్ కు రెండున్నర లక్షలు 2,50,0000) ఖర్చు అవుతుందని తెలిపారు. ఇప్పటివరకు వారి స్తోమతకు మించి అప్పు చెసి మరీ చికిత్స నిమిత్తం ఖర్చు పెట్టారు ఇప్పుడు చేతిలో చిల్లిగవ్వ లేక దిక్కుతోచనిస్థితిలో సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. దానగుణం ఉన్నవారు దయచేసి వారికి తోచినంత ఆర్థిక సహాయం అందించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.ఈ క్రింది ఫోన్ పే 7207164380 (ఎకౌంట్ పేరు తరి అంజలి) నెంబర్ ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కూతుళు అంజలి, కోకిల (9515200110) కోరుతున్నారు.

# జైలుపాలై బెయిల్ పై వచ్చిన కల్వకుంట్ల కవితక్క మీకు పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి లేదు.

**జనసేన అధినేత పై కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.**
**జనసేన నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి మేరుగు శివకోటి యాదవ్.**



నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 11. నర్సంపేట పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జ్ మీరు శివకోటి యాదవ్ మాట్లాడుతూ ఇటీవల జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పైన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ సీరియస్ పొలిటీషియన్ కాదు, అనుకోకుండా ఉప ముఖ్యమంత్రి అయ్యారని చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఇరుక్కొని తీహార్ జైల్లో ఆరు నెలలు గడిపిన కవిత పవన్ కళ్యాణ్ ని విమర్శించడం హాస్యాస్పదం అని, పవన్ కళ్యాణ్ని విమర్శించే స్థాయి మీకు లేదని అన్నారు. తమ నాయకుడు పవన్ కళ్యాణ్ కవితలా వారసత్వంతో ఎదగలేదని, ఏ అండ దండ లేకుండా సొంతంగా పార్టీ పెట్టి స్వశక్తితో దశాబ్ద కాలం పాటు రాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని ఎంతోమంది నేటి యువతకు స్ఫూర్తినిస్తూ ప్రజల బలంతో ఉప ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. కవిత తెలంగాణలో వారి సొంత ఐడెంటిటీని కోల్పోతున్నారన్న అభద్రత భావంతోనే పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తే జనాల్లో మళ్లీ ఫోకస్ అవ్వచ్చు అనే దురుద్దేశంతోనే ఈ వ్యాఖ్యలు చేశారని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ పై కవిత చేసిన వ్యాఖ్యలను బేషరతుగా క్షమాపణ చెప్పి వెనక్కి తీసుకోవాలని శివకోటి యాదవ్ డిమాండ్ చేశారు.

# నాడు పూలే చేసిన పోరాటం నేటి బావి తరాలకు ఆదర్శం.

**-బిఎంఎం పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్**



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) జిల్లాలోనితాడూరు మండల కేంద్రములో మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి ఉత్సవాలను భారత్ ముక్తి మోర్చా,స్వేరోస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా బిఎంఎం పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ పూలే చిత్ర పటానికి పుష్పగచ్ఛంతో నివాళ్ళు అర్పించగా స్వేరోస్ జిల్లా నాయకులు గడ్డం బంగారయ్య,బిసి సంఘం మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి వెంకట నారాయణ లు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు గారు చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు యార రమేష్,గొర్ల నిరంజన్, గొర్ల సుల్తాన్ మాల మహానాడు జిల్లా నాయకులు చింత సత్తీ,చింత కురుమూర్తీ, అంబేద్కర్ సంఘం నాయకులు బంగరోళ్ళ నిరంజన్,బాలా గౌడ్,గడ్డం పరుశురాం,తప్పెట సైదులు, గడ్డం రవి,పోసగాళ్ళ పరుశురాం,ఎర్రోళ్ల శ్రీశైలం,మేదాని పేట బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు

**మార్గదర్శకులు మహాత్మా జ్యోతిబా పూలే అని నేటితరం వారి ఆశయాలను**
**స్ఫూర్తిగా తీసుకొని మహిళా విద్యకు పెద్ద పీట వేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్**





రంగారెడ్డి జిల్లా ఏప్రిల్11వుదయం ప్రతినిధి): మంగళవారం మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతి సందర్బంగానసమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లావెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలోజిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి
కార్యక్రమాన్ని ప్రారంభించి మహాత్మా జ్యోతిబా పూలే చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కుల వివక్షకు వ్యతిరేకంగా సమాజం కోసం పోరాడిన, బహుజన తత్వవేత్త సామాజిక దార్శనికుడు
మహాత్మా జ్యోతిబా పూలే అని, ఆయన దేశానికి ఎన్నో సేవలు అందించారని, వర్ణ
వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం,
జ్యోతి రావు పూలే ఆచరించిన కార్యాచరణ మహోన్నతమైనదని తెలిపారు. కుల, లింగ వివక్షకు తావు లేకుండ విద్య, సమానత్వం ద్వారానే సామాజిక, ఆర్థిక సమున్నతికి బాటలు పడతాయనే జ్యోతిబా పూలే ఆలోచన విధానాన్ని అందరుస్పూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఆయన సహచరి సావిత్రి బాయి పూలేకుగురువుగా మారి ఉన్నత విద్యావంతురాలిగా తీర్చిదిద్ది, ఎంతో మంది మహిళలకు
సావిత్రి బాయిచే విద్య నేర్పించారని, చరిత్రలో సావిత్రిబాయి మొట్టమొదటి
మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచి పోయారని తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే
ఆశయాలను పూర్తి చేసే క్రమంలో ప్రతి ఒక్కరు పునరంకితం కావలసిన అవసరం ఉందని
అన్నారు. బాలికలకు, మహిళలకు చదువుకునేందుకు ప్రత్యేకంగా పాఠశాలలను
నెలకొల్పారని ఈ విషయంలో ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని,కులవివక్షకు వ్యతిరేకంగా, మహిళలకు అండగా ఉంటూ ప్రస్తుతం అందరికీవిద్యనందించేందుకు కృషి చేసిన ఘనత మహాత్మా జ్యోతిబా పూలేకు దక్కుతుందనిఅన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించడానికి ఆయన చేపట్టినసంస్కరణలు ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు.

అనంతరం అదనపు కలెక్టర్ సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి బి.రమేష్ గీసిన మహాత్మా జ్యోతిబాపూలే చిత్ర పటానికి పూలమాలవేశారు. చిత్ర పటాని గీసిన బి.రమేష్ ను వక్తలు ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, బిసి
సంక్షేమ అధికారి బి. కేశురాం, పిడి మెప్మా మల్లీశ్వరి, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస్, ఈడీ ఎస్.సి కార్పొరేషన్ పద్మావతి, డిపిఆర్ఓ పి.సి.వెంకటేశం, బీసీ ఫ్రంట్ చైర్మన్ జి.మల్లేష్ యాదవ్, వడ్డెర సంఘం ప్రతినిధి బోసు రవి, కల్లు గీత కార్మిక సంఘం ప్రతినిధి సుధాకర్ గౌడ్, జిల్లా రజక సంఘం ప్రతినిధి అజయ్, బిసి సంఘం నాయకులు, సంబంధిత అధికారులు,
తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.



భూపాలపల్లి ఏప్రిల్11ప్రుదయం (ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో తెలంగాణ ప్రజాప్రతి ఆధ్వర్యంలో ఘనంగా మాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను నిర్వహించారు. బలహీన వర్గాల ఆశా జ్యోతి, దళిత బహుజనుల హక్కుల కోసం పోరాడిన త్యాగ శీలి, మహాత్మా జ్యోతీరావు పూలే, 198,వ, జయంతిని జయశంకర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం, కార్యాలయంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం, రాష్ట్ర అధ్యక్షుడు. కామెర గట్టయ్య, మానవ హక్కుల వేదిక జిల్లా ఇంచార్జ్, కర్ణాటకపు సమ్మయ్య, పాల్గొని మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాలకు విద్యనందించడానికి, తన భార్యనుమొదటి పంతులమ్మగా నియమించిన మహా సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతీరావు పూలే అని పొగిడారు. అదేవిధంగామతోన్మాద సంస్కృతికి వ్యతిరేకంగా బిసి ఎస్సీ దళిత బహుజనులను చైతన్యం చేసిప్రజలందరికి సమాన హక్కులుకల్పించాలని పోరాడిన త్యాగ శీలిమహాత్మా జ్యోతీరావు పూలే. రాజ్యాంగ బద్ధంగా ప్రభుత్వాలు ఏర్పడినప్పటికీ, ఇప్పటికీ కూడా మనువాద పరిపాలన కొనసాగుతుందని, ప్రజల హక్కులను కాలరాస్తూ, దళిత బహుజనులను అంటరాని తనాన్నిమన ప్రభుత్వాలు అమలు చేస్తూనే ఉన్నాయని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ప్రతీ ఒకరికి విద్య అందాలంటే కార్పొరేట్ విద్యా విధానాన్ని రద్దు చేయాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేసారు,ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా ఫ్రంట్, జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి, జిల్లా కమిటీ సభ్యులు దారకొండ శంకర్, జిల్లా కమిటీ సభ్యులు,బూడిద లావణ్య ఎడ్ల పుష్ప మరియు మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా సభ్యులు, చంద్రగిరి శంకర్, రైతు స్వరాజ్య వేదిక జయశంకర్ జిల్లా కో కన్వీనర్ చల్లగురుగుల సంజీవ్,సభ్యులుయాస నర్సయ్య, పాల్గొని నివాళులు అర్పించారు.

# 5.నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి.సీఐటీయూ డిమాండ్

(గద్వాల ఏప్రిల్ 11ప్రుదయం ప్రతినిధి ) జోగులాంబ గద్వాల జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో పని చేస్తున్న కార్మికులకు పెండింగ్ లో ఉన్న 5 నెలల వేతనాలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారి సరోజకి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో మొత్తం 23 మంది కార్మికులు పనిచేస్తున్నారని వీరికి ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని అన్నారు కార్మికులకు



నెల నెల వేతనాలు ఇవ్వకపోతే వాళ్ళ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని ప్రశ్నించారు సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా వేధించడం సరైనది కాదన్నారు కార్మికుల ఖాతాలో జమ చేసే పిఎఫ్ నిధులు సైతం నెల నెల సక్రమంగా వారి ఖాతాలో జమ చేయడం లేదని అన్నారు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కార్మికులను నియమించకపోవడం వల్ల పనిచేస్తున్న వారిపైనే అదనపు పని భారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు వసతి గృహ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోగా ఇచ్చే వేతనాన్ని సైతం నెల నెల సక్రమంగా ఇవ్వడం లేదని అన్నారు ప్రభుత్వం నేరుగా కార్మికుల ఖాతాలలో నెల నెల వేతనాలను జమ చేయాలని డిమాండ్ చేశారు తక్షణమే పెండింగ్లో ఉన్న 5 నెలల వేతనాలు విడుదల చేసి నెలనెలా పిఎఫ్ నిధులను కార్మికుల ఖాతాలో చేయాలని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అదనంగా కార్మికులను నియమించి పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో కార్మికులను కలుపుకొని ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కార్మికులు ఆనంద రాజు జయాకర్ గోపాల్ అనిల్ దావిద్ అనిల్ ఉప్పేర్ గోపాల్ పాల్గొన్నారు

# మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణం జరగాలి.!

**- ఎన్సిసి క్యాడేట్లు ఎల్లప్పుడూ సిద్ధం ఉండాలి!**

**- కల్నల్. రవీంద్ర కుమార్ రవి కమాండింగ్ ఆఫీసర్.**



హనుమకొండ, ఏప్రిల్ 10(ప్రుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా (ఆటోనోమస్) హనుమకొండ నందు ఈరోజు అనగా 10 ఏప్రిల్ 2025న మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం కళాశాలలో ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి అధ్యక్షతన, కళాశాల ఏన్సీసీ ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించబడింది అని ప్రిన్సిపల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి 8(టీ)వ బెటాలియన్ కమాండర్ ఆఫీసర్ కల్నల్ రవీంద్ర కుమార్ రవి ముఖ్యఅతిథిలి గా మరియు లిఅడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మేజర్ రేవతి ప్రభాకరన్ గౌరవ అతిథిలి గా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కల్నల్ రవీంద్ర కుమార్ రవి మాట్లాడుతూ ఈ సమాజంలో ప్రస్తుత యువతను తీవ్రంగా పట్టిపీడిస్తున్న సమస్య మాదకద్రవ్యాల సమస్య అని చెప్పారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ఎన్సిసి క్యాడేట్స్ యొక్క పాత్ర ఎంతగానో ఉందని తెలిపారు కావున ఎన్సిసి క్యాడేట్లు సమాజంలో జరుగుతున్న యువత కొత్త పోకడలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అనుమానాస్పద పరిస్థితులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లాల్సిందని కోరారు ఈ సందర్భంగా లిసే నో టు డ్రగ్స్ ప్రచార పోస్టర్ను విడుదల చేశారు. అదేవిధంగా కళాశాలలో ఎన్సిసి మూడు సంవత్సరాల శిక్షణ పూర్తి చేసుకుని బయటకు వెళుతున్న కాడేట్స్ శుభభినందనలు తెలుపుతూ ఎన్సిసి సి సర్టిఫికెట్ పొందిన సీనియర్ క్యాడేట్స్ అందరికీ ఎన్సిసి బి మరియు సి సర్టిఫికెట్ల ద్వారా వచ్చే ఆర్మీ,కేంద్ర ప్రభుత్వ,రైల్వే డిపార్ట్మెంట్లో మరియు ఇతర రాష్ట్ర ప్రభుత్వఉద్యోగ అవకాశాల గురించి క్యాడేట్లకు వివరించారు. ఈ సందర్భంలో మేజర్ రేవతి ప్రభాకరన్ మాట్లాడుతూ పింగిళి కళాశాల ఎన్సిసి క్యాడెట్లు మిగతా క్యాడేట్ల కన్నా శిక్షణలో ఎంతో ముందున్నారని మెరుగైన ప్రతిభ కనబరిచారని కళాశాల అందిస్తున్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అమ్మాయిలు స్వశక్తితో ఎదగాలని సూచించారు.

విద్యార్థులను ఉద్దేశించి వారి ప్రతిభ పట్ల ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ కళాశాల ప్రిన్సిపల్ చంద్రమౌళి మాట్లాడుతూ కళాశాల లో ఎన్సిసి ప్రారంభించిన మూడు సంవత్సరాలలో మహిళ ఎన్సిసి క్యాడేట్లు ఎంతో శిక్షణ పొంది అన్ని రంగాలలో ముందుండి కళాశాలకు పేరు ప్రతిష్టలను తీసుకువస్తున్నారని ఇకముందు కూడా సమాజ నిర్మాణం కొరకు ముందుండాలని కోరారు. కళాశాల ఏంటి డ్రగ్ కమిటీ కన్వీనర్, కళాశాల ఎన్సిసి కేర్ టేకర్ డాక్టర్ బండారి సువర్ణ మాట్లాడుతూ కళాశాలలో ఎన్సిసి ప్రారంభించినప్పటినుంచి ఇప్పటివరకు జరిగిన అన్ని శిక్షణ మరియు క్యాంపు వివరాలను తెలిపారు. ఎన్సిసి క్యాడేట్ల సహాయంతో నేటి ఆధునిక పోకడలు ఉన్న ఈ సమాజంలోని యువతను పట్టిపీడిస్తున్న మాదకద్రవ్య సమస్యను నిర్మూలించడంలో తోడ్పాటు అందిస్తామని తెలిపారు.

ఇందుకుగాను కళాశాల విద్యార్థినీలు అందరినీ కలుపుకొని మాదక ద్రవ్యాల నిర్మూలనకోసం ప్రజలను, యువతను చైతన్య పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని, ఐక్యఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ రేణుక, డాక్టర్ కల్పన, పి.డి సుజాత ,రమేష్ ,రఫీ ,వినయ్, ఎన్సిసి సీనియర్ అండర్ ఆఫీసర్ అవంతి,జూనియర్ ఆఫీసర్ అవంతి, దివ్యశ్రీ మరియు అందరూ ఎన్సిసి క్యాడెట్లు పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఒక్కరూ పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

**బిస్మారాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రాజ్ కుమార్ రెడ్డి**



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 11(ప్రుదయం ప్రతినిధి) ప్రతిఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు నాడు మహాత్మా జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని, ఆయన చేసిన సేవలను నేటితరం యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. సంఘ సంస్కర్త, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎల్బీనగర్ చౌరస్తాలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదే విధంగా పూలే విగ్రహం పక్కనే ఉన్న తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్, తెలంగాణ మలిదశ ఉద్యమ అమరుడు శ్రీకాంతాచారి విగ్రహాలకు రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని భావించి అందరిలో అక్షరాస్యతను పెంపొందించేందుకు తన సతీమణి సావిత్రి భాయి పూలేతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అదే విధంగా బడుగు, బలహీన వర్గాల బలోపేతానికి ఎంతో శ్రమించారని పేర్కొన్నారు. యువత మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు నడుం బిగించాలని సూచించారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా తమ ఫౌండేషన్ పని చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, వడ్య చిరంజీవి, ఆదిరాల రమేష్, తీగల శ్రీనివాస్, అల్తాఫ్, రవికుమార్, మహేష్ యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీమంతాలు.

**గర్భిణీ స్త్రీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి.**

**ఘనంగా పోషణ మహొత్సవాలు.**

**అంగన్వాడి సూపర్వైజర్ మాధవి.**



ఖానాపురం ఏప్రిల్ 11 ప్రుదయం ప్రతినిధి.గర్భిణీ స్త్రీలు బాలింతలు ప్రతిరోజు పౌష్టికాహారం తీసుకోవాలని గర్భిణీ స్త్రీలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంగరంగ వైభవంగా శ్రీమంతాలు నిర్వహించినట్లు అంగన్వాడి సూపర్వైజర్ మాధవి తెలిపారు. మండలంలోని మంగళవారిపేట సెక్టార్ పరిధిలోని బుధరావుపేట గ్రామంలో అంగన్వాడి-5 కేంద్రంలోని గర్భిణీ స్త్రీలకు బాలింతలు ప్రతిరోజు తీసుకునే పౌష్టికాహారంపై పలు విషయాలపై అవగాహన కల్పించి అనంతరం ఆయా అంగన్వాడి కేంద్రాల అంగన్వాడి టీచర్లతో కలిసి గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అంగరంగ వైభవంగా శ్రీమంత్రాలు నిర్వహించినట్లు తెలుపుతూ ఈనెల 22 వరకు పోషణ మహొత్సవాలను ఆయా అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్నట్లు అంగన్వాడి సూపర్వైజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పొడుపుగంటి సునీత, రాగం రాణి, ఆయ స్వరూప, ఏఎన్ఎం జ్యోతి, ఆశా వర్కర్ జ్యోతి, గర్భిణీ స్త్రీలు బాలింతలు మమత, చందన, కళ్యాణి, రాణి, అంజుమ, సంధ్య, నజీమా, సుప్రజా, సుజాత, జామిని తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భూనిలా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద విద్యుత్ సమస్య పరిష్కారం.

**విద్యుత్ అధికారులకు ఆలయ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు.**

**ఆలయ చైర్మన్ మహాలక్ష్మి వెంకటనర్సయ్య.**



ఖానాపురం ఏప్రిల్ 11 ప్రుదయం ప్రతినిధి. మండలంలోని బుధరావుపేట గ్రామంలోని శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయం పరిధిలోని విద్యుత్ సమస్యను ఆలయ కమిటీ సూచన మేరకు వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి విద్యుత్ సమస్యను పరిష్కారం చేయడంతో విద్యుత్ అధికారులకు సిబ్బందికి ఆలయ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న ఆలయ చైర్మన్ మహాలక్ష్మి వెంకటనరసయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు గిరగాని నర్సయ్య, కార్యదర్శి ఏనుగుతల వెంకటనారాయణ, సహాయ కార్యదర్శి చెడుపాక ఉపేందర్, కోశాధికారి మల్యాల మధుకర్ రావు ఆలయ అర్చకుడు వేణు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య అకాడమీ, ఇన్ఫినిటీ లెర్న్ 'ఆత్రేయ' ప్రారంభం

హైదరాబాద్, ఏప్రిల్ 2025: ఇండియాలో ఫలితాల ఆధారిత అభ్యాసాన్ని పెద్ద ఎత్తున అందిస్తున్న ఏకైక హైబ్రిడ్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్ ఇన్ఫినిటీ లెర్న్, శ్రీ చైతన్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక నీట్ కోర్సు 'ఆత్రేయ'ను ప్రారంభించాయి. ఇది డిజిటల్ టూల్స్‌తో పాటు రియల్ టైమ్ పనితీరు ట్రాకింగ్‌ను సమగ్రంగా అందిస్తుంది. నీట్ అభ్యర్థులకు ఎక్కువగా సవాలుగా నిలిచేది ఫిజిక్స్. దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెడుతుంది. ఈ కోర్సులోని ప్రత్యేకత ఏమిటంటే, పీ2సీబీజెడ్ ద్వారా ఫిజిక్స్ సెషన్లను రెట్టింపు చేస్తుంది. విద్యార్థులలో కాన్సెప్ట్ బలాన్ని పెంచి నీట్ లో టాప్ ర్యాంకుల కోసం అవసరమైన శక్తిని అందిస్తుంది.

గత కొన్ని సంవత్సరాల్లో నీట్-యూజీకు దరఖాస్తుదారుల సంఖ్య స్థిరంగా పెరుగుతుంది. 2020లో 15 లక్షల రిజిస్ట్రేషన్ల నుంచి 2024లో 24 లక్షలకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. గత దశాబ్దంలో శ్రీ చైతన్య అకాడమీ ఒక లక్షకు పైగా డాక్టర్లను తయారు చేసింది. ఆత్రేయలో విద్యార్థుల ప్రదర్శనను రియల్ టైమ్‌లో విశ్లేషణ జరుగుతుంది. విద్యార్థులు ఎదుర్కొంటున్న జ్ఞాన లోపాలను గుర్తించి, వారికి సరిపోయే కస్టమైజ్డ్ అభ్యాస పథకాలను సూచించడంలో టెక్నాలజీ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ సందర్భంగా ఇన్ఫినిటీ లెర్న్ సహ వ్యవస్థాపకురాలు, శ్రీ చైతన్య గ్రూప్ సీఈఓ, డైరెక్టర్ శ్రీమతి సుష్మ బొప్పన మాట్లాడుతూ 'ఆత్రేయ ద్వారా నీట్ కోచింగ్‌ను కొత్త దిశలో తీసుకెళ్లాం. వ్యక్తిగత గైడెన్స్‌కు ఆధునిక ఏఐ టెక్నాలజీని మిళితం చేయడం ద్వారా విద్యార్థుల అభ్యాసాన్ని విప్లవాత్మకంగా మార్చుతున్నాం. మా ఏఐ ప్లాట్‌ఫామ్‌లోని రియల్ టైమ్ అనలిటిక్స్, టాప్ నీట్ ఫ్యాకల్టీతో విద్యార్థుల ప్రగతికి తక్షణ పరిష్కారాలు అందించగలుగుతున్నాం. ఇది వారి ఎంబీబీఎస్ కలను నిజం చేయడంలో సహాయపడుతుంది. ఈ సందర్భంగా ఇన్ఫినిటీ లెర్న్ (శ్రీ చైతన్య) వ్యవస్థాపక సీఈఓ ఉజ్వల్ సింగ్ మాట్లాడుతూ 'అభ్యాసం అనేది ఒక ప్రయాణం. మా మంత్రవాక్యం 'బచ్చా సీఖా కి నహీ' ఆధారంగా ఆ ప్రయాణాన్ని స్పష్టంగా సాగించేందుకు అవసరమైన సాధనాలను విద్యార్థులకు అందిస్తున్నాం. టాప్ కాలేజీల్లో అడ్మిషన్లలో సాధించడమే మా లక్ష్యం. అందుకు అనుగుణంగా ప్రతి అభ్యర్థిని శక్తివంతం చేయడమే మా మిషన్. ముఖ్యంగా విద్యార్థులు బలహీనంగా ఉన్న అంశాలను దృఢంగా చేయడంపై దృష్టి పెడుతున్నాం. ఇతర సబ్జెక్టుల్లోనూ కెమిస్ట్రీ, బోటనీ, జూవాలజీ అగ్రస్థాయిలో నిలవగలుగుతున్నారని' తెలిపారు.

ప్రారంభ కార్యక్రమాన్ని వీక్షించడానికి క్లిక్ చేయండి: https://www.youtube.com/live/nuKobA5oHr

# ఆదర్శప్రాయుడు మహాత్మ జ్యోతిబాపూలే

**మడుపల్లి గోపాలరావు**

**సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి**



మధిర ఏప్రిల్ 11 (ప్రుదయం ప్రతినిధి) అమరజీవి ఆదర్శప్రాయుడు మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా మధిర సిపిఎం పార్టీ కార్యాలయంలో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ సమాజాన్ని అభ్యుదయం వైపు నడిపించాలంటే విద్య ఆయుధం గా పనిచేస్తుందన్నారు. విద్యను క్రింది కులాలకు అందించుటకు యనలేని కృషి చేశారని తెలిపారు. సామాజిక అసమానతలు రూపుమాపటానికి ఉద్యమించారు. వారి స్ఫూర్తితో యువత పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, మందా సైదులు, పట్టణ కార్యదర్శి పడకంటి మురళి పాపినేని రామ నరసయ్య, తేలపోలు రాధాకృష్ణ, మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్రరావు, వడ్రానపు మధు,షేక్ ఉద్దండు సాహెబ్ ఎలిజాల గోపి తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

జడ్చర్ల, ఏప్రిల్10ప్రుదయం ప్రతినిధి): జడ్చర్ల పట్టణంలోని ఉమెన్స్ డెవలప్మెంట్ సొసైటీ కార్యాలయంలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి అధ్యక్షురాలు బాలమణీ సొసైటీ సభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు బాలమణీ మాట్లాడుతూ సామాజిక అసమానతలను తొలగించడానికి కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మహిళలు, గోనెల రాధాకృష్ణ, గోపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

నల్లగొండ,ఏప్రిల్10ప్రుదయం ప్రతినిధి): విద్య, మహిళల బలోపేతానికి మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి అపూర్వమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతిని పురస్కరించుకుని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన పూలే జయంతి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ జ్యోతిబాపూలే సాధించిన ఘనత దేశానికి మార్గదర్శకమైందని అన్నారు.

# అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే ఎంతటివారైనా చర్యలు తప్పవు

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



బెల్లంపల్లి, ఎప్రిల్11 (ప్రుదయం ప్రతినిధి) రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం తాండూర్ సర్కిల్ పరిధిలోని మాదారం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్ పరిసరాలు పరిశీలించి, సిబ్బంది తో మాట్లాడారు సర్కిల్ పరిధిలోని గ్రామాలు శాంతి భద్రతలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు వస్తాయనే వివరాలను తాండూర్ సిఐ కుమారస్వామిని అడిగి తెలుసుకున్నారు. సర్కిల్ పరిధిలోని తాండూర్, మాదారం, భీమిని ,కన్నెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాలు ,అక్రమ ఇసుక రవాణా ,అసాంఘిక కార్యక్రమాల పట్ల ఎవరిని ఉపేక్షించకుండ ఎంతటి వారినైనా వదిలిపెట్టకుండా శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మావోయిస్టు ప్రభావిత గ్రామాల పైన పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అసాంఘిక శక్తులకు తావివ్వొద్దని అక్కడి గిరిజనుల పట్ల మమేకమై ఫ్రెండ్లీ పోలీసుల కలిసి ఉండే విధంగా సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి చుట్టుపక్కల పరిసరాల వాతావరణాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

# మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేసిన వ్యక్తి డా.హిప్నోకమలాకర్

## మానసిక వైద్య నిపుణులు డాక్టర్.రవ్వ హరి కుమార్





హైదరాబాద్,ఏప్రిల్11(వృదయం పతినిధి): మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేసిన వ్యక్తి డా.హిప్నోకమలాకర్ అని మానసిక వైద్య నిపుణులు డాక్టర్.రవ్వ హరి కుమార్ అన్నారు. ఏప్రిల్ 10వ తేదీన డా.హిప్నో కమలాకర్ జయంతి వేడుకలను ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా , నవభారత లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిక్కడపల్లి సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ కాలేజీ హాస్టల్లో అమ్మాయిలు మూఢనమ్మకాలు పై పోటీలు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఆయన మాట్లాడుతూ మానవ మనస్సు సరికొత్త ఆవిష్కరణలకూ, విజ్ఞానానికి బీజమని చెప్పారు. కానీ కొన్ని మూఢనమ్మకాలు మాత్రం ఈ ఎదుగుదలకు అడుగడుగునా అడ్డు తగులుతున్నాయి ఆవేదన వ్యక్తంచేశారు. తప్పుడు నమ్మకాలను కూల్చి, సైన్సు, తర్క, విజ్ఞానం పట్ల ప్రజల్లో అవగాహన పెంచడానికి జీవితాన్ని అంకితమిచ్చిన వ్యక్తి డా. హిప్నో కమలాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తకాలు, స్నాక్స్, అన్నదానము డా.హరి కుమార్, జి.కృష్ణవేణి, సంఘం తెలంగాణా అధ్యక్షుడు సాగర్ల రఘు, రమణా, లయన్ జయశ్రీ, వసతి గృహం హెడ్ ఎ.అనసుయా పంచడం జరిగింది. సంఘం తెలంగాణా అధ్యక్షుడు సాగర్ల రఘు మాట్లాడుతూ మూఢనమ్మకాలకు బాలికా కుండా విజ్ఞానాన్ని వెలిగించాలని తపనపడిన వ్యక్తి కమలాకర్ అన్నారు. లయన్ జి.కృష్ణ వేణి మాట్లాడుతూ మూఢనమ్మకాలు, సమాజాభివృద్ధికి అవరోధ మౌఢ్యమని,వ్యక్తిత్వ వికాసానికి ఆటంకాలని తెలియజేసిన వ్యక్తి కమలాకర్ అన్నారు. డా.హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ ప్రశ్నించడం, పరిశీలించడం, పరీక్షించడం లేని వ్యక్తి అంధవిశ్వాసాలకి బలవుతాడని తెలిపారు .ఏ విషయాన్నయినా శాస్త్రీయ ధృక్పథంలో ఆలోచించాలని సూచించారు. అప్పుడే వ్యక్తిత్వ వికాసం, సమాజ ప్రగతి సాధ్యమని నిరూపించిన డా. హిప్నోకమలాకర్ ఎంతో అభినందనీయుడని చెప్పారు.చదువుకున్న వాళ్ళే మూఢంగా నమ్మేయడంతో సామాన్యవ్యక్తి ఇక ఏమాత్రం ప్రశ్నించకుండా వాటిని అనుసరించడం జరుగుతుందన్నారు . ప్రజలలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించిన కొద్దీ మూఢనమ్మకాలు తొలగిపోతాయన్నారు.

అడ్వకేట్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మూఢనమ్మకాలని ఖండించాలంటే గుండెధైర్యం ఉండాలి. విజ్ఞాన విషయాలని వివరించి, శాస్త్రీయ దృక్పధం కలిగించే నేర్పు ఉండాలి. అంతకంటే ఆ వ్యక్తిలో అంకిత భావం ఉండాలి. శాస్త్రీయ పంథాలో ముందుకు సాగుతూండాలి. మౌఢ్యానికి ఎక్కడా తల వంచకుండా ఉండాలి. డా. హిప్నో కమలాకర్ అటువంటి వ్యక్తి కావటం వల్లే 20,000 వెల హిప్నాటిజం ప్రోగ్రామ్స్, 100 పుస్తకాలు రాయడం ఆయనకే సాధ్యమైందన్నారు.నిజాన్ని నిర్భయంగా చెప్పేవారు న్నారు. విద్యార్థులు తార్కిక ఆలోచన, సైన్సు పట్ల ప్రేమ కలిగే విధంగా ఈ అవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరమైనవన్నారు. "మూఢనమ్మకాలు తొలగితే విద్యార్థులు అభివృద్ధి వైపు పయనిస్తారన్నారు.

# చరిత్రను చర్చించకపోతే బానిసత్వంలోనే మన బతుకులు

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




జయశంకర్ భూపాలపల్లి(మంథని) ఏప్రిల్ 11(వృదయం ప్రతినిధి)మహనీయుల చరిత్రను తెలుసుకోని చర్చించకపోతే బానిసత్వంలోనే మన బతుకులు ఉంటాయి అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు సామాజిక సాంఘీక విప్లవకారుడు జ్యోతీరావు పూలే జయంతి సందర్బంగా శుక్రవారం మంథని పట్టణంలో పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం మహనీయుల దీక్షను స్థానిక నాయకులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల చరిత్రను ఇంకా తెలుసుకోవడంతో పాటు సమాజానికి కూడా తెలియజేసేలా మహనీయుల స్ఫూర్తి దీక్షను తీసుకున్నానన్నారు. మహనీయుల స్ఫూర్తి దీక్షను ఈ నెల 14న అంబేద్కర్ జయంతి వరకు కొనసాగిస్తామని, ఈ దీక్ష సందర్భంగా ప్రత్యేక డ్రెస్ కోడ్‌లోనే ఉంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. గత ఏడాది 15మందితో ప్రారంభమైన దీక్ష ఈసారి రెట్టింపు స్థాయిలో దీక్షాపరులు దీక్ష చేపట్టారని, వచ్చే ఏడాదికి మరింతగా పెరుగుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో అక్షర జ్ఞానానికి దూరంగా ఉంచబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సమాజానికి విద్యాదానం చేసిన గొప్ప వ్యక్తి మహాత్మా పూలే అని వివరించారు. తన తుది శ్వాస విడిచే వరకు అణగారిన వర్గాల కోసమే ఆలోచన చేశాడని, చివరకు తనకు పిల్లలు వద్దని, దేశంలోని పిల్లలందరూ తన పిల్లలని బావించి తన బార్య సావిత్రీబాయికి పిల్లలు పుట్టకుండా పసరు మందు తాగించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. అట్టడుగు వర్గాల కోసం పూలే తన కుటుంబాన్ని త్యాగం చేస్తే డాక్టర్ బీఆర్. అంబేద్కర్ తన కుమారుడు చనిపోయాడని తెలిసినా సమాజం కోసం వాదించాడని, అలాంటి మహనీయుల త్యాగాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, చాకలి ఐలమ్మ, కోమురం బీం, జగ్జీవన్‌రాం లాంటి మహనీయుల చరిత్రను తెలుసుకుని చర్చించుకోకపోతే ఇంకా బానిసత్వంలోనే మన బతుకులు ఉంటాయని, బహుజన బిడ్డలకు ఎలాంటి అవకాశాలు రావని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో ఇంకా పందులు కూడా ఉండలేని గుడిసెల్లో పేదలు ఉంటున్నారంటే అందుకు కారణం ఇక్కడి పాలకులేనని, తనలాంటి వారు బంగ్లాల్లో ఉన్నా ఇంకా 99శాతం పేదలు పూరిగుడిసెల్లోనే ఉండటానికి వారే కారణమని ఆయన అన్నారు. మహనీయులను మనం అర్థం చేసుకోకపోవడం, పాలకుల పరిపాలనను తెలుసుకోకపోవడం మూలంగానే అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని అన్నారు. ఈ మట్టిలో పుట్టిన ప్రతి వ్యక్తికి ఓటు ఉండాలని గొప్పగా ఆలోచన చేసిన అంబేద్కర్ ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్పించినా ప్రయోజనం లేకుండా పోయిందని, ఎన్నికలు వస్తే నోట్ల సంచులతో వచ్చి ఓట్లు దండుకుని పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు తెలంగాణ కోసం కేసీఆర్ పోరాటం మొదలు పెట్టి రాష్ట్రాన్ని ఎలా సాధించుకున్నారో అదే తరహాలో నియోజకవర్గంలో చరిత్రను సృష్టించే చరిత్రకారులు తయారు కావాలన్నారు. ఈనాడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పాలన, ప్రజాపాలన అంటూ మహనీయుల మాసంలో పోలీస్‌యాక్ట్‌ను అమలు చేస్తోందన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాల్సి ఉండగా ఉత్సవాలను జరుపుకోకుండా అణిచివేసేలా ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఆనాడు పోలీసులు కేసులు పెడుతున్నారని స్థానిక ఎమ్మెల్యే అనేక ఆరోపణలు చేశారని, గంజాయి పెట్టించే కుట్రలు చేస్తేనే పోలీసులు కేసు పెట్టారనే విషయాన్ని గుర్తించాలన్నారు.కానీ ఈనాడు తమ ఆకలి, హక్కుల కోసం శాంతి యుతంగా రోడ్లపైకి వచ్చి మాట్లాడితేనే కేసులు పెడుతున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగం చేతిలో పట్టుకుని దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ అసలు రాజ్యాంగంలో ఏం ఉందో చెప్పడం లేదని, ఇక్కడ మాత్రం స్థానిక ఎమ్మెల్యే రాజ్యాంగం అనుసరించకుండా తమపై కేసులు పెట్టిస్తున్నాడని ఆయన ఆరోపించారు. మహనీయుల మాసంలో ఉత్సవాలు జరుపుకోకుండా పోలీస్ యాక్ట్ పెట్టడం ప్రజాస్వామ్యానికే చీకటి అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి పరిస్థితులు ఉండేవో అవే పరిస్థితులు మళ్లీ వచ్చాయని, ఆంక్షలతో పరిపాలన చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా పోరాటం చేస్తుంటే తమ గొంతునొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని, ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గురించి తెలియకుండా పాలన చేస్తున్నారని, రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి, మంథనిలో స్థానిక ఎమ్మెల్యే దోపిడి పాలన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సంవిదాన్ బచావ్ అంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ మంథనిలో జరుగుతున్న తీరుపై స్పందించాలని, ఇక్కడ సంవిదాన్ ద్వంసం అయిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రజల ఆకలి తీర్చడం కోసం అంబేద్కర్ అందించిన ఓటు విలువ తెలిపేందుకు తుదిశ్వాస వరకు తన పోరాటం కొనసాగుతుందన్నారు. మహనీయుల దీక్ష స్వీకరించిన దీక్షాపరులు గ్రామగ్రామాన వెళ్లి మహనీయుల ఆశయాలు, ఆలోచన విధానాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని, డ్రెస్ కోడ్‌తో గడపగడపకు వెళ్లి మహనీయుల చరిత్రను చాటి చెప్పాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన వదులు పుట్ట మధు అభిమానులు బిఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అకాల వర్షం గాలి దుమారంతో బాస్మతి, ఆడ మగ పంట పొలాల రైతులకు అపార నష్టం.

**నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి.**

**పలువురి రైతుల ఆవేదన.**







ఖానాపుం ఏప్రిల్ 11 వృదయం ప్రతినిధి.మండలంలోని మనుబోతులగడ్డ గ్రామంతోపాటు మండల వ్యాప్తంగా 21 గ్రామ పంచాయతీల పరిధిలోని గత మూడు నాలుగు రోజులు క్రితం కురిసిన అకాల వర్షం గాలి దుమారంతో బాస్మతి వేసిన పంట పొలాలతో పాటు ఆడ మగ, సన్న వరి ధాన్యం రైతుల పంట పొలాలు మొత్తం నేలభారీ మరికొన్ని పంట పొలాల పొట్టలు పగిలి తాలుగా మారి రైతులకు తీవ్ర నష్టం వాటిలినట్లు పలువురు రైతులు తేజావత్ ఈరియా, బాలు, భిటియ, హరి, రాములు, స్వామియ, దేవేందర్, నరసింహ తదితర రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి నష్టపోయిన ప్రతి రైతు పంట పొలాలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపించి ప్రభుత్వం మానవతా దృక్పథంతో స్పందించి తక్షణమే నష్టపోయిన రైతుల నివేదికల ఆధారంగా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు సుమారుగా 25 వేల పైకి అందించి ప్రభుత్వం ఆదుకోవాలని నష్టపోయిన రైతాంగం ప్రభుత్వాన్ని ముక్తకంఠంతో కోరుతున్నారు.

## మండి బిర్యాని సెంటర్ ను ప్రారంభించిన మాజీ మంత్రి

ములుగు, ఏప్రిల్10వృదయం ప్రతినిధి):పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బానోతు మహేందర్ నాయక్ ఏర్పాటు చేసిన నూతన సెంట్రల్ బిర్యాని అండ్ మండి బిర్యాని సెంటర్ ను శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, మండల నాయకులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే జయంతి!



హనుమకొండ, ఏప్రిల్ 11(వృదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో జ్యోతిరావు పూలే 198వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటుబడిన వ్యక్తి అని విద్య ద్వారానే సమాజం అభివృద్ధి చెందుతుందని భావించి సమాజంలో విద్యాభివృద్ధిని పెంపొందించడానికి ఎనలేని కృషి చేసిన వ్యక్తి జ్యోతిరావు పూలే అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు , బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్లవల్లిలో గ్రామస్తులను అడ్డుకున్న పోలీసులు

పటాన్‌చెరు, ఏఏప్రిల్10వృదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపాలిటీ నల్లవల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం ఉద్రిక్తత నెలకొంది. ప్యారా నగర్ డంపు యార్డ్ కి వ్యతిరేకంగా గుమ్మడిదల తహశీల్దార్ కి వినతిపత్రం ఇవ్వడానికి వస్తున్న నల్లవల్లి, కొత్తపల్లి గ్రామస్తులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఒక్కసారిగా పోలీసులు గ్రామస్తుల మధ్య వాగ్వాదం నెలకొంది. డంపింగ్ యార్డ్ వద్దంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# బెజ్జూర్ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి.

బెజ్జూర్ ఏప్రిల్ 11 (వృదయం ప్రతినిధి ) బెజ్జూర్ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను బిజెపి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాడి తిరుపతి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, మాజీ సర్పంచ్ గూడ రాకేష్ ,సామల తిరుపతి, జాడి దిగంబర్, మేస్రం రాజారాం, సీడం సంతోష్ ,బెనికి శ్యాంసుందర్, టాకిరే శంకర్, తలండి మోహన్, తంగడపల్లి నీలేష్ , తదితరులు పాల్గొన్నారు.


# నల్లవల్లిలో గ్రామస్తులను అడ్డుకున్న పోలీసులు


సంగారెడ్డి, ఏప్రిల్10వృదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం గుమ్మడిదల మున్సిపాలిటీ నల్లవల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం ఉద్రిక్తత నెలకొంది. ప్యారా నగర్ డంపు యార్డ్ కి వ్యతిరేకంగా గుమ్మడిదల తహశీల్దార్ కి వినతిపత్రం ఇవ్వడానికి వస్తున్న నల్లవల్లి, కొత్తపల్లి గ్రామస్తులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఒక్కసారిగా పోలీసులు గ్రామస్తుల మధ్య వాగ్వాదం నెలకొంది. డంపింగ్ యార్డ్ వద్దంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పూలేకు ఘన నివాళి

మునుగోడు, ఏప్రిల్10వృదయం ప్రతినిధి): భారతీయ సామాజిక విప్లవ సంస్కరణ ఉద్యమంలో మహాత్మా జ్యోతిరావు పూలే ఒక ప్రకాశవంతమైన ధ్రువతార అని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పూలే 198వ జయంతిని పురస్కరించుకుని దేవరకొండ గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్య, నరేందర్, రాజేష్, డాక్టర్ పి. జే సామ్సన్, శ్రీను, రుక్మారెడ్డి, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిబాపూలే సేవలు సమాజానికి మార్గదర్శకం

కొల్లాపూర్, ఏప్రిల్10వృదయం ప్రతినిధి): నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ లో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి శుక్రవారం జ్యోతిబాపూలే చిత్రపటానికి కి పూలమాలవేసి నివాళులర్పించారు. దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబాపూలే అని కొనియాడారు. సత్యమేవ జయతే నినాదంతో సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడిన మహనీయుడన్నారు.

# ఎవెన్యూ సూపర్ మార్ట్ నిర్మాణ పనులు వెంటనే నిలిపి వేయాలి

- ఆదేశించిన తుర్కయంజల్ మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్‌రెడ్డి
- హెచ్‌ఎండిఏ నుంచి వచ్చిన అనుమతుల వివరాలు ఇవ్వాలని ఆదేశించిన కమిషనర్
- సూపర్ మార్టు ఎవెన్యూ నిర్మాణానికి సంబంధించిన సమాచారం లేదన్న కమిషనర్ అమరేందర్‌రెడ్డి



తుర్కయంజల్ మున్సిపాలిటీ కమిషనర్ కే. అమరేందర్‌రెడ్డి



స్తానిక మున్సిపాలిటీకి సమాచారం ఇవ్వకుండానే బెస్మెంట్ పనులు నిర్వహిస్తున్న దృశ్యం

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11 వృదయం ప్రతినిధి : రంగారెడ్డి జిల్లా పరిధిలోని తుర్కయంజల్ మున్సిపాలిటీలోని మన్నెగూడ లోని నూతనంగా నిర్మిస్తున్న సూపర్ మార్ట్ బిల్డింగ్ నిర్మాణ పనులను వెంటనే నిలిపి వేయాలని నిర్మాణానికి సంబంధించిన హెచ్‌ఎండిఏ అనుమతులు పూర్తి వివరాలను ఇవ్వాలని తుర్కయంజల్ మున్సిపాలిటీ కమిషనర్ అమరేందర్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం రోజు తుర్కయంజల్ మున్సిపాలిటీ కమిషనర్ కే. అమరేందర్‌రెడ్డి వృదయంపత్రికతో మాట్లాడారు. ఎవెన్యూ సూపర్ మార్ట్ నిర్మాణం కోసం హెచ్‌ఎండిఏ నుండి అనుమతులు తీసుకోవాలని అనుమతులు వస్తేనే నిర్మాణం పనులు చేపట్టాలని లేకుంటే నిర్మాణ పనులు నిలిపి వేయాలని ఆదేశించారు. ఎవెన్యూ సూపర్ మార్ట్ పేరు మీద డి మార్ట్ పెట్టడానికి బిల్డింగ్ నిర్మాణ పనులలో బెస్మెంట్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. స్తానిక తుర్కయంజల్ మున్సిపాలిటీలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే యజమాన్యం పనులు నిర్వహిస్తున్నారు. ఈ పనులను వెంటనే నిలిపి వేయాలని ఆదేశాలు జారీ చేసిన నిర్మాణ పనులు ఆపకుండా జరుపడం గమన్హారం.

# వృదయం వార్తకు స్పందన

## ఎవెన్యూ సూపర్ మార్ట్ వెంచర్‌లో అక్రమంగా తరలిస్తున్న మట్టి టిప్పర్‌ను పట్టుకున్న ఆదిభట్ల పోలీసులు



అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్లను పరిశీలిస్తున్న ఆదిభట్ల కానిస్టేబుల్ శ్రీనివాస్

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 11 వృదయం ప్రతినిధి : శుక్రవారం వృదయం పత్రికలో ఎవెన్యూ వెంచర్‌లో అక్రమంగా మట్టి తరలింపు అన్న వార్తకు ఆదిభట్ల సిఐ రాఘువేందర్‌రెడ్డి స్పందించారు. ఎవెన్యూ సూపర్ మార్ట్ సెల్లార్‌లో అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకొని ఆదిభట్ల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ శ్రీనివాస్ అక్రమంగా మట్టిని తరలిస్తున్న నెహ్రూ అనే వ్యక్తి వాగ్వాదానికి దిగారు. అయిన అక్రమంగా మట్టిని తరలిస్తున్న టి ప్పర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మైనింగ్ అనుమతులు మార్చి 31 నాటికి అయిపోయిన అప్పటి నుండి ఇప్పటి వరకు సుమారుగా 1500 టిప్పర్లు మట్టిని తరలించినట్లు అంచనా వేస్తున్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

రామగుండం, ఏప్రిల్10వృదయం ప్రతినిధి):రామగుండం కార్పొరేషన్ పరిధిలో శుక్రవారం మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ హాజరై విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన, వర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి

జనగామ, ఏప్రిల్10వృదయం ప్రతినిధి): బడుగు బలహీనవర్గాల స్త్రీ చైతన్య విద్యా అభ్యాస విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతోత్సవ కార్యక్రమం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షుడు ధరావ సురేష్ నాయక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# వడ్లకొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన చిట్టి దేవేందర్ రెడ్డి



కొండపాక ఏప్రిల్11(వుదయం ప్రతినిధి): వరికోతలు సాగుతున్న సమయంలో వరి దాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన సూచన మేరకు మండల వ్యాప్తంగా పాక్స్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నారు డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి. ఇందులో భాగంగా శుక్రవారం రోజు వెలికట్ట లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా రైతులకు మద్దతు ధర చెల్లించి ప్రతి రైతు యొక్క చివరి గింజ వరకు కొనే బాధ్యత మాదే అన్నారు. కాబట్టి రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోవద్దన్నారు, వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు ,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వానరి లింగారావు,ఏఈఓ రమ్య శ్రీ, అధ్యక్షులు పెరుగు తిరుపతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు నరేందర్ రావు,శ్రీనివాస్ ,సిద్దులు ప్రభాస్, కోడెల గిరి, కందూరి ఐలయ్య , హమాలీ సంఘం కార్మికులు ,గ్రామ ప్రజలు, శ్రీనివాస్, నరేందర్, వేంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి: సిపిఎం




మధిర ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు పెంచి ప్రజలపై మరింత భారాన్ని కేంద్ర ప్రభుత్వం మోపిందని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని నిరసిస్తూ స్థానిక తెలంగాణ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు సామాన్యపై భారం పడుతుందని ఒకవైపు ఉపాధి అవకాశాలు దెబ్బతిని కొనుగోలు శక్తి పడిపోయి ప్రజలు ఇబ్బందులలో ఉంటే ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం ప్రజలపై భారాల మోపటం సిగ్గుచేటని విమర్శించారు. కాకుల్ని గద్దలను కొట్టినట్లుగా పేదల పో ట్టగొట్టే కార్పొరేట్లకు బొజ్జ నింపుతున్నారని అందుకే గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతున్నారని ఆరోపించారు. అంతర్జాతీయగా ముడి చమురు తగ్గితే పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గాలని కానీ దానికి భిన్నంగా ధరలు పెంచుతున్నారని ఆరోపించారు. గ్యాస్ ధరల పెంచడమే కాకుండా ప్రజలకు ఇస్తున్న సబ్సిడీ కూడా తగ్గించారని ఆయన ఆరోపించారు కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రాయ తీలిస్తూ రాష్ట్రంలో నియోజకవర్గ సంవత్సరానికి 400 కోట్లు భారం మోపుతున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం ఆయాంలో నిత్యవసర సరుకులు ధరలు ఆకాశం అందుతున్నాయని అదనంగా గ్యాస్ ధరలు కూడా పెంచితే ప్రజలపై భారాన్ని మోపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ ధరలు పెంచడం వలన సబ్సిడీ ఇస్తున్నరాష్ట్ర ప్రభుత్వాలకు కూడా భారమేనని అందుకని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాలను కలుపుకొని గ్యాస్ ధరలో పెరుగుదలకు నిరసనగా కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్పు చేస్తుందని 12 గంటల పని విధానాన్ని మార్చాలని చూస్తుందన్నారు. హమాలీ బోర్డ్ మరింత మెరుగుపరచాలని,వెల్ఫేర్ బోర్డులకు బడ్జెట్ కేటాయించాలని గ్యాస్ ధరలతో పాటు పెట్రోల్ డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు,పట్టణ మండల కార్యదర్శిలు పడకంటి మురళి, మందా సైదులు, నాయకులు పాపినేని రామ నర్సయ్య, తేలపోలు రాధాకృష్ణ ఓట్ల శంకర్రావు, వి.మధు, గోపి పట్టణ మండల కమిటీ సభ్యులు పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం లబ్దిదారుని ఇంట భోజనం చేసిన ఎమ్మెల్యే జారే



సామన్యుడితో కలిసి మెలగడమే ప్రజాప్రభుత్వం ధ్యేయం.

దమ్మపేట, ఏప్రిల్11(వుదయం ప్రతినిధి): ప్రజాప్రభుత్వంలోని కాంగ్రెస్ సర్కార్ అమలుచేస్తున్న- ఉచిత బస్సు ప్రయాణం- గృహజ్యోతి 200 యూనిట్లు- గ్యాస్ సబ్సిడీ- ఇందిరమ్మ ఇండ్లు- సన్నబియ్యం లాంటి మహోన్నత సంక్షేమ పథకాలను అందుకుంటున్న అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని రాజపురం గ్రామ వాస్తవ్యులైన మెండీ యశోద వైఫ్ ఆఫ్, నాగయ్య అనే ఓ నిరుపేద లబ్ధిదారుని ఇంటికి చేరుకొని వారింట ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యంతో కూడిన భోజనాన్ని స్వీకరించినఅశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు...ప్రజాసేవకులు
జారే ఆదినారాయణ ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం కొలువుదీరిన అతితక్కువకాలంలోనే అద్భుతరీతిలో ప్రజాభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజాధారణ పొందుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజాప్రభుత్వం చేస్తున్న కృషిపట్ల లబ్ధిదారుని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు ఈ కార్యక్రమంలో...సంబధిత మండల అధికారులు, మండల పార్టీ అధ్యక్షులు,పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంఘాల ప్రతినిధులు,యువజన కాంగ్రెస్ నాయకులు, ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు,అభిమానులు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఘనంగా నివాళులు



ధన్వాడ మండల ఏప్రిల్11(వుదయం ప్రతినిధి): కేంద్రంలోని శుక్రవారం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మండల నాయకులు చిట్టెంమాధవ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఆయన పేదల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని ప్రతి ఒక్కరు సమాజంలో అభివృద్ధి చెందాలని పేదరికం నిర్మూలన కోసం ఆయన ఎన్నో ఉద్యమాలు చేశాడని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమానికి నరసింహనాయుడు గోవర్ధన్ గౌడ్ రాఘవేందర్ నరేందర్ తో పాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మహనీయుల జీవితాలు ఆదర్శ ప్రాయం

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**సొంత నిధులతో మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాల ఏర్పాటు..**



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు ఏప్రిల్11(వుదయం ప్రతినిధి): సామాజిక ఉద్యమాలకు మార్గదర్శి, బహుజన చైతన్య దీప్తి, మహిళల విద్య కోసం విశేష కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భవిష్యత్తు తరాలకు వారి ఆశయాలను అందించాలన్న సమన్నత లక్ష్యంతో సొంత నిధులచే పటాన్చెరు పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సమీపంలో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని.. పటాన్చెరువు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 18వ శతాబ్దంలో సమాజంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ఏర్పాటు చేసిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. దేశంలో మహిళా విద్యకు బాధ్యురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. వారి ఆశయాల సాధనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ సపనా దేవ్, కొమరగూడెం వెంకటేష్, నరసింహారెడ్డి, రుద్రారం శంకర్, పృథ్వీరాజ్, అశోక్, ప్రకాష్ రావు, నర్రా బిక్షపతి, శంకర్, కుమార్, నీవర్తిదేవ్, చంద్రశేఖర్, దళిత సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం...

**: కాసాని వీరేష్ ముదిరాజ్**



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11,(వుదయం ప్రతినిధి),మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని బీఆర్ఎస్ భవన్, రాజీవ్ గాంధీ నగర్, నియోజకవర్గం లోని పలు ప్రాంతాలలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్, ఎన్ఎంసి 19వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్ పాల్గొని ఆ మహనీయుడి సేవలను స్మరిస్తూ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగ వివక్షణ జాతి వివక్షణ లేని నవ సమాజ స్థాపనకు పరితపించి అనగారిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన సామాజిక విప్లవకారుడు, నవ సమాజ నిర్మాత, స్త్రీ అక్షరాస్యతకు, కుల-వర్ణ రహిత సమాజానికి పాటుపడిన గొప్ప సంఘసంస్కర్త, బడుగుజనుల అభ్యున్నతికి పోరాటం చేసిన సామాజిక దార్శనికులు మహాత్మా జ్యోతిరావు పూలే అని వారి సేవలు చిరస్మరణీయం అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, చంద్రహస్, రామ్ ప్రసాద్, సయ్యద్ షకీల్, బిఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాసిపేట గని లో భారత సామాజిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిబాపూలే 198 వ జయంతి వేడుకలు



కాసిపేట ఏప్రిల్ 11 (వుదయం విలేకరి)
మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని కాసిపేట గని లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేనేజర్ భూశంకరయ్య హాజరై మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆధునిక భారతీయ నవయుగ వైతాళికుడు. వెనుకబడిన సామాజిక వర్గాలకు చెందిన మాలికులంలో జన్మించి భారతదేశానికి మార్గదర్శనం చేసిన మహనీయులు. ఎందరో పూలే నుండి స్ఫూర్తి పొంది సంఘ సంస్కరణలు చేపట్టారు. సమాజంలో నిరక్షరాస్యత, మూఢ విశ్వాసాలు, ఈస్ట్ ఇండియా కంపెనీ ఇంగ్లాండు వారి వలస పాలన, బ్రాహ్మణాధిక్యత, దురాగతాలు, బాల్య వివాహాలు కొనసాగుతున్న కాలంలో జన్మించి స్వయంకృషితో దేశానికి వెలుగుదివ్వె అయ్యారు అని. మరాఠీలో, ఇంగ్లీషులో చదువుకొని, రెండు భాష లోనూ అనేక రచనలు చేశారు. సామాజిక ఉద్యమకారుడిగా పూలే స్పర్శించని అంశం లేదు. కుటుంబ వ్యవస్థలో కొనసాగుతున్న వివక్షను ప్రశ్నించారు. మనుషులందరూ సమానమేనని అని అన్నారు.
బెల్లంపల్లి బ్రాంచి సెక్రెటరీ దాగం మల్లేష్ మాట్లాడుతూ మనిషిని మనిషిగా చూడని రోజులలో మనుషులకు హక్కులు ఉండాలని ఉద్యమించిన విప్లవ సూరీడు పూలే అని అన్నారు,ఎస్ సి/ఎస్ టీ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి కనుకుల తిరుపతి మాట్లాడుతూ మహనీయులు పూలే జయంతి నీ సింగరేణి యాజమాన్యం,చైర్మన్ బలరాం నాయక్ ,రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేయాలని నిర్ణయించడం శుభపరిణామామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ మీనుగు లక్ష్మీ నారాయణ,ఐ ఎన్టీయూసీ సెంట్రల్ కమిటీ ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మన్ దాస్,ఎస్ సి/ఎస్ టి అసోసియేషన్ మందమర్రి వైస్ ప్రెసిడెంట్ దాసరి సుదర్శన్,బి సి సంక్షేమ సంఘం నాయకులు పార్వతి సురేష్,అరుణ్,టీబిజికేఎస్ పిట్ సెక్రటరీ బైరి శంకర్,సోల్లంకి శ్రీనివాస్,అసిస్టెంట్ ఫిట్ సెక్రెటరీ,రాజేందర్,అరుముళ్ల కృష్ణ,బల్లెం శ్రీనివాస్, అశోక్,సంపత్,పిట్టల శివ కుమార్,డిప్యూటీ మేనేజర్ వెంకటేష్,సంక్షేమ అధికారి మీర్జా గౌస్ జీషాన్,అండర్ మేనేజర్ దిలీప్,సుమన్ రెడ్డి, ఎస్ సి, ఎస్ టి,బిసి అసోసియేషన్ నాయకులు,కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అరుబయట నిదరించేవారు జాగ్రత్త

**ఎస్ఐ గోవర్ధన్**



నల్లబెల్లి, ఏప్రిల్11(వుదయం ప్రతినిధి): రాత్రివేళ ఆరు బయట నిద్రించేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ గోవర్ధన్ అన్నారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశానుసారము మండల ప్రజలకు ఆయన శుక్రవారం తగు సూచనలు చేసారు.వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో చాలామంది కుటుంబాలు ఆరు బయట చల్లటి గాలిలో నిద్రిస్తారనిఈ సమయంలో ఇంటికి తాళం గట్టిగా వేయలన్నారు. విలువైన బంగారు వస్తువులు మహిళలు ఒంటిపై ధరించి ఆరు బయట నిద్రించకూడదనిబంగారు నగలు వస్తువులు జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు.అపరిచిత వ్యక్తులు రాత్రివేళ దొంగతనానికి పాల్పడే అవకాశం ఉందని అలాంటి వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి తగు రక్షణ పొందాలన్నారు.ఇంట్లో బంగారు వెండి వస్తువులతో పాటు డబ్బులను సైతం జాగ్రత్తగా భద్రపరచుకొని ఇంటి తలుపులకు పకడ్బందీగా ఉండే తాళాలు వెయ్యాలన్నారు.ఏలాంటి చిన్న సంఘటనలు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

# చౌడేశ్వరి అమ్మవారు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి బీజేవైఎం బిజెపి నాయకులు



ఊర్కొండ ఏప్రిల్11(వుదయం ప్రతినిధి): ఈరోజు ఊర్కొండ మండలంలోని ముచ్చరపల్లి గ్రామంలో చౌడేశ్వరి అమ్మవారు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి బీజేవైఎం నాయకులు శ్రీకాంత్ మరియు గ్రామ ప్రజలు ఆహ్వాన మేరకు ముఖ్యఅతిథిగా నాగర్ కర్నూల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు వాగుల దాస్ నిరంజన్ గౌడ్ ఈ కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. ముచ్చరపల్లి గ్రామంలో చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకుని జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్ కల్వకుర్తి బిజెపి మాజీ మండల అధ్యక్షుడు సురేందర్ గౌడ్ బీజేవైఎం తెలంగాణ నాయకులు రాజశేఖర్ దివాకర్ గౌడ్.
లక్ష్మారెడ్డి. అరవింద్ గౌడ్ . తాడెం.చిన్న బిజెపి కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# జప్తినాచారంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొండపాక ఏప్రిల్11(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అన్నిచోట్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం రోజు జప్తినాచారం గ్రామంలో స్థానిక నాయకులుగజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్లు ఆకారంసరోజ,దుంపలపల్లి శ్రావణ్, ఐఎన్టియుసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్ లతో కలిసి ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు కొండపాక మండలం సూపరింటెండెంట్, కుకునూరుపల్లి ఎంపీడీవో రాంప్రసాద్,కొండపాక ఏపీఎం మద్దూమల్లి, అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వడ్ల కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదు అని మద్దతు ధర చెల్లించి నేరుగా రైతుల వద్ద నుండే ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది కావున రైతులు ఎవరు కూడా దళారులనునమ్మి మోసపోవద్దు అన్నారు,ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరకు వడ్ల కొనుగోలు కేంద్రాలలో మాత్రమే రైతులు వడ్లను అమ్ముకోవాలని రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిసి కవిత,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాణి,సిఏ భవిత,విఓ లత, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నర్సిములు,హమాలీ సంఘం కార్మికులు, గిరినారాయణరెడ్డి, కర్ణాకర్,గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు.!



ధర్మసాగర్, ఏప్రిల్ 11(వుదయం ప్రతినిధి) : హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి జ్యోతిరావు పూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు హనుమకొండ జిల్లా ఎంఎస్పి అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ లు మాట్లాడుతూ, మహనీయులు జ్యోతిరావు పూలే అంటరానితనం,, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు, మహిళోద్ధరణకు,సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక గీటురాయి,దీటురాయి. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, అన్ని మతాలు కులాల ప్రజలు సామాజిక సంస్కరణ ఉద్యమంలో చేరవచ్చునని సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు.తన సతీమణి సావిత్రిబాయి పూలే కు విద్యపట్ల ఉన్నటువంటి శ్రద్ధను గ్రహించి ప్రోత్సహించిన వ్యక్తి,విద్యను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా అతని ప్రోత్సాహంతోనే సావిత్రిబాయి పూలే మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా ఆదర్శప్రాయంగా నిలిచిందని చెప్పారు. బాలికల కోసం పూణే లో వీరు పాఠశాలను కూడా ప్రారంభించారు, వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఈయనే ఇలాంటి మహనీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని ఈసందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి చిలుక రాజు, వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల బాబు, ఎమ్మ ర్పి స్ మండల నాయకులు బొడ్డు ప్రణయ్ నక్క రమేష్, రీపిక మహేష్, బొడ్డు శ్రవణ్ కుమార్, చిలుక సోమన్న, బొడ్డు జానీ, కె. నాగచైతన్య, యు, హర్షవర్ధన్, ఎ.మని కృష్ణ, సిహెచ్ సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య ప్రాముఖ్యతను చాటిన జ్యోతిబా పూలే

పెద్దపల్లి, ఏప్రిల్10(వుదయం ప్రతినిధి): చదువుతోనే జీవితంలో మార్పు సాధ్యమని విద్య ప్రాముఖ్యతను చాటి చెప్పిన మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలే అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ లో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ వేణులతో కలిసి పాల్గొని, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు మంచి విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు.

# సమాజం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే!

**– 199వ పూలే జయంతిలో రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**– మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రి సురేఖ, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారద**

హనుమకొండ, ఏప్రిల్ 11(వుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండ: సమాజంలో అన్ని వర్గాల సమానత్వం కోసం పోరాడిన మహనీయులలో మహాత్మా జ్యోతిబా పూలే ఒకరని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.

శుక్రవారం హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు జంక్షన్ లోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి కే ఆర్ నాగరాజు,కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఆనాటి సమాజంలోని రుగ్మతలను పారద్రోలడానికి ఉద్యమిస్తూ భవిష్యత్ తరాలకు మార్గం చూపిన మహనీయుల్లో జ్యోతిబాపూలే ఒకరని పేర్కొన్నారు. అంటరానితనాన్ని రూపుమాపేందుకు, విద్యా విషయంలో పూలే దంపతులు చేసిన కృషి ఎంతో



గొప్పదన్నారు. సమానత్వం కోసం వారు చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. మహిళలు విద్యావంతులు కావాలని చెప్పిన మొదటి వ్యక్తి జ్యోతిబా పూలే అని అన్నారు. జ్యోతిబాపూలే సతీమణి అయిన సావిత్రిబాయి పూలే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలను అందించారని, పూలే దంపతులు ఆనాడే బాలికల కోసం విద్యాలయాన్ని స్థాపించి బాలికలు చదువుకోవాలని అవగాహన కల్పించారని గుర్తు చేశారు. సమాజానికి జ్యోతిబాపూలే అందించిన సేవలను ఆదర్శంగా తీసుకొని అంబేద్కర్ లాంటి వారు ముందుకు సాగారని అన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేశారని, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారని పేర్కొన్నారు. సమాజంలో అభివృద్ధి అనేక సంస్కరణలు తీసుకువచ్చి చరిత్రలో పూలే దంపతులు నిలిచారని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలను చేసిన మహనీయుల కృషి ఫలితంగానే మనం ఆ ఫలాలను పొందుతున్నామన్నారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు హక్కులు కల్పించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టి అమలు చేస్తున్నామని అన్నారు. మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, హనుమకొండ జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జన్నారంలో మహాత్మ జ్యోతిబాపూలే 189వ జయంతి

జన్నారం, ఏప్రిల్ 11(వుదయం విలేకరి) జన్నారం పట్టణంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని బీసీ సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రోజున జ్యోతిబాపూలే 189వ జయంతి సందర్భంగా బీసీ సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి యువతి, యువకులు తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా పోరాటం చేయుటకు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కే ఏ నర్సింహులు , బీసీ కులాల



ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య , కాసెట్టి రాజన్న , మంచి ర్యాల డివిజన్ మోకు దెబ్బ అధ్యక్షుడు ఒల్లాల నరస గౌడ్, బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ , పొనకల్ పట్టణ మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు ఐలవేణి రవి ఖానాపూర్ నియోజకవర్గ బీ సీ కే యూ పీ ఎస్ కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం, పూసల సంఘం అధ్యక్షుడు ముదురుకోల రవి, పొనకల్ పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పొడేటి సతీష్ గౌడ్,నేతకాని మహర్ సంఘం రాష్ట్ర నాయకుడు తాల్లపెల్లి రాజేశ్వర్, ఎస్సీటీ చైర్మన్ సాయిని ప్రసాద్ నేత ,రాగుల రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు...

**మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**



కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) మహాత్మా జ్యోతి రావు పులే 198 జయంతి ఉత్సవాలను కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విచ్చేసి మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పులే గొప్ప సంఘ సంస్కర్త అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశాడన్నారు 1873 సెప్టెంబర్ 24న పులే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశారు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పని చేసిన ఈ సంఘంలో అన్ని మతాలు కులాల ప్రజలు కూడా చేరవచ్చు లాగ్రేంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో ఫులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు అతను అతని భార్య సావిత్రిబాయి ఫులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు అతను మహిళలకు తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు ఫులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించారు అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్టమొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే అని కొనియాడారు ఈకార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ మాజీ కౌన్సిలర్లు పెర్ల సత్యం సునీల్ మురళీ పొట్ట సురేందర్ నగేష్ అతీక్ అన్వర్ ఫహీం పాషా ఆనంద్ పట్టణ మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయ సెమినార్ హాల్ నిర్మాణ పనులను పూర్తి చేయాలి.!

**– హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హనుమకొండ, ఏప్రిల్ 11(వుదయం జిల్లా ప్రతినిధి) : జిల్లా కేంద్ర గ్రంథాలయంలో రూ. 80 లక్షల వ్యయంతో నిర్మాణ దశలో ఉన్న సెమినార్ హాలు పనులను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ సందర్శించారు. గ్రంథాలయానికి సంబంధించి సెమినార్ హాల్ నిర్మాణ దశలో ఉండగా పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతి వివరాలను అధికారులు కలెక్టర్ వివరించారు. అభివృద్ధి పనులపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. గ్రంథాలయంలోని అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులు పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతానని పేర్కొన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయ సెమినార్ హాల్ నిర్మాణ పనులలో జాప్యం లేకుండా పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులు నాణ్యతగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండి. అజీజ్ ఖాన్, జిల్లా ఖజానా శాఖ అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్, ఈఈ నరేందర్ రెడ్డి, డిఈ జలీల్ ఖాన్, జిడబ్ల్యుఎంసి డిఈ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్కా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్



గద్వాల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నిర్మూలించి వారు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండే విధంగా పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు.

శుక్రవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా కార్యక్రమంపై జిల్లాస్థాయి కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోషణ్ పఖ్వాడా 2025ను ఏప్రిల్ 8 నుంచి 22 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిల్లల అభివృద్ధిలో అత్యంత కీలకమైన 1,000 రోజులు గర్భధారణ ప్రారంభం నుండి రెండవ పుట్టినరోజు వరకు ప్రత్యేక దృష్టి సారించబడుతోందని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, చిన్నపిల్లలు, కౌమారదశలో ఉన్న బాలికలలో బలహీనంగా, పోషకాహార లోపంతో బాధపడుతున్న వారిని గుర్తించి ఆరోగ్య రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పోషకాహార లోపం ఉన్న గర్భిణీ స్త్రీల వివరాలను ఐసిడిఎస్‌కు అందించి, వారికి సరైన పోషకాహారం అందించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ విధంగా పోషకాహార లోపం ఉన్న, తక్కువ ఎత్తు ఉన్న పిల్లల వివరాలను ఐసిడిఎస్ వైద్య శాఖ అధికారులకు అందించి, వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ సప్లై అనేది ఎటువంటి గ్యాప్ లేకుండా గర్భిణీ స్త్రీలకు చేరే లాగా చూసుకోవాలని అన్నారు. పోషణ పక్షం కార్యక్రమం గురించి పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని శాఖలతో సమన్వయంతో నిర్ణీత షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యుత్ కనెక్షన్ లేని అంగన్‌వాడీ కేంద్రాలన్నింటికీ ఒక వారం లోపల విద్యుత్ సరఫరా కల్పించాల్సిందిగా విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో పోషణ్ పక్షం (పోషణ్ పక్వాడ) కార్యక్రమాన్ని అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పోషణ పక్షం 2025 లో పోషణ పక్షంలోని థీమ్స్ గురించి పిపిటి ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జిల్లా సంక్షేమ శాఖ సునంద, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సీడీపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గావ్ చలో బస్తి చలో ...

**ముఖ్య అతిథిగా బిజెపి వేములవాడ నియోజకవర్గ నాయకులు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి**

కోరుట్ల ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కథలాపూర్ మండలం గంభీర్పూర్ గ్రామంలో గావ్ చలో బస్తి చలో అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ నాయకులు జగిత్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు



కొడిపెల్లి గోపాల్ రెడ్డి విచ్చేసి జెండా ఆవిష్కరణ చేపట్టారు అనంతరం హనుమాన్ దేవాలయం వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టి అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మోడీ సర్కార్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించి ఆ గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులను కలిసి మాట్లాడారు అలాగే భారతీయ జనతా పార్టీ కేంద్రంలో రాష్ట్రంలో ఎదుగుదలను వివరించారు గ్రామ కార్యకర్తలతో మాట్లాడుతూ స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలని దానికి పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని వివరించారు ఈకార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్చార్జ్ బూత్ అధ్యక్షులు గట్ల అంజయ్య జవ్వాజి లింగమూర్తి దాసరి జలంధర్ గట్ల ప్రణయ్, జవ్వాజి రఘు కాల్వ సాయి రెడ్డి భక్తుల రాజేందర్ లంక దాసరి మున్నా కొత్తూరు నగేష్ మ్యాకల రాజేష్ జవాజి సాయి రెడ్డి గుంటుక జగన్ ఏబూజి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

# న్యూ జ్యోతి హెయిర్ సెలూన్ ను ప్రారంభించిన కె ఎస్ అర్...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బండారి లేఔట్ లో కె భరత్ కుమార్ ఏర్పాటు చేసిన న్యూ జ్యోతి హెయిర్ సెలూన్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి సెలూన్ ను ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులు ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కస్టమర్స్ కు ఉత్తమ సేవలు అందిస్తూ అభివృద్ధి చెందాలని సెలూన్ యాజమాన్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కైలాష్, కొలన్ లక్ష్మారెడ్డి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, ప్రేమ్ కుమార్, మహిపాల్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను కొనసాగించాలి

ఎంఈఓ రాములు



అలంపూర్ ఏప్రిల్ 11 (వుదయం ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ ఎస్సీ కాలనీ సమీపంలో బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం దగ్గర మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మండల విద్యాధికారి రాములు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రావ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ మహనీయుల జయంతులు గాని వర్ధంతిలు గానీ ముందు ముందు రోజుల్లో ఘనంగా నిర్వహించాలని కోరారు. అలాగే ఈ ముగ్గురు మహనీయుల అడుగుజాడల్లో నడుస్తూ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చేస్తూ ఎస్సీ వర్గీకరణ సాధించిన మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నేటి యువత మహనీయుల అడుగు జాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

# పూలే జయంతి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వు దయం ప్రతినిధి (బోడపాటి వరప్రసాద్ )ప్రముఖ సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త, మహాత్మ జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా కీర్తింపబడుతున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. మహాత్మ పూలే జయంతి రామచంద్రపురం నియోజవర్గంలో జరిగిన పలు జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కార్యాలయంలోనూ, ద్రాక్షరామం కూడలిలోనూ, మున్సిపల్ కార్యాలయం వద్ద మాగాపు అమ్మిరాజు ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద వాసంశెట్టి సత్యం జనసేన పార్టీ ఇన్చార్జ్ పొలిశెట్టి చంద్రశేఖర్, కూటమి నాయకులుతో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన జయంతి కార్యక్రమంలో వాసంశెట్టి సత్యం గారు పాల్గొని మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన అట్టడుగు వర్గాల పీడిత ప్రజల కోసం ఎనలేని సేవలు, త్యాగాలు చేశారని గుర్తు చేశారు. మెరుగైన సమాజ నిర్మాణం కోసం, స్త్రీ జాతి అభ్యున్నతి, విద్య కోసం అలుపెరగని కృషి చేశారని కొనియాడారు. సామాజిక న్యాయం, మహిళా సాధికారత లక్ష్యంగా పూలే చేసిన పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచన విధానాలు యావత్ భారతదేశానికి



స్ఫూర్తి దాయకంగా, భావితరాలకు, నేటి ఆధునిక సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయి అనటం అతిశయోక్తి కాదన్నారు. అలాగే కుల వ్యవస్థ నిర్మూలన కోసం, మహిళా లోకం అభివృద్ధి కోసం 'సత్యశోధక్ సమాజ్' ను పూణేలో స్థాపించి ఎనలేని సేవలు అందించారన్నారు. పూలే ఆశయాలు, ఆదర్శాలు పాటించడం ద్వారా సమ సమాజాన్ని, సాధికారతను సాధించగలమని అన్నారు. రామచంద్రపురం జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ స్త్రీ జనోదరణ కోసం మహాత్మ పూలేతో పాటు, ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే కూడా ఎనలేని కృషి చేశారన్నారు. స్త్రీ విద్యను ప్రోత్సహించి, సమాజంలో మూఢాచారాలను నిర్మూలించేందుకు కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదం శెట్టి శ్రీదేవి, రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాలరావు, ఎజిపి కమల కుమారి, రామచంద్రపురం నియోజకవర్గ కూటమి నాయకులు,కార్యకర్తలు, పలువురు న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

# మారుతి వ్యాగన్ఆర్

## కారులో 6 ఎయిర్‌బ్యాగ్‌లు!




భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న కార్ కంపెనీలలో మారుతి ఒకటి. ఆ కంపెనీ చాలా కాలంగా ఈ స్థానాన్ని నిలుపుకుంది. భవిష్యత్తులో కూడా ఈ స్థానాన్ని నిలబెట్టుకోవడానికి కంపెనీ ఇప్పుడు భద్రతా లక్షణాలపై దృష్టి సారిస్తోంది. వినియోగదారులు ఇప్పుడు సరసమైన ధరలతో పాటు భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని మారుతి తన బెస్ట్ సెల్లింగ్ కార్లలో ఒకటైన వ్యాగన్ఆర్‌లో భద్రతను పెంచింది. ఇప్పుడు ఈ కారు దాని ప్రధాన ప్రత్యర్థి టాటా కంటే సురక్షితమైనదిగా పరిగణిస్తుంది. మారుతి వ్యాగన్ఆర్ లో 6 ఎయిర్ బ్యాగులు: మారుతి వ్యాగన్ఆర్ భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన, ఇష్టపడే కార్లలో ఒకటి. ఈ బ్రాండ్ ఇప్పుడు భద్రతపై తీవ్రమైన శ్రద్ధ చూపుతోంది. బ్రెజ్జా, సెలెరియో, గ్రాండ్ విటారా వంటి కార్లలో ఇప్పటికే ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను చేర్చింది. వ్యక్తిగత వినియోగంతో పాటు క్యాబ్ సేవలకు కూడా బాగా ప్రాచుర్యం పొందిన వ్యాగన్ఆర్ ఇప్పుడు 6 ఎయిర్‌బ్యాగ్‌లతో అప్‌డేట్ చేసింది. కేవలం 2 ఎయిర్‌బ్యాగ్‌లను మాత్రమే అందించింది. గ్లోబల్ చీజూరా భద్రతా రేటింగ్ 4 స్టార్ రేటింగ్ ఉంది. అదే సమయంలో మారుతి వ్యాగన్ఆర్ ధరలో 6 ఎయిర్‌బ్యాగ్‌లను జోడించినప్పటికీ ఎటువంటి మార్పు చేయలేదు. వ్యాగన్ఆర్ ధర రూ. 6.61 లక్షల నుండి ప్రారంభమై రూ. 8.73 లక్షల వరకు (ఆన్-రోడ్, ముంబై) ఉంటుంది.




# జియో నుంచి దిమ్మదిరిగే రీఛార్జ్ ప్లాన్!

రిలయన్స్ జియో తన వినియోగదారుల కోసం ఎన్నో రీఛార్జ్ ప్లాన్స్‌ను ప్రవేశపెడుతోంది. తక్కువ ధరల్లో కూడా అనేక ప్లాన్స్ ఉన్నాయి. ఇప్పుడు కేవలం రూ.601 రీఛార్జ్‌తోనే ఏడాది వ్యాలిడిటీని అందుకోవచ్చు. మరి ఈ ప్లాన్ ప్రత్యేక ఏమిటి..? ముఖేష్ అంబానీ కంపెనీ రిలయన్స్ జియో చౌక నుండి ఖరీదైన వరకు ప్రతి శ్రేణిలో ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను కలిగి ఉంది. కానీ చాలా చౌకైన రీఛార్జ్ ప్లాన్‌ను ప్రవేశపెడుతోంది జియో. ఇది తక్కువ ధరకే గొప్ప ప్రయోజనాలను అందిస్తోంది. ఈ ప్లాన్ ధర రూ. 601. ఈ ప్లాన్ గురించి ప్రత్యేకత ఏమిటంటే మీరు దీన్ని మీ కోసం కొనుగోలు చేయవచ్చు లేదా మీరు ఇష్టపడే వ్యక్తికి ఈ ప్లాన్‌ను బహుమతిగా కూడా ఇవ్వవచ్చు. అయితే, మీరు ఈ జియో ప్లాన్‌ను అపరిమిత 5+ డేటాతో పొందుతారు. కానీ ఈ ప్లాన్‌కు ఒక షరతు ఉంది. దానిని తప్పనిసరిగా పాటించాలి. రూ. 601 ఖర్చు చేయడం ద్వారా మీరు ఏ ప్రయోజనాలను పొందుతారు? రిలయన్స్ జియో అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. రూ. 601 రిలయన్స్ జియో ప్లాన్ యూజర్ నాన్ 5+ ప్లాన్‌ను 1 సంవత్సరానికి అపరిమిత 5+ ప్లాన్‌గా అప్‌గ్రేడ్ చేస్తుంది. ఈ వోచర్ షరతు ఏమిటంటే, కనీసం 1.5 +దీ డేటా ఉన్న ప్లాన్ మీకు లేదా జియో నంబర్‌ను బహుమతిగా ఇస్తున్న వ్యక్తికి యాక్టివ్‌గా ఉండాలి. జియో 5+ వోచర్ రూ.199, రూ.239, రూ.299, రూ.319, రూ.329, రూ.579, రూ.666, రూ.769, రూ.899 వంటి అనేక ప్రసిద్ధ రీఛార్జ్ ప్లాన్‌లతో పనిచేస్తుంది. మీరు ఇప్పటికే ఈ ప్లాన్‌లలో ఒకదానిలో ఉంటే మీరు అర్హులే. మీరు వోచర్‌ను యాక్టివేట్ చేసినప్పుడు మీ బేస్ ప్లాన్ చెల్లుబాటు అవుతుందని నిర్ధారించుకోండి. దురదృష్టవశాత్తూ ఏంటంటే 1.5 +దీ ప్లాన్ లేదా రూ. 1,899 వార్షిక రీఛార్జ్ ప్లాన్‌ని ఉపయోగిస్తుంటే, ఈ వోచర్ మీకు పని చేయదు. 601 రూపాయలు ఖర్చు చేసిన తర్వాత మీకు 12 వోచర్లు లభిస్తాయి. అంటే ప్రతి నెలా ఒక వోచర్. గరిష్టంగా వోచర్‌కు 30 రోజుల పరిమితి ఉంటుంది. అంటే మీ బేస్ ప్లాన్‌కు 28 రోజుల చెల్లుబాటు ఉంటే, అపరిమిత 5+ ప్రయోజనాలు ఆ కాలానికి అదే సంఖ్యలో రోజులు ఉంటాయి. అయితే, వార్షిక వోచర్ మొత్తం 12 అటువంటి వోచర్‌లను అందిస్తుంది. 12 నెలల్లో అవసరమైనప్పుడు వాటిని యాక్టివేట్ చేసుకునే స్వేచ్ఛను మీకు ఇస్తుంది.

# ముదిరిన వాణిజ్య యుద్ధం

## అగ్రదేశాల మధ్య తీవ్రరూపం



అగ్రదేశాల మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రరూపం దాల్చింది. చైనా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 104 శాతం టారిఫ్‌లు అమలు చేస్తున్నట్లు అమెరికా తెలిపింది. ఇవి ఏప్రిల్ 9 నుంచి అమలులోకి రానున్నాయని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ వెల్లడించారు. దీనికి చైనా కూడా దీటుగా బదులిచ్చింది. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను 84 శాతానికి పెంచుతున్నట్లు చైనా తెలిపింది. కొత్త సుంకాలను ఏప్రిల్ 10 నుంచి అమలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఇంతక్రితం ఏప్రిల్ 2 నుంచి చైనా దిగుమతులపై 54 శాతం సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీనికి ప్రతీకారంగా చైనా కూడా అమెరికా దిగుమతులపై 34 శాతం సుంకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించింది. దీనిపై ట్రంప్ తీవ్ర అభ్యంతరం, ఆగ్రహం వ్యక్తం చేశారు. 34 శాతం సుంకాలను వెనక్కి తీసుకోకపోతే అదనంగా 50 శాతం టారిఫ్‌లు అమలు చేస్తానని సోమవారం హెచ్చరించారు. ట్రంప్ హెచ్చరికను లెక్కచేయకపోవడంతో సుంకాలను 104 శాతం పెంచింది. ఎత్తుకు పై ఎత్తులతో రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు వాణిజ్య యుద్ధానికి దిగడంతో ప్రపంచ దేశాలు తీవ్ర కలవరపడుతోన్నాయి.

ఈ పరిణామాలు వర్ధమాన దేశాలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా కేవలం 10 శాతం సుంకాలు విధిస్తూ వచ్చింది. దీన్ని తాజాగా పది రెట్లకు పెంచినట్లయ్యింది. చైనా బాటలోనే కెనడా కూడా తాజాగా కొరఢా ఝులిపించింది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే వాహనాలు, వాటి పరికరాలపై 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు స్పష్టం చేసింది. యుఎస్ నుంచి ఆ దేశం ప్రతీ ఏడాది 67వేల యూనిట్ల వాహనాలను దిగుమతి చేసుకుంటుంది.

# ప్రపంచ టాప్ 100లో హైదరాబాద్ విమానాశ్రయం




భారత విమానయాన రంగం అద్భుతమైన పురోగతి సాధిస్తోంది. పచ్చగా కళకళలాడుతూ, పరిశుభ్రంగా కనిపించడంలో దేశంలోని విమానాశ్రయాలు అంతర్జాతీయ విమానాశ్రయాలతో పోటీ పడుతున్నాయి. ఫలితంగా ఈ ఏడాది ప్రపంచంలోని టాప్ 100 విమానాశ్రయాల జాబితాలో మన దేశంలోని నాలుగు విమానాశ్రయాలకు స్థానం దక్కింది.

అంతర్జాతీయ ఎయిర్ ట్రావెల్ రేటింగ్ సంస్థ స్కైట్రాక్స్ ప్రకటించిన ర్యాంకుల ప్రకారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 56వ స్థానంలో నిలిచింది. పరిశుభ్రత, స్నేహపూర్వకంగా వ్యవహరించే సిబ్బంది, ప్రయాణికుల అనుభూతిపరంగా ఈ ర్యాంకు దక్కించుకుంది. దేశంలోనే అత్యంత రద్దీ గల విమానాశ్రయంగా పేరొందిన ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఆధునిక టెర్మినల్స్, కళాకృతుల ప్రదర్శన, సమర్థవంతమైన ఇమ్మిగ్రేషన్, మంచి కనెక్టివిటీతో 32వ స్థానంలో నిలిచింది. బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం 48, ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం 73 స్థానాల్లో నిలిచాయి. టాప్ 100లో స్థానం సంపాదించడమే కాదు...గత ఏడాదితో పోల్చితే మన విమానాశ్రయాలు ర్యాంకింగ్‌ను కూడా గణనీయంగా పెంచుకున్నాయి. ఢిల్లీ విమానాశ్రయం గత ఏడాది 36వ స్థానంలో ఉండగా ఈ ఏడాది 32వ స్థానానికి ఎగబాకింది. అలాగే హైదరాబాద్ విమానాశ్రయం ర్యాంకింగ్ గత ఏడాదితో పోల్చితే 59వ స్థానం నుంచి 56వ స్థానానికి ఎదిగింది. అయితే ప్రపంచ టాప్ 20 విమానాశ్రయాల్లో మాత్రం మన దేశానికి చెందిన ఏ విమానాశ్రయానికి స్థానం దక్కలేదు. ఇదిలా ఉండగా ప్రపంచంలోనే అత్యుత్తమమైన విమానాశ్రయంగా సింగపూర్‌కి చెందిన చాంగి ఎయిర్‌పోర్ట్ నిలిచింది. విలాసవంతంగా కనిపిస్తూ సౌకర్యం, వినోదంలో కూడా తిరుగులేనిదిగా పేరొందిన ఈ విమానాశ్రయానికి ఈ స్థానం దక్కడం ఇది 13వ సారి.

# 'లులు' చేతికి మంజీరా మాల్




దివాలా పరిష్కార ప్రక్రియలో ఉన్న హైదరాబాద్, కూకట్‌పల్లిలోని మంజీరా మాల్ భవనం.. అంతర్జాతీయ రిటైల్ సంస్థ లులు ఇంటర్నేషనల్ షాపింగ్ మాల్స్ పరమైంది. మంజీరా మాల్ రుణదాతలకు రూ.318.42 కోట్లు చెల్లించేందుకు లులు ఇంటర్నేషనల్ చేసిన ప్రతిపాదనకు రుణదాతల కమిటీ (సీఓసీ), ఎన్‌సీఎల్‌టీ, హైదరాబాద్ బెంచ్ ఆమోదం తెలపడంతో ఇది సాధ్యమైంది. ప్రస్తుతం ఇదే భవనంలో లులు మాల్ అద్దె పద్ధతిలో తన భారీ రిటైల్ మాల్ నిర్వహిస్తోంది. ఇప్పుడు ఏకంగా ఈ భారీ మాల్ భవనానికి యజమాని కాబోతోంది. 2023లో దివాలా పిటిషన్ దాఖలు: మంజీరా మాల్‌ను ప్రముఖ పారిశ్రామికవేత్త జీ యోగానంద్ మంజీరా రిటైల్ హోల్డింగ్స్ పేరుతో ప్రమోట్ చేశారు. అయితే తమకు చెల్లించాల్సిన రూ.317.30 కోట్ల బకాయిలను చెల్లించలేకపోవడంతో రుణదాతలైన క్యాటలిస్ట్ ట్రస్టీషిప్ లిమిటెడ్, ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ 2023 జూలైలో మంజీరా రిటైల్ హోల్డింగ్స్‌పై జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ), హైదరాబాద్ బెంచ్‌లో దివాలా పిటిషన్ దాఖలు చేశాయి. మొత్తం 49 సంస్థలు ఈ మాల్‌పై ఆసక్తి చూపించినప్పటికీ చివరికి ఏడు సంస్థలు మాత్రమే పోటీలో నిలిచాయి. అందులో అత్యధికంగా కోట్ చేసిన లులు ఇంటర్నేషనల్ షాపింగ్ మాల్స్ బిడ్‌కు ఎన్‌సీఎల్‌టీ, సీఓసీ ఆమోదం తెలిపాయి.

# తగ్గిన టిసిఎస్ లాభాలు




దేశంలోనే అతిపెద్ద టెక్నాలజీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) నికర లాభాల్లో తగ్గుదల చోటు చేసుకుంది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 2 శాతం తగ్గుదలతో రూ.12,224 కోట్ల లాభాలను ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రమైఆసికంలో రూ.12,434 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇదే సమయంలో రూ.61,237 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ4లో రూ.64,479 కోట్లకు పెరగడం విశేషం. ఆర్థిక ఫలితాల సందర్భంగా రూ.1 ముఖ విలువ కలిగిన షేర్‌పె రూ.30 చొప్పున తుది డివిడెండ్‌ను చెల్లించేందుకు కంపెనీ బోర్డు నిర్ణయించింది. వరుసగా రెండో త్రైమాసికంలోనూ మెరుగైన ఆర్డర్ బుక్ సాధించామని టిసిఎస్ సిఇఒ కృతివాసన్ తెలిపారు. వార్షిక ఆదాయం 30 బిలియన్ డాలర్లను దాటడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. గడిచిన క్యూ4లో కొత్తగా 625 మంది ఉద్యోగులను తీసుకున్నామని ఆ సంస్థ హెచ్ఆర్ చీఫ్ మిలింద్ లక్కడ్ పేర్కొన్నారు.

మొత్తం ఉద్యోగుల సంఖ్య 6.07 లక్షలకు చేరిందన్నారు.

# జాతీయం – అంతర్జాతీయం

## 'రుతుస్రావం' పేరుతో మెట్లపైనే బాలికకు పరీక్ష




కోయంబత్తూరు : రుతుసావ్రం జరిగిందన్న పేరుతో 8వ తరగతి బాలికను గది వెలుపల మెట్లపై కూర్చోబెట్టి పరీక్ష రాయించడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఘటన తమిళనాడులోని కోయంబత్తూరు జిల్లా పొల్లాచ్చికి సమీపంలో ఇటీవల జరిగింది. సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్‌గా మారడంతో అధికారులు విచారణ జరుపుతున్నారు. పొల్లాచ్చి ఎఎస్‌పి శ్రీస్తిసింగ్ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం బాధితురాలు సెంగుట్టాయిపాళయంలోని మెట్రిక్యులేషన్ పాఠశాలలో చదువుతున్నారు. ఇటీవల పాఠశాలలో వార్షిక పరీక్షలు నిర్వహిస్తున్నారు. రుతుస్రావంతో ఉన్న తన కుమార్తెకు ఇన్‌ఫెక్షన్లు సోకకుండా తరగతి గదిలో ప్రత్యేక డెస్క్‌ను ఏర్పాటు చేయాలని బాధితురాలి తల్లి ముందుగా క్లాస్ టీచర్‌ను కోరారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్‌తో మాట్లాడాలని టీచర్‌ను సూచించారు. దీంతో ఈ నెల 7న కుమార్తెను పాఠశాల వద్ద దింపిన తల్లి ప్రిన్సిపాల్‌ను కలిసి తన విజ్ఞప్తి తెలిపారు. ఆమె వెళ్లిన తరువాత తరగతి గది వెలుపల కూర్చోబెట్టి విద్యార్థిని చేత పరీక్ష రాయించారు. ఇంటికి వెళ్లిన తరువాత బాలిక కాళ్ల నొప్పితో బాధపడింది. బుధవారం జరిగిన మరొక పరీక్షకు హాజరైన బాలికను తరగతి గది వెలుపల మెట్లపై కూర్చోబెట్టారు. దీన్ని చూసిన బాలిక బంధువులు తల్లికి సమాచారం ఇచ్చారు. తల్లి వెంటనే పాఠశాలకు వచ్చి ఈ దృశ్యాన్ని రికార్డు చేశారు. ఈ విషయంపై మెట్రిక్యులేషన్ స్కూల్స్ డైరెక్టర్ ఎ.పళనిసామి మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం నుంచి వివరణ కోరినట్లు తెలిపారు. అధికారులు విచారణ చేస్తున్నారని, నివేదిక అందిన తరువాత తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. చిన్నారులకు ఉచిత, నిర్బంధపు విద్యా హక్కు చట్టం 2009 సెక్షన్ 17 (చిన్నారులపై మానసిక, శారీరక వేధింపుల నిషేధం) కింద పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు కరస్పాండెంట్ ఉత్తర్వులు జారీ చేశారు.

## ముదురుతున్న సుంకాల సమరం



బ్యాంకాక్: అమెరికా, చైనా మధ్య సుంకాల యుద్ధం రోజురోజు కు ముదురిపోతున్నది. రెండు దేశాలు పోటాపోటీగా పరస్పరం ప్రతీకార సుంకాలు పెంచుకుంటూ పోతున్నాయి. అయితే అమెరి కా అధ్యక్షుడు ట్రంప్ చైనా మినహా ఇతర దేశాలకు ప్రతీకార సుం కాల నుంచి 90రోజుల పాటు మినహాయింపునిచ్చారు. చైనా నుం చి వస్తున్న దిగుమతులపై సుంకాలను మంగళవారం 104 శా తానికి ట్రంప్ పెంచడంతో చైనా భగ్గుమన్నది. అమెరికా వస్తువు లపై సుంకాలను అది 84శాతానికి పెంచింది. ఈ పరిణామంతో కంగుతిన్న అమెరికా చైనా వస్తువులపై సుంకాలను ఏకంగా 125 శాతానికి పెంచి గట్టి షాక్ ఇచ్చింది. యుఎస్‌తో పెరుగుతున్న వా ణిజ్య యుద్ధంలో 'కడ వరకు పోరాడతాం'అని చైనా శపథం చే సింది.ప్రపంచ వాణిజ్య సంస్థ వనరులు చైనాకు ఉన్నాయి' అని చైనా వాణిజ్య మంత్రిత్వశాఖ యుఎస్‌తో వాణిజ్యపై ఒక శ్వేత పత్రం విడుదల చేస్తూ ఒక ప్రకటనలో హెచ్చరించింది. అనేక ఇతర దేశాలు చేస్తున్నట్లుగా వైట్ హౌస్‌తో తాము సంప్రదింపులు జరుపుతామా అనే ప్రశ్నకు సమాధానం ఇచ్చేందుకు ప్రభుత్వం నిరాకరించింది. ట్రంప్ 'విమోచన దినం' టారిఫ్‌లకు ప్రతీకారంగా చైనా యుఎస్ నుంచి దిగుమతి చేసుకునే అన్ని సరకులపై 34 శాతం టారిఫ్‌ను, రేర్ ఎర్త్ మినరల్స్‌పై ఎగుమతి నియంత్రణలను, పలు ఇతర చర్యలను శు క్రవారం ప్రకటించింది.

ట్రంప్ ఆతరువాత చైనా నుంచి వచ్చే సరకులపై అదనంగా 50 శాతం టారిఫ్‌ను విధించారు. చైనాతో సంప్రదింపులను నిలిపివేసినట్లు ఆయన తెలిపారు. చైనా బుధవారం ప్రకటించిన కొత్త చర్యల్లో సదరు 'విశ్వసనీయంకాని సంస్థల' జాబితాలో 11 అమెరికన్ సంస్థలను చేర్చింది. ద్వివినియోగ సరకులను యుఎస్ సంస్థలకు అమ్మకుండా చైనీస్ సంస్థలను ఆ జాబితా నిషేధిస్తుంది. ఆ జాబితాలోని సంస్థల్లో అమెరికన్ ఫోటోనిక్స్, సైనెక్సస్ ఉన్నాయి. ఆ రెండూ అమెరికన్ మిలిటరీతో కలసి పని చేస్తుంటాయి. యుఎస్‌తో సంప్రదింపులు జరిపేందుకు ఆసక్తితో ఉన్నట్లు చైనా ఇంత వరకు కనిపించలేదు. 'చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యల పరిష్కారాన్ని యుఎస్ నిజంగా వాంఛిస్తున్నట్లయితే అది సమానత్వం, గౌరవం, పరస్పర ప్రయోజనం విధానాన్ని అనుసరించాలి' అని చైనా విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ బుధవారం సూచించారు.

## ఆర్‌టిఐ చట్టాన్ని నాశనం చేసే డిపిడిపి యాక్ట్




న్యూఢిల్లీ : డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ (డిపిడిపి)లోని సెక్షన్ 44(3) సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ని నాశనం చేస్తుందని ప్రతిపక్ష ఇండియా బ్లాక్ విమర్శించింది. తక్షణమే దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసింది. ఇక్కడ గురువారం జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత గౌరవ్ గగోరు, జాన్ బ్రిట్టాస్ (సిపిఎం), ఎంఎం అబ్దుల్లా (డిఎంకె), ప్రియాంక చతుర్వేది (శివసేన-యుబిటి), జావేద్ అలీ ఖాన్ (ఎస్‌పి), నావల్ కిషోర్(ఆర్‌జెడి) పాల్గొన్నారు. ఈ సమావేశంలో గగోరు మాట్లాడుతూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో సహా ఇండియా బ్లాక్ పార్టీలకు చెందిన 120మందికి పైగా ఎంపీలు ఈ సెక్షన్‌ను రద్దు చేయాలని కోరుతూ సంయుక్త మెమొరాండంపై సంతకాలు చేశారన్నారు. ఐటి మంత్రి అశ్విని వైష్ణవ్‌కు ఈ మెమొరాండాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. సెక్షన్ 44(3)ని ఆర్‌టిఐ చట్టం, 2005లోని సెక్షన్ 8(1)(జె)కి ప్రత్యామ్నాయంగా మార్చడానికి ప్రయత్నిస్తోందని గగోరు తెలిపారు. వ్యక్తిగత సమాచారమేదైనా దాన్ని వెల్లడించడం ప్రజా కార్యకలాపాలకు గానీ లేదా ప్రజా ప్రయోజనాలకు గానీ సంబంధం లేదని భావించినా, లేదా గోప్యతపై అనవసరపు దాడి చేస్తుందని భావించినా సదరు సమాచారాన్ని నిలిపివేయడానికి ఆర్‌టిఐ చట్టంలోని సెక్షన్ 8(1)(జె) అనుమతిస్తుంది. ఈ ఆంక్ష లేదా పరిమితి విధించడమనేది ఒక ముఖ్యమైన అంశానికి లోబడి వుంటుంది. ఇలా వెల్లడించిన సమాచారానికి విస్తృత ప్రజా ప్రయోజనాలు వున్నాయని కేంద్ర పౌర సమాచార అధికారి, రాష్ట్ర పౌర సమాచార అధికారి లేదా అప్పిలేట్ అథారిటీ నిర్ణయించినట్లైతే దీన్ని అందుబాటులో వుంచుతారు. డిపిడిపి చట్టంలోని సెక్షన్ 44(3), ఆర్‌టిఐ చట్టంలోని సెక్షన్ 8(1)(జె)ని సవరిస్తుంది. ఇది, ప్రజా ప్రయోజనాలు లేదా మరే ఇతర అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండానే ప్రభుత్వ సంస్థలు వ్యక్తిగత సమాచారానికి సంబంధించిన సమాచారాన్ని దాచడానికి అనుమతిస్తుంది. డిపిడిపి చట్టంలోని సెక్షన్ 44(3)ని పౌర హక్కుల కార్యకర్తలు సహా పలువురు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు.

## నదిలో కుప్పకూలిన హెలికాప్టర్

### కుటుంబంతో సహా దిగ్గజ టెక్ సంస్థ సీఈఓ మృతి

న్యూయార్క్ : అమెరికాలో ఘోర ప్రమాదం జరిగింది. న్యూయార్క్‌లో ఓ పర్యాటక హెలికాప్టర్ ప్రమాదవశాత్తూ నదిలో కుప్పకూలడంతో టెక్ కంపెనీ సీఈఓ, ఆయన కుటుంబం మృతి చెందారు. అమెరికా కాలమానం ప్రకారం %౯% ఈ ఘటన గురువారం మధ్యాహ్నం జరిగింది. జర్మనీకి చెందిన దిగ్గజ టెక్నాలజీ కంపెనీ సీమెన్స్ కంపెనీ స్పెయిన్ విభాగ అధిపతి, సీఈఓ అగస్టన్ ఎస్కోబార్ తన కుటుంబంతో కలిసి న్యూయార్క్ పర్యటనకు వచ్చారు. వీరు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ హడ్సన్ నది మీదుగా వెళుతున్న సమయంలో ప్రమాదానికి గురైంది. దీంతో విమానం గింగిరాలు తిరుగుతూ నదిలో తలకిందులుగా పడిపోయింది. మంటలు చెలరేగడంతో హెలికాప్టర్‌లో ఉన్న ఆరుగురు మృతి చెందారు. వీరిలో ఎస్కోబార్, ఆయన భార్య, ముగ్గురు పిల్లలతో పాటు పైలట్ కూడా ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. ప్రమాదానికి గురైన బెల్ 206 చాపర్‌ను న్యూయార్క్ హెలికాప్టర్ టూర్స్ విభాగం సైట్ సీయింగ్ కోసం వినియోగిస్తోంది. సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలంలో బోట్ల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. హెలికాప్టర్ తలకిందులుగా పూర్తిగా నీళ్లలో కూరుకుపోయిందని తెలిపారు. గాల్లో ఉండగానే హెలికాప్టర్‌లోని ఒక భాగం విరిగిపోయిందని అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ఘటనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



## నన్ను లక్ష్యంగా చేసుకోవడమే వారి ఉద్దేశం

తిరువనంతపురం : 'చట్టవిరుద్ధ చెల్లింపుల'కు సంబంధించిన కేసులో తన కుమార్తెపై సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ కార్యాలయం (ఎస్‌ఎఫ్‌ఐఓ) తీసుకుంటున్న చర్యను తాను కానీ, తన పార్టీ కానీ తీవ్రంగా పరిగణించడం లేదని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. అది తనపై ఏ విధంగానూ ప్రభావం చూపదని ఆయన స్పష్టం చేశారు. తనను లక్ష్యంగా చేసుకోవడమే వారి ఉద్దేశమని, ఆ విషయం తనకు తెలుసునని చెప్పారు. 'మీకు నా రక్తం కావాలన్న విషయం నాకు తెలుసు. కానీ దానిని మీరు అంత సులభంగా పొందలేరు' అని వ్యాఖ్యానించారు. ఎస్‌ఎఫ్‌ఐఓ కేసు కోర్టులో ఉన్నదని, దానిని చట్ట ప్రకారమే ఎదుర్కొంటామని చెప్పారు. ప్రైవేటు మైనింగ్ కంపెనీ సిఎంఆర్‌ఎల్ నుండి పొందిన సొమ్ముపై తన కుమార్తెకు చెందిన ఐటి సంస్థ ఆదాయపు పన్ను, జిఎస్‌టి చెల్లించిందన్న వాస్తవాన్ని మీడియా విస్మరించిందని పినరయి తెలిపారు. చట్టవిరుద్ధ చెల్లింపుల కుంభకోణం కేసులో ఇప్పటికే ఎస్‌ఎఫ్‌ఐఓ విచారణను ఎదుర్కొంటున్న పినరయి కుమార్తెపై కేసు నమోదు చేసేందుకు ఇడి సన్నాహాలు చేస్తోందని వచ్చిన వార్తల నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

ఎస్‌ఎఫ్‌ఐఓ కేసులో పినరయి కుమార్తెపై ప్రాసిక్యూషన్ చర్యలు చేపట్టేందుకు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అనుమతి మంజూరు చేసినట్లు మీడియాలో వార్తలు వచ్చాయి.

## వక్ఫ్ సవరణ రాజ్యాంగ వ్యతిరేకం



న్యూఢిల్లీ : వక్ఫ్ (సవరణ) చట్టం రాజ్యాంగ వ్యతిరేకమని, ఈ నిబంధనలను సమీక్షించాలని కోరుతూ సమాజ్‌వాదీ పార్టీ (ఎస్‌పి) ఎంపి జియా ఉర్ రెహమాన్ బార్క్ సుప్రీంకోర్టులో గురువారం పిటిషన్ దాఖలు చేశారు. ఈ చట్టానికి చేసిన సవరణలు ముఖ్యంగా 'వక్ఫ్ బై యూజర్' అనే పదాన్ని తొలగించడం, వక్ఫ్ కౌన్సిళ్లలో ముస్లిమేతరులను చేర్చడం, ముస్లిములపై ఐదేళ్ల ఆంక్షలు విధించడం వంటివి ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తున్నాయన్నారు. ఈ నిబంధనలను సమీక్షించాలని ఆ పిటిషన్‌లో ఎస్‌పి నేత కోరారు. ఈ నిబంధనలు అన్యాయంగా, అనవసరంగా ముస్లిముల మతపరమైన వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నాయని బార్క్ తరపు న్యాయవాది సులేమాన్ ఖాన్ పేర్కొన్నారు. రాజ్యాంగంలోని మూడవ భాగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కులను ఈ నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయని, ముస్లిం సమాజానికి చెందిన అనేక ఆస్తులను ఇవి లాక్కుంటాయని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. న్యాయవాది సులేమాన్ ఖాన్ మీడియాతో మాట్లాడుతూ, వక్ఫ్ కౌన్సిల్‌లో, రాష్ట్ర వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను చేర్చడం పూర్తి రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. ఐదేళ్లకుపైగా ఇస్లాం మతాన్ని ఆచరిస్తున్నట్లు ముస్లిం రుజువు చేసుకోవడం తప్పనిసరి చేస్తూ ఆంక్షలు విధించడమనేది పూర్తిగా ఏకపక్షం, రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. ముస్లిమేతరుల విరాళాలపై నిషేధం కూడా రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. ఈ అంశాలన్నింటినీ సుప్రీంకోర్టు సావధానంగా విచారించాలని కోరారు. తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ పలువురు నేతలు కోర్టు మెట్లెక్కారు. వీరిలో ఎంఐఎం చీఫ్ ఒవైసి, ఆప్ ఎంఎల్‌ఎ అమనతుల్లా ఖాన్, కాంగ్రెస్ ఎంపి మహ్మద్‌జావేద్, ఆర్‌జెడి ఎంఎల్‌ఎ మహ్మద్ ఇజార్ ప్రభృతులు ఉన్నారు.




## పాలస్తీనా దేశాన్ని జూన్‌లో గుర్తిస్తాం

పారిస్ : పాలస్తీనా దేశాన్ని జూన్‌లో గుర్తిస్తామని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయెల్ మాక్రాన్ చెప్పారు. ఇందుకు ప్రతిగా మధ్య ప్రాచ్యంలోని కొన్ని దేశాలు ఇజ్రాయిల్‌ను గుర్తించగలవని అన్నారు. పాలస్తీనాను సార్వభౌమాధికార దేశంగా దాదాపు 150 దేశాలు గుర్తించినా అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్ వంటి ప్రధాన పశ్చిమ దేశాలు ఇప్పటివరకు గుర్తించలేదు. "పాలస్తీనా దేశాన్ని గుర్తించే దిశగా మేం ముందుకు సాగాల్సిన అవసరం వుంది. బహుశా కొద్ది నెలల్లో అది జరగవచ్చు, ఎవరినో బుజ్జగించడానికి నేను ఇది చేయడం లేదు. ఒక దశలో ఇది సరైందని భావిస్తున్నందున ఈ చర్య తీసుకుంటున్నాం." అని ఫ్రాన్స్ 5 టెలివిజన్‌తో ఇంటర్వ్యూ సందర్భంగా మాక్రాన్ వ్యాఖ్యానించారు. పాలస్తీనాను ఎవరైతే సమర్థిస్తారో వారు కూడా అందుకు ప్రతిగా ఇజ్రాయిల్‌ను గుర్తించాలని సూచించారు. ఇజ్రాయిల్‌ను గుర్తించని దేశాల్లో సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, సిరియా, యెమెన్ వంటి దేశాలు వున్నాయి. సౌదీ అరేబియా అధ్యక్షతన జరిగే సమావేశంలో జూన్‌లో తమ లక్ష్య సాధన దిశగా అడుగులు పడతాయని మాక్రాన్ పేర్కొన్నారు.

## ఉత్తరప్రదేశ్, బీహార్‌లో కురిసిన భారీ వర్షాలకు 40 మందికిపైగా మృతి



లక్నో : గురువారం ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో కురిసిన భారీ వర్షాల వల్ల 40 మందికి పైగా మృతి చెందారు. ఉత్తరప్రదేశ్‌లో గురువారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వల్ల కనీసం 22 మంది అయినా మృతి చెందారు. ఇక ఈ వర్షాల దెబ్బకు 15 ఇళ్లు ధ్వంసమయ్యాయి. 45 జంతువులు చనిపోయినట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఈ సందర్భంగా మృతులకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని ప్రకటించారు.

ఈ మేరకు యోగి ఆదిత్యనాథ్ ఎక్స్ పోస్టులో వెల్లడించారు. కాగా, శుక్రవారం కూడా ఉత్తరప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో ప్రాంతీయ వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. లక్నో, వారణాసి, అయోధ్య, చందౌలీ, బారాబంకి, శ్రావస్తి, బలరామ్‌పూర్, మహారాజ్‌గంజ్, సిద్ధార్థ నగర్, ఖుషీనగర్, గోండా, బస్తీ, గోరఖ్‌పూర్, డియోరియా, ఉన్నావ్, ప్రతాప్‌గఢ్, అమేథి, సుల్తాన్‌పూర్, జౌన్‌పూర్, అంబేద్కర్ నగర్, సన్బీర్ నగర్, సుల్తాన్‌పూర్, ఎస్.ఝూజీపూర్ వంటి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనావేసింది.బీహార్‌లో ఉరుములు, మెరుపుల వర్షం వల్ల 21 మంది మృతి చెందారు. ఒకరు పిడుగుపాటుకు గురై మృతి చెందారు. ఈ వర్షాల వల్ల ఇళ్లు కూలిపోయాయి. పశువులు మృతి చెందాయి. భారీగా పంట నష్టం జరిగింది. ఈ ఘటనలో మృతులకు బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని ప్రకటించారు.

## ట్రంప్‌నకు మాంద్యం గుబులు

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ఉన్నట్టుండి ప్రపంచ దేశాలపై వేస్తున్న సుంకాలను మూడు నెలల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ విరామానికి ప్రధాన కారణం ఆ దేశం మాంద్యం భారిన పడనుందనే నివేదికలే. దీనికి తోడు సుంకాలను ఆపాలని పెట్టుబడిదారుల ఒత్తిడి పని చేసిందని రిపోర్టులు వస్తోన్నాయి. ట్రంప్ అధిక టారిఫ్‌లు ఈ నెల 9 నుంచే అమల్లోకి రావాల్సి ఉంది. చివరి నిమిషంలో ట్రంప్ వీటిని తాత్కాలికంగా నిలిపివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 46 దేశాలు, యూరోపియన్ యూనియన్‌పై సుంకాలు విధించిన తర్వాత, గ్లోబల్ మార్కెట్లలో నెలకొన్న గందరగోళం, మాంద్యం ముప్పు కారణంగా ట్రంప్ తన నిర్ణయంపై వెనక్కి తగ్గారని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. ఎవరెన్ని చెప్పినా వెనక్కు తగ్గనని చెప్పిన ట్రంప్, చివరి నిమిషంలో టారిఫ్‌లకు బ్రేక్ వేయడం విశేషం. చైనా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాన్ని మాత్రం 125 శాతం నుంచి 145 శాతానికి పెంచుతున్నట్లు ట్రంప్ గురువారం ప్రకటించడం ఆందోళనకరం.

మార్చి నాటికి ఈ సుంకాలు 10 శాతంగా ఉండగా.. ఇటీవల 34 శాతానికి పెంచారు. ఆ తర్వాత క్రమంగా హెచ్చించడం గమనార్హం.

## దక్షిణ కొరియా అధ్యక్ష పదవికి

### ప్రతిపక్ష నేత పోటీ



సియోల్: దక్షిణ కొరియా ప్రతిపక్ష నాయకుడు లీ జే-మ్యుంగ్ అధ్యక్ష పదవికి పోటీ చేయనున్నట్లు గురువారం ప్రకటించారు. డిసెంబర్ లో మార్షల్ లా ప్రకటించిన మాజీ అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ అభిశంసనను ఎదుర్కొన్నారు. దీంతో అధ్యక్ష ఎన్నికలు జూన్ 3న జరగనున్నాయి. ఈ మేరకు అసమానతలను పరిష్కరించడం, ఆర్థిక వృద్ధిపై దృష్టి పెడతానని లీ హామీ ఇచ్చారు. 2022 అధ్యక్ష ఎన్నికల్లో యూన్‌పై పోటీ చేసిన 61 ఏళ్ల లీ దేశ చరిత్రలోనే అతి తక్కువ తేడాతో ఓడిపోయారు. కానీ గత సంవత్సరం ఆయన తన లిబరల్ డెమోక్రటిక్ పార్టీని పార్లమెంటరీ ఎన్నికల్లో భారీ విజయం వైపు నడిపించారు. లిబరల్ ఓటర్ల నుండి బలమైన మద్దతు పొందుతున్నారు. ఏప్రిల్ 9న లీ ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకుడిగా పదవీ విరమణ చేశారు. తన ఎన్నికల ప్రచారంపై దృష్టి పెట్టడానికి సిద్ధమవుతున్నారు. ఏప్రిల్ 4న ప్రకటించిన గాలప్ పోల్ ప్రకారం 34% మంది లీ జే-మ్యుంగ్ తదుపరి అధ్యక్షుడిగా ఎన్నికయ్యే అవకాశం ఉందని తెలిపారు.

# చక్కని ఆరోగ్యం



## తరవాణీ అన్నంతో ఆరోగ్య ప్రయోజనాలు

రాత్రి మిగిలిపోయిన అన్నాన్ని తరవాణి అన్నం లేదా చద్దు అన్నంగా తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ముఖ్యంగా వేసవి కాలంలో టిఫిన్స్ బదులుగా ఈ తరవాణి అన్నం తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోనాలున్నాయి. దీనిలో ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి. అంతేకాదు విటమిన్ బి12 అధికంగా ఉండే అత్యంత పోషకమైన ఆహారం. ప్రస్తుతం ఎక్కువ మంది ప్రోబయోటిక్స్ గురించి చెబుతున్నారు. ఇవి ఆరోగ్యానికి మంచివని చెబుతున్నారు. అయితే ఈ ప్రోబయోటిక్స్ తో పాటు విటమిన్ బి12ని అందించే పోషకాహారం తరవాణీ అన్నం. దీనిని తినడం వలన బి12 సప్లిమెంట్లు అవసరం ఉండదు. పిల్లలు పెద్దలు అందరూ దీనిని ఉదయమే అల్పాహారంగా తినవచ్చు. అమ్మమ్మల వంటకం తరవాణీ అన్నం తయారీ విధానం ఈ రోజు తెలుసుకుందాం.. '

తరవానీ అన్నం తయారీకి కావాల్సిన పదార్థాలు: రాత్రి మిగిలిన అన్నం/ మజ్జిగ / పాలు / కరివేపాకు / ఉప్పు/ పచ్చి మిర్చి/

తయారీ విధానం: ఒక పెద్ద గిన్నె తీసుకుని అందులో మిగిలిపోయిన అన్నాన్ని వేసి కొంచెం పాలు, మజ్జిగ, ఉప్పు, కరివేపాకు, పచ్చి మిర్చి వేసి కలిపి ఒక ప్లేట్ తో కప్పండి. ఇది మర్నాడు పులిసి.. చిన్న బుడగలు కనిపిస్తాయి. ఇది తరవాణీ అన్నం తినడానికి రేడీ. ఇది మామిడికాయ ఊరగాయతో తినవచ్చు. లేదా తాలింపు వేసుకుని కూడా తినవచ్చు.

తాలింపు ఎలా వేసుకోవాలంటే: ఒక చిన్న గిన్నె పెట్టుకుని నూనె వేసి ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి, కరివేపాకు వేసి పోపు పెట్టుకోండి. దీనిని తరవానీ అన్నంలో వేసుకుని కొత్తిమీర తరుగుతో గార్నిష్ చేసుకొండి. ఇందులో ఊరగాయ, ఉల్లిపాయ, వంటి వాటిని నంజుకుని తినొచ్చు. పులియబెట్టిన అన్నం ఆరోగ్యానికి చాలా మంచిది. పులియబెట్టిన ఆహారాలలో విటమిన్ బి12 పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరానికి చల్లదనాన్నిస్తుంది. వీటిలో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉంటాయి. వడదెబ్బను నివారించడంలో సహాయపడుతుంది. భోజనం ఆలస్యం అయినా కడుపు నిండిన భావనతో, శక్తివంతంగా ఉంచుతుంది.

## తిన్న వెంటనే బాత్రూమ్‌కి వెళ్తున్నారా?

ప్రతి ఒక్కరి జీర్ణక్రియ ఒకేలా ఉండదు. వారివారి అంతర్గత వ్యవస్థను బట్టి ఇది ఉంటుంది. కొంత మంది భోజనం చేసిన వెంటనే మలవిసర్జన చేస్తారు. ఒక్కోసారి ఇలా జరిగితే పర్వాలేదు గానీ తరచూ జరిగితే మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. ప్రతి ఒక్కరి జీర్ణక్రియ ఒకేలా ఉండదు. వారివారి అంతర్గత వ్యవస్థను బట్టి ఇది ఉంటుంది. కొంత మంది భోజనం చేసిన వెంటనే మలవిసర్జన చేస్తారు. ఒక్కోసారి ఇలా జరిగితే పర్వాలేదు గానీ తరచూ జరిగితే మాత్రం నిర్లక్ష్యం చేయకూడదు. ప్రతిరోజూ ఇలా జరుగుతుంటే మాత్రం దానిని గ్యాస్ట్రోకోలిక్ రిఫ్లెక్స్ అని అర్థం చేసుకోవాలి. ఈ సమస్య ఉన్న వారిలో తిన్నవెంటనే జరిగే సహజమైన ప్రతిచర్య. వైద్యుల అభిప్రాయం ప్రకారం.. తిన్న వెంటనే బాత్రూమ్‌కి వెళ్లాలని అనిపిస్తే మీ జీర్ణక్రియ చాలా వేగంగా ఉందని అర్థం కాదు. అంటే అది



మీ శరీరం నుంచి వచ్చే సహజ ప్రతిస్పందన. తరచుగా మలవిసర్జన చేయడం అంటే మీరు సాధారణంగా చేసే దానికంటే ఎక్కువసార్లు మలవిసర్జన చేస్తున్నారని అర్థం. మీరు ప్రతిరోజూ మలవిసర్జన చేసే విధానంలో అకస్మాత్తుగా తేడాను గమనించినట్లయితే మీ ప్రేగులలో ఏదో మార్పు వచ్చిందని అర్థం చేసుకోవాలి. తరచుగా మలవిసర్జన జరగడానికి అతిసారం లేదా మలబద్ధకం మాత్రమే కారణం కాదు. ఇది ఇతర సమస్యల వల్ల కూడా జరగవచ్చు. రోజుకు ఒకటి నుండి మూడు సార్లు మలవిసర్జన చేయడం సాధారణం. జీర్ణక్రియ వేగం కూడా ప్రతి వ్యక్తి శరీర రకాన్ని బట్టి మారుతుంది. మీ ప్రేగు ఆరోగ్యం, కార్యకలాపాల స్థాయిలు, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, మందులు, ఓవర్-ది-కౌంటర్ సప్లిమెంట్లు వంటి కారణాల వల్ల తరచుగా ఇలా సంభవించవచ్చు. ఈ సమస్య మళ్ళీ మళ్ళీ వస్తే వైద్యుడిని సంప్రదించడం మంచిది. నిజానికి, గ్యాస్ట్రోకోలిక్ రిఫ్లెక్స్ అనేది ఒక శారీరక రిఫ్లెక్స్. ఇది భోజనం తిన్న వెంటనే మీ దిగువ జీర్ణశయాంతర ప్రేగులలో కదలికను ప్రేరేపిస్తుంది. దీనిని ఒక వ్యాధిగా పరిగణించనప్పటికీ మీ శరీరం ఎక్కువ ఆహారం తీసుకోవడానికి స్థలం కల్పించడంలో సహాయపడే సాధారణ ప్రతిస్పందన. నిపుణుల అభిప్రాయం ప్రకారం, గ్యాస్ట్రోకోలిక్ రిఫ్లెక్స్ పెద్దలలో కడుపు తిమ్మిరి, నొప్పి, తీవ్రమైన విరేచనాలు వంటి లక్షణాలను కలిగిస్తుంది ప్రభావితం చేస్తుంది. ఇలాంటి వారికి ఆహారం కడుపులోకి ప్రవేశించగానే మీ శరీరం కొన్ని హార్మోన్లను విడుదల చేస్తుంది. అందుకే ఈ లక్షణాలు కనిపిస్తాయని వైద్యులు చెబుతున్నారు. గ్యాస్ట్రోకోలిక్ రిఫ్లెక్స్‌కు కారణాలు ఇవే.. IBS వంటి కొన్ని జీర్ణ సమస్యలు, ఆందోళన, ఉదరకుహర వ్యాధి, ప్రాసెస్ చేసిన ఆహారాలు తీసుకోవడం, ఆహార అలెర్జీలు, తాపజనక ప్రేగు వ్యాధి, కృత్రిమ తీపి పదార్థాలు, ఇతర విరేచరనాలకు కారణమయ్యే మందుల అధిక వినియోగం, ఆహారం ద్వారా వచ్చే బాక్టీరియా, పరాన్నజీవులు, వైరల్ ఇన్ఫెక్షన్ వంటి కారణాల వల్ల ఇలా జరుగుతుంది.

## లంచ్ బాక్స్ ప్రిపేర్ చేసేటప్పుడు

### ఈ తప్పులు చేస్తున్నారా?

వేసవిలో ఆహారం త్వరగా పాడైపోతుంది. ముఖ్యంగా ఈ కాలంలో స్నాక్స్ లేదా లంచ్ బాక్స్‌లు ప్యాక్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. లేదంటే ఇది ఖచ్చితంగా మీ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఆలస్యమైందని ఆఫీసుకి లేదా కాలేజీకి వేడి ఆహారాన్ని బాక్స్‌లో కుక్కి తీసుకెళ్లడం సరికాదు. ఇలా చేస్తే వేసవిలో ఆహారం త్వరగా పాడైపోతుంది. మీరు ఇలాగే చేస్తూ ఉంటే మీ పద్ధతి మార్చుకోండి. ఈ కింది సాధారణ నియమాలను పాటించారంటే వేసవిలో కూడా మీ మధ్యాహ్న భోజనాన్ని తాజాగా, ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.



ఎలాగంటే.. తాజా పండ్లు, టమోటాలు, దోసకాయలు, ఆకుకూరలు వంటి కొన్ని ఆహారాలు త్వరగా చెడిపోతాయి. కాబట్టి మధ్యాహ్న భోజనానికి ఎక్కువసేపు తాజాగా ఉండే ఆహారాన్ని తీసుకెళ్లడం బెటర్. వీటికి బదులుగా మధ్యాహ్న భోజనంలో రోటీ, పప్పు, అన్నం, శాండ్‌విచ్‌లు తినవచ్చు. మీ ఆఫీసులో రిఫ్రిజిరేటర్ ఉంటే అందులో ఆహారాన్ని భద్రపరచుకోవచ్చు. ఇది ఆహారం త్వరగా చెడిపోకుండా నిరోధిస్తుంది. వేసవిలో మీ ఆహారాన్ని సురక్షితంగా ఉంచడానికి గాలి చొరబడని బాక్స్‌లను ఉపయోగించాలి. ఇది ఉష్ణోగ్రతను నియంత్రించడంలో సహాయపడుతుంది. అటువంటి లంచ్ బాక్స్‌లో మధ్యాహ్న భోజనాన్ని ఉంచడం వల్ల అది తాజాగా ఉండటమే కాకుండా, ఆహారం రుచిని కాపాడటానికి కూడా సహాయపడుతుంది. అలాగే వేసవిలో వంట చేసేటప్పుడు, శరీరానికి వేడి చేసే మసాలా దినుసులు ఉపయోగించకపోవడమే మంచిది. ఎక్కువ మసాలాతో తయారుచేసిన ఆహారం ఆరోగ్యానికి మంచిది కాదు. అవి వేడికి త్వరగా చెడిపోతాయి. అటువంటి ఆహారాలను తేలికపాటి మసాలా దినుసులతో తయారు చేయాలి. తద్వారా అవి ఎక్కువ కాలం తాజాగా ఉంటాయి. ఉదయం అందరూ ఆఫీసుకి వెళ్ళే తొందరలో ఉంటారు. ఈ సమయంలో వేడి ఆహారాన్ని ప్యాక్ చేసుకోకూడదు. ఆహారం చెడిపోకుండా ఉండాలంటే ముందే కొద్దిగా చల్లబరచాలి. ఆ తర్వాత బాక్స్‌లో ప్యాక్ చేయాలి. చాలా మంది రాత్రిపూట తయారుచేసిన ఆహారాన్ని ఉదయం ఆఫీస్‌కి తీసుకెళ్తుంటారు. కానీ దీనికి దూరంగా ఉండాలి. ఈ రకమైన ఆహారాలు ముఖ్యంగా వేసవిలో త్వరగా చెడిపోతాయి. కాబట్టి ఉదయం ఉడికించిన ఆహారం మాత్రమే మధ్యాహ్నం వరకు తాజాగా ఉంటుంది.

## తినే విధానమే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష



నేటి ఆధునిక జీవనశైలి మన అలవాట్లను పూర్తిగా మార్చేశాయి. ఎంతగా అంటే మన ఆరోగ్యాన్ని కూడా పూర్తిగా మార్చేసింది. ఆరోగ్యం విషయంలో మన పెద్దలు చెప్పిన నియమాలను మనం పాటించాలి. మనం వానిని మన భవిష్యత్ తరాలకు నేర్పించాలి. ముఖ్యంగా ప్రతి ఇంట్లో మన పెద్దలు ఆహారం గురించి ఎప్పుడూ కొన్ని నియామాలు చెబుతుంటారు. అది మనపై చూపే ప్రభావాల గురించి కూడా తరచూ హెచ్చరిస్తుంటారు. మన ఆరోగ్యానికి, దీర్ఘాయువుకు ఆహారపు అలవాట్లు చాలా ముఖ్యమైనవి. ఆహారం తీసుకునేటప్పుడు పాటించాల్సిన నియమాలు ఏమిటో తెలిస్తే.. అస్తవ్యస్తమైన మన జీవనశైలి కారణంగా ఎంత పెద్ద చిక్కుల్లో చిక్కుకున్నామో తెలుస్తుంది. వీటిని తెలుసుకోవాలంటే మన ఇళ్లలోని పెద్ద వాళ్లను ఓల్డేజ్ హోమ్‌కు తరలించకుండా ఇంట్లోనే ఉంచుకోవాలి. వేరు కాపురాలకు బదులు ఉమ్మడి కుటుంబాలను కొనసాగించాలి. ఇంట్లో పెద్దొళ్లు ఉంటే ఇలాంటి చిన్న చిన్న సమస్యలు ప్రాణాంతకంగా మార్చుకోకుండా ఎప్పటికప్పుడు హెచ్చరిస్తుంటారు. అందుకే ఆరోగ్యం, ఆచారాలు, నమ్మకాలు, జీవనశైలి విషయంలో పెద్దల సలహా ఉత్తమమైనది. సరైన అలవాట్లు లేకపోతే చిన్న వయసులోనే గుండెపోటు, ఊబకాయం వంటి అనేక ఇతర ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. ఆహార అలవాట్లే మన సోమరితనానికి కూడా మూలకారణం. నేటి బిజీ షెడ్యూల్‌లో ప్రతిదీ హడావిడిగా మారిపోయింది. దీంతో ఉరుకులు పరుగులు తీస్తూ వేగంగా భోజనం తినేసి మమా అనిపించేస్తుంటాం. ముఖ్యంగా ఆహారం విషయానికి వస్తే పెద్దలు దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తారు. ఇది సరైన పద్ధతి కాదని వారు చెబుతారు. ఎందుకంటే ఆహారం ఆరోగ్యానికి, మనసుకు సంబంధించినది. అందుకే మన ఆలోచనలు మన ఆహారంతో సరిపోలుతాయి. ఇలా వేగంగా భోజనం తినడం వల్ల ఆహారం వృధా అవుతుంది. అలాంటి ఆహారం కడుపులో జీర్ణం కాదు. హిందూ మతంలో ఆహారాన్ని బ్రహ్మ అని అంటారు. మనం అలాంటి ఆచారాన్ని అనుసరిస్తే, అది మనకు శాపంగా మారుతుంది. అన్నపూర్ణ దేవిని అవమానించినట్లే అవుతుందని పెద్దలు అంటారు. హిందూ మతంలో ఆహారాన్ని తయారుచేసే ప్రక్రియ కూడా పూజ లాంటిది. కాబట్టి ఆహారాన్ని స్వచ్ఛమైన మనస్సుతో, మంచి భావాలతో తీసుకోవాలి. ఆహారం వేగంగా తినడం మంచిది కాదు. ఇది అనారోగ్యానికి దారి తీస్తుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. వేగంగా తినడం ఆరోగ్యానికి హానికరం. ఇది జీర్ణం కావడానికి అధికా సమయం తీసుకుంటుంది. అక్కడి నుంచి ఒక్కొక్క సమస్య ప్రారంభమవుతుంది. చివరికి ఆస్పత్రిపాలవడం, లక్షల డబ్బు ఖర్చు చేయడం వరకు దారి తీస్తుంది.

## లెమన్ టీ ఆరోగ్యానికి మంచిదే..

లెమన్ టీ అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఇచ్చే ప్రసిద్ధ పానీయం. ఖచ్చితంగా చెప్పాలంటే ఈ టీలో "టీ" లేదు. తేనె, నిమ్మరసం, వేడి నీరుతో చేసే పానీయం. మిల్క్ తో చేసిన టీ కంటే నిమ్మకాయ టీ ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. వేడిగా లేదా చల్లగా త్రాగగలిగే



చక్కని పానీయం. దీనిని కొంతమంది తాగకుండా ఉండాలి. పాల టీ కంటే నిమ్మకాయ టీ ఆరోగ్యానికి ఎక్కువ ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా ఎవరైనా బరువు తగ్గాలని ఆలోచిస్తుంటే.. వీలైనంత ఎక్కువగా నిమ్మకాయను ఉపయోగించవచ్చు. నిమ్మకాయలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఏ సీజన్‌లోనైనా మీ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి తేనే,నిమ్మరసం కలిపి గోరువెచ్చని నీరు త్రాగవచ్చు. ఇలా చేయడం వల్ల మీరు రోజంతా చురుగ్గా ఉంటారు నిమ్మకాయ టీ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. అదే సమయంలో కొంతమందికి ఈ టీ తాగడం వల్ల కూడా హాని జరగవచ్చు. పుల్లని ఆహారాలంటే అలెర్జీ: పుల్లని పదార్థాలు తినడం వల్ల అలెర్జీ ఉన్నవారు నిమ్మకాయ టీ అస్సలు తాగకూడదు. నిమ్మకాయ టీలో తేనె లేదా ఇతర వస్తువులను జోడిస్తే.. అది తీవ్రమైన అలెర్జీకి కారణమవుతుంది. లెమన్ టీని తాగడం వల్ల దురద, మంట వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు నోరు , గొంతులో వాపు సమస్య కూడా కలగవచ్చు. అసిడిటీ సమస్య ఉన్నవారు: అసిడిటీ సమస్య ఉన్నవారు నిమ్మకాయ టీ కూడా తాగకూడదు. గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ వ్యాధిలో, నిమ్మకాయ టీ తాగడం వల్ల కడుపు ఆమ్లం పెరుగుతుంది. దీని కారణంగా, గుండెల్లో మంట, వికారం వంటి సమస్యలు వస్తాయి. అటువంటి పరిస్థితిలో ఖచ్చితంగా నిమ్మకాయ టీకి దూరంగా ఉండండి. మైగ్రేన్ రోగులు: లెమన్ టీలో టైరమైన్ అనే అమైనో ఆమ్లం ఉంది. దీనివల్ల మైగ్రేన్ రోగి సమస్యలను ఎదుర్కొంటారు. మైగ్రేన్ రోగులు నిమ్మకాయ టీ తాగకూడదు ఎందుకంటే ఇది మైగ్రేన్ పెరగడానికి కారణమవుతుంది. దీనివల్ల తలనొప్పి సమస్య వస్తుంది. దంతాల కుహరం: నిమ్మకాయలో విటమిన్ సి చాలా ఎక్కువగా ఉంటుంది. దీని స్వభావం సిట్రస్ కనుక లెమన్ టీని ఎక్కువగా తాగితే దంతాల ఎనామిల్‌కు తీవ్ర నష్టం కలిగిస్తుంది. దీని కారణంగా దంతాల కుహరం సమస్య ఏర్పడవచ్చు.

వీటితో పాటు, దంతాలలో పుల్లదనం, నొప్పి కూడా కలగవచ్చు. ఎవరికైనా దంత సమస్యలు ఉంటే నిమ్మకాయ టీ తాగవద్దు. ఈ వ్యాధులకు మందులు తీసుకుంటుంటే నిమ్మకాయ టీ తాగకండి: ఎవరైనా అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, డయాబెటిస్, మైగ్రేన్ వంటి ఏదైనా వ్యాధికి క్రమం తప్పకుండా మందులు తీసుకుంటుంటే నిమ్మకాయ టీ తాగకూడదు. ఎందుకంటే ఇది అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది.

## గుండెపోటు ముందు కనిపించే లక్షణాలు

ఈ మధ్యకాలంలో గుండెపోటుతో మరణించారన్న వార్తలు తరచూ వింటున్నాం. కానీ గుండెపోటు అనేది అకస్మాత్తుగా రాదని, ముందస్తు హెచ్చరికలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. గుండెపోటు వచ్చే వారం రోజుల ముందే ఈ లక్షణఆలు కనిపించడం మొదలవుతాయి. ఈ హెచ్చరికలను నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరం. కొందరు నిపుణులు గుండెపోటు లక్షణాలు 1-2 నెలల ముందే కనిపిస్తాయని, వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. ఛాతీలో అసౌకర్యం లేదా నొప్పి: ఛాతీ మధ్యలో ఒత్తిడి, బిగుతు లేదా నొప్పి ఉండవచ్చు, ఇది కొన్ని నిమిషాలు లేదా ఎక్కువసేపు ఉండవచ్చు. సాధారణంగా ఎడమ చేతిలో నొప్పి మొదలై.. రెండు చేతులకూ పాకవచ్చు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది: ఊపిరి తీసుకోవడంలో ఆటంకం కలగడం



లేదా శ్వాస ఆడకపోవడం, అన్నటికంటే ముఖ్యంగా ఛాతీ నొప్పితో కలిసి వస్తే. వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. అలసట లేదా బలహీనత: అసాధారణమైన అలసట, శరీరం బలహీనంగా అనిపించడం, ముఖ్యంగా స్త్రీలలో ఈ లక్షణం స్పష్టంగా కనిపిస్తుంది. నేషనల్ హార్ట్, బ్లడ్ అండ్ లంగ్ ఇన్స్టిట్యూట్ ప్రకారం పురుషుల కంటే మహిళల్లో ఈ లక్షణం ఎక్కువగా కనిపిస్తుంది. చేయి, భుజం లేదా దవడలో నొప్పి: ఛాతీ నుండి ఎడమ చేయి, భుజం లేదా దవడ వైపు వ్యాపించే నొప్పి లేదా అసౌకర్యం. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను కలవాలి. వికారం లేదా చెమటలు: కడుపులో అసౌకర్యం, వాంతులు వచ్చేలా ఉండటం లేదా చల్లని చెమటలు పట్టడం వంటివి కూడా గుండె పోటుకు సంకేతాలు అని చెప్పవచ్చు. తల తిరగడం లేదా మూర్ఛ: రక్తప్రవాహం తగ్గడం వల్ల తల తిరగడం లేదా స్పృహ కోల్పోయే భావన కలగడం కూడా హార్ట్ అటాక్ కు సంకేతాలు. ఇలాంటి సమయం లో వెంటనే వైద్యుడిని కలవడం మంచిది.

# సినిమా




## ‘ప్రేమకు జై’ రిలీజ్ డేట్ ఫిక్స్

వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కే సినిమాలపై ప్రేక్షకులకు ఎప్పుడూ క్యూరియాసిటీ ఉంటుంది. అలా ఓ గ్రామీణ నేపథ్యంలో యాదార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన మూవీ ‘ప్రేమకు జై’. అనిల్ బురగాని, జ్వలిత జంటగా, శ్రీనివాస్ మల్లం దర్శకత్వంలో అనసూర్య నిర్మించిన ఈ సినిమా ఈ నెల (ఏప్రిల్) 11న థియేటర్‌లలో విడుదల అవుతోంది. ఈ వైవిధ్యమైన ప్రేమ కథ చిత్రం ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటి వరకు తెరపై చూడని ఓ లవ్‌స్టోరీని చూపించబోతున్నట్టు చిత్రయూనిట్ ప్రకటించింది. ప్రచార చిత్రాలు ఇప్పటికే వైరల్‌గా మారాయి. ఈ సందర్భంగా ‘ప్రేమకు జై’ దర్శకుడు మల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ... “పల్లెటూరి నేపథ్యంలో వాస్తవంగా జరిగిన ఓ సంఘటన ఆధారంగా ఈ సినిమా తెరకెక్కించాం. మా హీరో హీరోయిన్లు అనిల్ బురగాని, జ్వలిత బాగా చేశారు. మా టీం అందరి కృషి వల్ల ఈ సినిమా ఇంత బాగా వచ్చింది. క్వాలిటీ విషయంలో నిర్మాత రాజీ పడలేదు. ఎంతో సహకరించారు. శుక్రవారం థియేటర్‌లలో విడుదలయ్యే ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాం” అని అన్నారు.

## రామ్‌చరణ్ నాకు చాలా క్లోజ్.. సత్య కాళ్లు మొక్కిన గ్లోబల్ స్టార్



బుల్లితెర యాంకర్ ప్రదీప్ మాచిరాజు ఆచితూచి సినిమాలు చేస్తున్నాడు. ఈసారి అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి మూవీ తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఏప్రిల్ 11న ఈ చిత్రం విడుదల కానుంది. దీంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ స్పీడు పెంచింది. తాజాగా ఈ మూవీకి సపోర్ట్ చేసేందుకు గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ముందుకు వచ్చాడు.


గ్లోబల్ స్టార్‌కు ఫస్ట్ టికెట్

ఇందుకు సంబంధించిన ఓ సరదా వీడియోను చిత్రయూనిట్ విడుదల చేసింది. అందులో ప్రదీప్.. ఫస్ట్ డే మార్నింగ్ షో.. ఫస్ట్ టిక్కెట్టు గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌కు ఇవ్వాలనుకుంటున్నట్లు వెల్లడించాడు. అది విన్న సత్య.. రామ్‌చరణ్ తనకు చాలా క్లోజ్.. నేను ఏది చెప్తే అంత అంటూ బిల్డప్ కొట్టాడు.

## షాపింగ్ మాల్ ఓపెనింగ్స్‌కి కూడా కమిట్‌మెంట్స్ అడుగుతారు

సినీ ఇండస్ట్రీకి సంబంధించిన సమస్యలలో కాస్టింగ్ కౌచ్ సమస్య ఒకటి. ఇటీవలి కాలంలో దీని గురించి ఎక్కువగా మనం వింటున్నాం. పలువురు నటీమణులు పలు సందర్భాలలో కాస్టింగ్ కౌచ్ గురించి మాట్లాడుతూ వార్తలలో నిలుస్తుంటారు. ఒకప్పుడు లైంగిక వేధింపుల గురించి ఎవ్వరు అంతగా మాట్లాడలేదు కాని ఈ మధ్య మాత్రం ధైర్యంగా మీడియా ముందుకు వచ్చి తాము ఎదుర్కున్న సమస్యలను బయట పెడుతున్నారు.. తాజాగా ఓ హీరోయిన్ ఇండస్ట్రీలో చాలా మంది కమిట్మెంట్స్ అడుగుతారని.. సినిమా ఛాన్స్‌ల కోసమే కాదు షాపింగ్ మాల్ ఓపినింగ్స్ కు కూడా కమిట్మెంట్ అడుగుతారని చెప్పి పెద్ద బాంబ్ పేల్చింది. సునీల్ హీరోగా నటించిన భీమవరం బుల్లోడు సినిమాలో హీరోయిన్‌గా నటించిన ఎస్తేర్ నోరోన్హా అందరికి గుర్తుండే ఉంటుంది. ఈ అమ్మడు 2013లో పూరి జగన్నాధ్ తమ్ముడు సాయిరామ్ శంకర్ హీరోగా నటించిన ‘1000 అబద్దాలు చిత్రంతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. అయితే ఈ మూవీతో ఈ అమ్మడుకు అంత గుర్తింపు రాలేదు. ఆ తరువాత ‘భీమవరం బుల్లోడు’సినిమాలో నటించి.. ఓ మాస్తరు విజయాన్ని అందుకుంది. అయితే ఎస్తర్ నోరోన్హ కు అనుకున్న స్థాయిలో అవకాశాలు అయితే రాలేదు. జయ జానకి నాయక, జులియెట్ లవర్ ఆఫ్ ఇడియట్ ఇలా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసిన ఏ చిత్రం కూడా మంచి విజయం సాధించలేదు. చేసింది తక్కువ సినిమాలే అయినా ప్రేక్షకులకు బాగా నచ్చేసింది ఈ అమ్మడు. సింగర్ నోయల్ ప్రేమించి పెళ్లి చేసుకొని ఆ తర్వాత అతని నుండి విడిపోయి మీడియా ముందుకు వచ్చి చాలా హంగమా చేసింది. పెళ్లైన కేవలం 16 రోజులకే వారికి మనస్పర్ధలు వచ్చాయి. దీంతో ఆరు నెలలకే తమ వివాహ బంధాన్ని తెంచుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఎస్తేర్ నోరోన్హా మాట్లాడుతూ ..హీరోయిన్ గా ఎదగాలంటే చెడ్డ దారిలో వెళ్లి త్వరగా స్టార్ అవ్వొచ్చు.. కానీ అది నాకు ఇష్టం లేదు. మిగతా హీరోయిన్స్ మాదిరిగా నేను కమిట్‌మెంట్స్‌కి ఒప్పుకొని ఉంటే పెద్ద హీరోయిన్ అయ్యే దానిని. షాపింగ్ మాల్స్ ప్రారంభోత్సవానికి కూడా కమిట్మెంట్స్ అడుగుతారు అందుకే నేను వాటికి కూడా దూరంగా ఉంటాను అని ఎస్తేర్ పేర్కొంది. ప్రస్తుతం ఈ అమ్మడి కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.





## రవితేజ ‘మాస్ జాతర’ నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్


మాస్ మహరాజా రవితేజ హిట్టు కొట్టి చాలా కాలమవుతుంది. అప్పుడెప్పుడో ధమాకాతో హిట్టు అందుకున్న ఈ మాస్ హీరో ఆ తర్వాత మళ్లీ విజయం చూడలేదు. గతేడాది వచ్చిన ఈగల్, మిస్టర్ బచ్చన్ చిత్రాలు పరాజయం అందుకున్నాయి. దీంతో ఎలాగైన హిట్టు కొట్టాలనే కసి మీదా ఉన్నాడు. ఈ క్రమంలోనే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘మాస్ జాతర’ ‘మనదే ఇదంతా’ ట్యాగ్‌లైన్. ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం మే 9న థియేటర్‌లలో సందడి చేయనుంది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. తు మేర లవర్ అంటూ సాగే ఫస్ట్ సింగిల్‌ను ఏప్రిల్ 14న విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. ఈ సినిమాలో రవితేజ క్లాసిక్ పాటలలో ఒకటైన ఇడియట్ సినిమాలోని చూపులతో గుచ్చి గుచ్చి చంపకే పాటను ఇందులో రీమిక్స్ చేస్తున్నట్లు సమాచారం. ఇక టైటిల్‌కు తగినట్లుగానే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండబోతుందని చిత్రబృందం వెల్లడించింది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్నందిస్తున్నారు.

# బంగ్లాదేశ్‌కు భారత్ షాక్



**న్యూఢిల్లీ :** బంగ్లాదేశ్ లో కొత్త ప్రభుత్వం భారత వ్యతిరేక విధానాలు పాటిస్తోంది. దీంతో భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ కు షాక్ ట్రీట్ మెంట్ ఇచ్చింది. ఇకపై భారత భూభాగం మీదుగా బంగ్లాదేశ్ ఇతర దేశాలకు చేసే ఎగుమతులకు అనుమతిని రద్దు చేసింది. ఒక దేశం పక్క దేశం భూభాగం మీదుగా ఇతర దేశాలకు ఎగుమతులు చేసే ప్రక్రియను ట్రాన్స్‌షి ప్‌మెంట్ అని అంటారు. భారత ప్రభుత్వం.. బంగ్లాదేశ్‌కు ఇస్తున్న ముఖ్యమైన ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయాన్ని రద్దు చేసినట్టు ప్రకటించింది. 2020లో బంగ్లాదేశ్‌కు ఈ సదుపాయాన్ని భారత ప్రభుత్వం అందించింది. దీని ద్వారా బంగ్లాదేశ్ తన ఎగుమతి సరుకులను భారతదేశంలోని భూభాగం మీదుగా ఉన్న ల్యాండ్ కస్టమ్స్ స్టేషన్లను ఉపయోగించి భారత ఓడరేవులు, విమానాశ్రయాలకు పంపించి, అక్కడి నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఉండేది. కానీ ఇప్పుడు అలా కుదరదని ఇండియా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది. భారత్ తీసుకున్న ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వచ్చింది. ఈ ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయం ద్వారా బంగ్లాదేశ్ తన సరుకులను నేపాల్, భూటాన్ వంటి దేశాలకు వేగంగా, తక్కువ ఖర్చుతో రవాణా చేయగలిగేది. అయితే భారత ప్రభుత్వం ఈ సదుపాయాన్ని నిలిపివేయడానికి అనేక కారణాలను పేర్కొంది. భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ చెప్పిన ప్రకారం.. బంగ్లాదేశ్ కు ఈ సదుపాయం ఉండడంతో ఆ దేశం ఎగుమతుల కారణంగా భారత దేశంలోని విమానాశ్రయాలు, ఓడరేవులు అధిక రద్దీ సమస్య ఎదురవుతోంది. దీని వల్ల సరుకు రవాణాలో ఆలస్యం ఏర్పడుతున్నది. దీంతో పాటు భారత ఎగుమతుల వ్యయం కూడా పెరుగుతోంది. ఈ రద్దీ భారత ఎగుమతులకు ఆటంకంగా మారడంతో ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. అయితే ఈ నిర్ణయం వెనుక రాజకీయ పూర్వాపరాలు కూడా ఉన్నాయని కొంతమంది విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ ఇటీవల చైనాలో పర్యటించారు. ఆ సందర్భంగా భారత ఈశాన్య ప్రాంతాన్ని ల్యాండ్‌లాక్డ్ ప్రాంతంగా వ్యాఖ్యానిస్తూ, ఆ ప్రాంతంలో చైనా ఆర్థిక ప్రభావాన్ని విస్తరించాలని సూచించారు. ఈ వ్యాఖ్యలు భారత ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయని, అందుకే ప్రతిస్పందనగా భారత ప్రభుత్వం ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయాన్ని రద్దు చేసిందని విశ్లేషకులు అంటున్నారు. భారతదేశం తీసుకున్న ఈ నిర్ణయం బంగ్లాదేశ్ ఎగుమతులపై తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా అక్కడి రెడీమేడ్ గార్మెంట్ పరిశ్రమ దీనివల్ల గణనీయంగా నష్టపోవచ్చని అంచనా. ఈ సదుపాయం లేకపోవడం వల్ల బంగ్లాదేశ్ ఎగుమతిదారులు రవాణా ఆలస్యాలు, అధిక ఖర్చులు, వ్యాపారంలో అనిశ్చితి వంటి సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా నేపాల్, భూటాన్, మయన్మార్ వంటి దేశాలతో బంగ్లాదేశ్ చేస్తున్న వ్యాపారం కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇప్పటికే అమెరికా విధించిన అధిక సుంకాల వల్ల ఇబ్బందుల్లో ఉన్న బంగ్లాదేశ్‌కు ఇది మరో పెద్ద ఆర్థిక సమస్యగా మారింది. ఈ సందర్భంగా అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ, ఈ నిర్ణయం ఈశాన్య భారత భద్రతను పరిరక్షించాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిబద్ధతను చాటుతుందని అన్నారు. బంగ్లాదేశ్ ట్రాన్స్‌షిప్‌మెంట్ రద్దు నిర్ణయాన్ని భారత దుస్తుల పరిశ్రమ కూడా స్వాగతించింది. అయితే ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయం రద్దు కావడం వల్ల భారత్ ? బంగ్లాదేశ్ వాణిజ్య సంబంధాలపై గణనీయమైన ప్రభావం పడే అవకాశముంది. ఇది రెండు దేశాల మధ్య ఉనికిలో ఉన్న దౌత్య సంబంధాలలో ఉద్రిక్తతలను ప్రతిబింబిస్తుంది. ఇకపై బంగ్లాదేశ్ తమ ఎగుమతుల కోసం కొత్త మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఏర్పడినంది.

# ఏఐ రాకతో సాంకేతిక యుద్ధం జరుగుతోంది



**చెన్నై:** రాజకీయ, సైనిక లక్ష్యాలను సాధించుకునేందుకు కొందరు సైబర్ దాడులను సాధనాలుగా వినియోగిస్తున్నారని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడం కూడా ఇందులో ఓ భాగమని వ్యాఖ్యానించారు. తమిళనాడులోని డిఫెన్స్ సర్వీస్ స్టాఫ్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న సంఘర్షణలు, పరిస్థితులు సంప్రదాయ యుద్ధాలకు భిన్నంగా మారుతున్నాయని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. "నానాటికీ అభివృద్ధి చెందుతున్న సాంకేతికత మానవ ప్రమేయం లేని వ్యవస్థను సృష్టిస్తోంది. చాలా విషయాలను ఏఐ అంచనా వేయడం చూస్తున్నాం. ఇప్పుడు సంప్రదాయ యుద్ధాలు (భూమి, జల, వాయు మార్గాల్లో చేసే యుద్ధం) చేసుకునే కాలం పోయింది. ఏఐ రాకతో సాంకేతిక యుద్ధం జరుగుతోంది" అని ప్రసంగించారు.

**భారత్‌కు తహవ్వుర్ రాణా.. సిద్ధంగా బుల్లెట్‌ప్రూఫ్ వాహనం, కమాండోలు**

"ప్రస్తుతం మనమంతా 'గ్రే జోన్', హైబ్రిడ్ యుద్ధ శకంలో ఉన్నాము. రాజకీయ, సైనిక లక్ష్యాలను సాధించుకోవడానికి కొందరు సైబర్ దాడులను వినియోగిస్తున్నారు. ఆర్థిక యుద్ధం అనేది ఒక్క తూటా కూడా పేల్చకుండా రాజకీయ, సైనిక లక్ష్యాలను అమలుచేయగలవు. అందుకే వీటిని సాధనాలుగా మలుచుకుంటున్నారు. సైబర్, అంతరిక్షం, సమాచార యుద్ధాలు కూడా సంప్రదాయ యుద్ధంలా ఎంతో శక్తిమంతమైనవి. వీటితో పోరాడేందుకు బహుళ- డొమైన్ వాతావరణంలో సాయుధ దళాలు కలసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉంది" అని నొక్కి చెప్పారు. "మన పొరుగునున్న ప్రాంతాల నుంచి మనపై పరోక్ష యుద్ధం జరుగుతోంది. అక్కడినుంచి ఉగ్రవాద ముప్పుతో ఇది మరింత తీవ్రమవుతోంది. సైబర్ దాడులకు బలికాకుండా ఉండాలంటే మనమంతా కలిసి పోరాడాలి" అని అన్నారు.

# అక్రమ వలసదారుల ఆస్తులు జప్తు

**వాషంగ్టన్ :** గ్రేట్ అమెరికా మేక్ ఎగైన్ నినాదంలో అగ్రరాజ్యం ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచారు డొనాల్డ్ ట్రంప్. ఆయన జనవరి 20, 2025న బాధ్యతలు చేపట్టారు. దూకుడైన పాలన, సంచలన నిర్ణయాలతో అటు అమెరికన్లను, ఇటు ప్రపంచ దేశాలను భయపెడుతున్నారు. ఇప్పటికే వలసవాదులపై కఠిన ఆంక్షలు విధిస్తున్నారు. అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. తాజాగా మరో నిర్ణయం తీసుకున్నారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులపై కఠిన చర్యలకు ఉపక్రమించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో స్వీయ బహిష్కరణ (సెల్ఫ్ డిపోర్టేషన్) ద్వారా దేశం వీడాలని, లేకుంటే రోజుకు దాదాపు రూ. 86,000 జరిమానాతో పాటు ఆస్తుల జప్తు, జైలు శిక్ష వంటి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తోంది. ఈ కథనం ట్రంప్ యంత్రాంగం యొక్క కొత్త విధానాలు, జరిమానా విధానం, సామాజిక-ఆర్థిక పరిణామాలను వివరిస్తుంది. హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం అక్రమ వలసదారులను స్వీయ బహిష్కరణకు ప్రోత్సహించేందుకుహోమ్ యాప్‌ను ప్రవేశపెట్టింది. ఈ యాప్ ద్వారా నమోదు చేసుకొని దేశం వీడితే సురక్షితమని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని అధికార ప్రతినిధి ట్రిసియా మెక్‌లిన్ వెల్లడించారు. మార్చి 31న సోషల్ మీడియా ద్వారా ఈ విషయాన్ని స్పష్టం చేసిన , తనిఖీల్లో పట్టుబడితే సంపాదించిన ఆస్తులు కూడా కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ విధానం అక్రమ వలసదారుల్లో భయం కలిగించి, వారిని స్వచ్ఛందంగా దేశం వీడేలా చేయడమే లక్ష్యంగా కనిపిస్తోంది. ట్రంప్ పరిపాలన అక్రమ వలసదారులపై రోజుకు 998 డాలర్ల (సుమారు రూ. 86 వేల) జరిమానా విధించే ఆదేశాలను జారీ చేసింది. సెల్ఫ్ డిపోర్టేషన్ యాప్‌లో నమోదు చేసుకొని దేశం వీడని వారిపై



1,000 నుంచి 5 వేల డాలర్ల వరకు జరిమానా విధించనున్నారు. ఈ జరిమానాలు చెల్లించకపోతే ఆస్తుల జప్తు, జైలు శిక్ష వంటి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాక, బహిష్కరణ ఆదేశాలను ఉల్లంఘించిన వారు భవిష్యత్తులో అమెరికాకు తిరిగి రావడానికి అవకాశం కోల్పోతారని స్పష్టం చేసింది. ఈ చర్యలు అక్రమ వలసలను నియంత్రించడంలో భాగమని ట్రంప్ యంత్రాంగం పేర్కొంటోంది. ఈ జరిమానా విధానం 1996లో తీసుకొచ్చిన ఇమిగ్రేషన్ చట్టంలో భాగం. ట్రంప్ తన మొదటి పరిపాలనలో (2017-2021) ఈ చట్టాన్ని అమలు చేసి, తొమ్మిది మంది అక్రమ వలసదారులపై జరిమానాలు విధించారు. అయితే, కొన్ని కేసుల్లో ఈ జరిమానాలు ఉపసంహరించబడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బైడెన్ పరిపాలన ఈ జరిమానా విధానాన్ని నిలిపివేసింది. ఇప్పుడు ట్రంప్ మళ్లీ ఈ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నారు. ఇమిగ్రేషన్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ జరిమానాలు కోర్టులో సవాలు చేయడం సాధ్యమైనప్పటికీ, విజయం సాధించే అవకాశాలు తక్కువ. ఈ చర్యల ఉద్దేశం భయం కలిగించి వలసదారులను దేశం వీడేలా చేయడమేనని వారు అంచనా వేస్తున్నారు. ఈ కొత్త విధానాలు అమెరికాలోని అక్రమ వలసదారుల జీవనంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. అమెరికాలో సుమారు 1.1 కోట్ల మంది అక్రమ వలసదారులు ఉన్నట్లు అంచనా. వీరిలో చాలా మంది స్థానిక ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు, ముఖ్యంగా వ్యవసాయం, నిర్మాణం, సేవా రంగాల్లో. భారీ జరిమానాలు, బహిష్కరణ భయం వల్ల వీరు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉంది, దీనివల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థలపై కూడా ప్రతికూల ప్రభావం పడవచ్చు. అంతేకాక, ఈ చర్యలు మానవ హక్కులపై చర్చను రేకెత్తించాయి, వలసదారుల సమాజంలో భయాందోళనలను పెంచుతున్నాయి. ట్రంప్ యొక్క ఈ విధానాలు అంతర్జాతీయ సమాజంలోనూ చర్చనీయాంశంగా మారాయి. లాటిన్ అమెరికా, ఆసియా దేశాల నుంచి వచ్చిన వలసదారులు ఎక్కువగా ఉండటంతో, ఈ దేశాల ప్రభుత్వాలు తమ పౌరుల రక్షణ కోసం చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఉదాహరణకు, మెక్సికో వంటి దేశాలు బహిష్కరణకు గురైన వలసదారుల కోసం తాత్కాలిక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నాయి. భవిష్యత్తులో ఈ విధానాలు మరింత కఠినతరం కావచ్చని, దీనివల్ల అమెరికా-ఇతర దేశాల మధ్య దౌత్య సంబంధాలపై ప్రభావం పడవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ట్రంప్ యంత్రాంగం అక్రమ వలసలపై చూపిస్తున్న ఈ దూకుడు విధానం దేశ భద్రత, చట్టపాలనను కాపాడేందుకని అధికారులు పేర్కొంటున్నప్పటికీ, దీని వెనుక రాజకీయ, సామాజిక ఉద్దేశాలు ఉన్నాయని విమర్శకులు అంటున్నారు. భారీ జరిమానాలు, ఆస్తుల జప్తు వంటి చర్యలు వలసదారులను భయపెట్టి స్వచ్ఛంద బహిష్కరణకు ఒత్తిడి చేసే వ్యూహంగా కనిపిస్తున్నాయి. అయితే, ఈ విధానాలు దీర్ఘకాలంలో ఆర్థిక, మానవీయ సవాళ్లను తెచ్చిపెట్టవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అక్రమ వలసదారుల సమస్యను పరిష్కరించాలంటే కేవలం జరిమానాలు, బహిష్కరణల కంటే సమగ్రమైన, మానవీయ విధానం అవసరమని సమాజంలో ఒక వాదన బలంగా వినిపిస్తోంది.

## సందీప్ 26/11 బాధితుడు కాదు.. కర్తవ్యాన్ని నెరవేర్చాడు'





**ముంబై:** మహానగరం ముంబైలో 2008 నవంబర్ 26 నుంచి 29 వరకు జరిగిన 26/11 ఉగ్రదాడుల్లో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడుల్లో లష్కర్-ఏ-తోయిబా ఉగ్రవాదులు తాజ్ మహల్ ప్యాలెస్ హొటల్‌తోపాటు పలు ప్రదేశాలను లక్ష్యంగా చేసుకున్నారు. ఈ దాడుల్లో తహవ్వుర్ హుస్సేన్ రాణా కీలక పాత్ర పోషించాడనే ఆరోపణలు ఉన్నాయి. 2025 ఏప్రిల్ 10న రాణాను భారత్‌కు అమెరికా అప్పగించింది.
ఈ దాడుల సమయంలో జాతీయ భద్రతా దళం (ఎన్ఎస్‌జీ) కమాండో మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ తాజ్ హొటల్‌లో ఉగ్రవాదులతో పోరాడుతూ వీరమరణం పొందారు. అతని ధైర్యం, తెగువ, త్యాగం దేశానికి స్ఫూర్తిగా నిలిచాయి. ఉగ్రవాది తహవ్వుర్ హుస్సేన్ రాణా భారత్‌కు రానున్నాడనే సంగతి తెలుసుకున్న మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ తండ్రి కె. ఉన్నికృష్ణన్, ఎన్‌డీటీవీతో మాట్లాడుతూ 'సందీప్ 26/11 బాధితుడు కాదు, అతను తన కర్తవ్యం నిర్వర్తించాడు' అని అన్నారు. రాణా లాంటి ఉగ్రవాదులు ఈ దాడులకు కారణమని, అలాంటివారు భారత న్యాయవ్యవస్థలో శిక్షను ఎదుర్కోవాలని, న్యాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులందరికీ ఇది ఒక ఆశాకిరణం' అని ఆయన పేర్కొన్నారు. తహవ్వుర్ రాణా భారత్‌కు అప్పగించిన కారణంగా 26/11 దాడులకు సంబంధించిన పూర్తి వివరాలు, పాకిస్తాన్‌లోని ఉగ్రవాద సంస్థలతో అతనికి గల సంబంధాలు బయటపడే అవకాశం ఉంది.

## 11న వారణాసికి ప్రధాని మోదీ




**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ ఏప్రిల్ 11న ఉత్తరప్రదేశ్‌లోని తన నియోజకవర్గమైన వారణాసిని సందర్శించనున్నారు. ఈ సందర్భంలో ఆయన ఒక బహిరంగ సభను ఉద్దేశించి మాట్లాడనున్నారు. అలాగే రూ. 3880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. వారణాసి డివిజనల్ కమిషనర్ కౌశల్ రాజ్ శర్మ తెలిపిన వివరాల ప్రకారం ఈ ప్రాజెక్టులలో గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు పథకాలు ఉన్నాయి. వీటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, 100 నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పింద్రాలో ఒక పాలిటెక్నిక్ కళాశాల, ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయి. అలాగే ప్రధానమంత్రి పోలీస్ లైన్స్‌లో ఒక ట్రాన్సిట్ హాస్టల్, రామ్‌నగర్‌లో పోలీస్ బ్యారక్‌లు, నాలుగు గ్రామీణ రహదారులను ప్రారంభించనున్నారు. శాస్త్రి ఘాట్, సమ్నే ఘాట్‌లను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఇదేవిధంగా వారణాసి డెవలప్‌మెంట్ అథారిటీ (వీడీఏ) చేపట్టిన వివిధ ప్రాజెక్టులను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 11న ఉదయం 10 గంటలకు ప్రధాని మోదీ వారణాసి లాల్ బహదూర్ శాస్త్రి అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగనున్నారు. తరువాత రెండున్నర గంటల పాటు అక్కడే ఉంటారు. ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. 4,000 మంది పోలీసులను మోహరించారు. మోదీ రాక సందర్భంగా జరిగే బహిరంగ సభలో 50 వేల మందికి పైగా జనం పాల్గొనే అవకాశం ఉంది.

## ఉపప్రధానిగా నితీశ్ కుమార్

కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత అశ్వినీ కుమార్ చౌబే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జేడీయూ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను ఉప ప్రధానిగా చూడాలని తాను కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్డీయేకు నితీశ్ కుమార్ చేసిన సేవలు వెలకట్టలేనివని, సంకీర్ణ ప్రభుత్వంలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఆయన సేవలను గుర్తించి ఉప ప్రధాని పదవిని ఇవ్వాలని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే ఇది తన వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేనని, ఒకవేళ అదే జరిగితే బీహార్ రాష్ట్రం నుంచి ఆ పదవికి వెళ్లిన రెండో వ్యక్తి నితీశ్ అవుతారని తెలిపారు. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. నితీశ్ కుమార్ మరోసారి పోటీ చేయాలని భావిస్తున్నారు. ముఖ్యమంత్రి పదవి కోసం అవసరమైతే మరోసారి కూటమి మారేందుకు ప్రయత్నాలు చేయవచ్చునని విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో బీజేపీ కూడా ఆయనను గౌరవంగా పక్కకు పెట్టాలని భావిస్తోందని సమాచారం. నితీశ్ కుమార్‌ను మరోసారి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించేందుకు బీజేపీ సిద్ధంగా లేదని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కూడా ఇటీవల వ్యాఖ్యానించారు. ఇలాంటి సమయంలో బీజేపీ నేత చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

## తహవూర్ రాణా మా కస్టడీలో లేడు ఫెడరల్ ప్రిజన్స్ బ్యూరో



**న్యూఢిల్లీ:** ముంబై ఉగ్రదాడి కేసులో నిందితుడు తహవూర్ రాణాను అమెరికా నుంచి తీసుకువస్తున్నారు. ఇవాళ అతను ఇండియాకు రానున్నాడు. అతన్ని ఢిల్లీలోని తీహారు జైలులో నిర్బంధించే అవకాశాలు ఉన్నాయి. హై సెక్యూర్టీ వార్డులో అతన్ని పెట్టనున్నారు. తీహారు జైల్లో రాణా కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే కోర్టు ఆదేశాల కోసం ప్రిజన్ అధికారులు వేచి చూస్తున్నట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌లో పుట్టి, కెనడా పౌరసత్వం ఉన్న తహవూరు రాణా.. 2008 ముంబైలో జరిగిన ఉగ్రదాడి కేసులో నిందితుడు. అమెరికా అతన్ని అప్పగిస్తున్న నేపథ్యంలో ప్రత్యేక ఛార్టర్డ్ ఫ్లయిట్‌లో తీసుకువస్తున్నారు.
అమెరికా పౌరుడు డేవిడ్ కోల్మన్‌తో కలిసి ఉగ్రదాడికి తహవూరు ప్లాన్ వేసినట్లు తెలిసింది. భారత్‌కు అప్పగించ వద్దు అని రాణా.. అమెరికా సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. కానీ పలు మార్లు ఆ పిటీషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీంతో రాణాను తీసుకువచ్చేందుకు ఓ టీమ్ అమెరికా వెళ్లింది. అమెరికాకు చెందిన ప్రిజన్స్ బ్యూరో కూడా ప్రకటన రిలీజ్ చేసింది. రాణా తమ కస్టడీలో లేనట్లు చెప్పింది. నాట్ ఇన్ బీఓపీ కస్టడీ అని ప్రిజన్స్ బ్యూరో తన వెబ్‌సైట్‌లో పేర్కొన్నది. 2025 ఏప్రిల్ 8వ తేదీ నుంచి తహవూర్ రాణా తమ కస్టడీలో లేన్నట్లు ప్రిజన్స్ బ్యూరో స్పష్టం చేసింది.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.